www.prajadarbar.net

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G. VENU GOPAL SHARMA

ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.

ప్రజాదర్బార్ దినపత్రిక కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు, ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040-27201814, 9440391525
Email : prajadarbar94@gmail.com

సంపుటి : 32 సంచిక : 30 | హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం | Wednesday, May, 20, 2026 | పేజీలు : 12+8 వెల : రూ. 4.00



## 'వీధి కుక్కల దాడులను వదిలేయలేం'

### వాటిని తొలగించాల్సిందే : సుప్రీంకోర్టు


- వీధి కుక్కలను రోడ్లపై నుంచి తొలగించాలన్న కోర్టు
- స్టెరిలైజేషన్ తర్వాత పబ్లిక్ ప్లేసుల్లోకి వదలొద్దని సూచన
- శాశ్వతంగా షెల్టర్ హోమ్స్‌లోనే ఉంచాలని ఆదేశం
- భయంకర స్థాయికి కుక్క కాటు ఘటనలు..!
- రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యంపైనా ఆగ్రహం

**న్యూఢిల్లీ,మే,19:** దేశవ్యాప్తంగా వీధి కుక్కల దాడులు,కుక్క కాటు ఘటనలపై సుప్రీంకోర్టు మంగళవారం కీలక వ్యాఖ్యలు చేసింది. బహిరంగ ప్రదేశాలు,రోడ్లపై నుంచి వీధి కుక్కలను తొలగించాలంటూ 2025 నవంబర్‌లో ఇచ్చిన ఉత్తర్వులను సవరించాలని కోరుతూ దాఖలైన అన్ని పిటిషన్లను కొట్టివేసింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్‌వీ అంజారియాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ అంశాన్ని విచారించాయి. ప్రజా రవాణా కేంద్రాలు, ఆసుపత్రులు, పాఠశాలలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్ల వంటి బహిరంగ ప్రదేశాల నుంచి మున్సిపల్ అధికారులు పట్టుకెళ్లే వీధి కుక్కలను.. కుటుంబ నియంత్రణ ఇంజెక్షన్, వ్యాక్సినేషన్ చేసిన తర్వాత మళ్లీ అదే ప్రాంతాల్లో వదిలిపెట్టొద్దని గతంలో కోర్టు ఆదేశించింది. అయితే ఇలావాటి స్థానాన్ని మార్చడం వల్ల అవి గందరగోళానికి గురై ఎక్కువ దాడులు చేసే ప్రమాదం ఉందంటూ జంతు హక్కుల కార్యకర్తలు కోర్టును ఆశ్రయించారు. కానీ ఈ వాదనతో ధర్మాసనం విభేదించింది.. బహిరంగ ప్రదేశాల్లో వీధి కుక్కల సంచారం "ఆందోళనకరంగా" మారిందని స్పష్టం చేసింది. వీధి కుక్కలు ప్రజలపై, ముఖ్యంగాచిన్న పిల్లలపై దాడులు చేస్తూముఖాలను సైతం పీకేస్తున్న దారుణ మైన ఘటనలను తాము చూస్తూ ఊరుకోలేమని న్యాయమూర్తులు స్పష్టం చేశారు. 'యానిమల్ వెల్ఫేర్ బోర్డ్ ఆఫ్ ఇండియా' రూపొందించిన 'స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్' ప్రకారం.. పట్టుకున్న కుక్కలను శాశ్వతంగా జంతు సంరక్షణ కేంద్రాలకే పరిమితం చేయాలని ఆదేశించింది. ఈ నిబంధనలను ఉల్లంఘించే అధికారులపై కోర్టు ధిక్కరణ కింద చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఇదే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిపై కూడా సుప్రీంకోర్టు ఆగ్రహంవ్యక్తం చేసింది.వీధి కుక్కల జనాభా పెరుగు తున్నప్పటికీ, వాటికి తగ్గట్టుగా జంతు సంరక్షణ కేంద్రాల మౌలిక సదుపా యాలను పెంచడంలో ప్రభుత్వాలు విఫ లమయ్యాయని మండిపడింది.



## పుతిన్ భారత పర్యటన ఖరారు..!

**న్యూఢిల్లీ,మే 19:**రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటన ఖరారైంది. సెప్టెంబర్ 12, 13 తేదీల్లో ఆయన భారత్‌లో పర్యటించను న్నారు. న్యూఢిల్లీలో ప్రతిష్టాత్మకంగా జరుగనున్న బ్రిక్స్ శిఖరాగ్ర సమవేశం-2026 లో పాల్గొనేందుకు పుతిన్ భారతదేశం వస్తున్నారని రష్యా ప్రభుత్వ ప్రధాన కార్యాలయం క్రెమ్లిన్ అధికార ప్రతినిధి యూరి ఉషకోవ్ మంగళవారంనాడు తెలిపారు.



## 23న యాదగిరిగుట్టలో కేబినెట్ సమావేశం..?

### మరోసారి తెలంగాణ కేబినెట్ స్థలం మార్పు..!

**హైదరాబాద్,మే 19:** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ (కేబినెట్) సమావేశం నిర్వహణపై ప్రస్తుతం సందిగ్ధత నెలకొంది. ముందుగా అనుకున్న షెడ్యూల్ ప్రకారం కాకుండా,ఈ సమావేశాన్ని వాయిదా వేసే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఈనెల 21వ తేదీన ప్రముఖ పుణ్యక్షేత్రమైన బాసరలో 'సరస్వతి అంత్య పుష్కరాలు ప్రారంభం కానున్నాయి. ఈ చారిత్రాత్మక ఆధ్యాత్మిక వేడుకకు రాష్ట్రంలోని మెజార్టీ మంత్రులు హాజరుకానున్నారు. మంత్రులంతా పుష్కరాల పనుల్లో నిమగ్న మవ్వడం, బాసరకు వెళ్లనుండటంతో.. అదే రోజు నిర్వహించాలనుకున్న కేబినెట్ సమావేశాన్ని వాయిదా వేయడమే ఉత్తమమని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేబినెట్ భేటీని కేవలం వాయిదా వేయడమే కాకుండా, ఈసారి ఒక వినూత్నమైన నిర్ణయం తీసుకోబోతున్నట్లు సచివాలయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ నెల 23వ తేదీన ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట (యాదాద్రి)లో కేబినెట్ సమావేశాన్ని నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి యోచిస్తున్నారు. పాలనా వికేంద్రీకరణతో పాటు ప్రాంతీయ ప్రాధాన్యతలను గుర్తించేలా రాజధాని హైదరాబాద్ వెలుపల కేబినెట్ భేటీలు నిర్వహించడం సీఎం రేవంత్ రెడ్డికి ఇది కొత్తేమీ కాదు.

### ఏసీబీ వలకు జలమండలి


## అవినీతి తిమింగలం..



- హైదరాబాద్ వాటర్ బోర్డ్ జీఎం ఎస్.ఎల్. కుమార్ ఇళ్లపై ఏసీబీ దాడులు
- సోదాల్లో రూ.1.10 కోట్లకు పైగా నగదు, కేజీ బంగారం, ఆస్తి పత్రాల స్వాధీనం
- హైదరాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో 8 చోట్ల ఏకకాలంలో సోదాలు

హైదరాబాద్,మే 19:హైదరాబాద్‌లోని మెట్రో వాటర్ సప్లై అండ్ మురుగునీటి పారుదల బోర్డు (హెచ్‌ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ)లో భారీ అవినీతి బట్టబయలైంది. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారన్న పక్కా ఆరోపణలతో వాటర్ బోర్డ్ రెడ్ హిల్స్ విభాగం జనరల్ మేనేజర్ (జీఎం) ఎస్.ఎల్. కుమార్‌కు సంబంధించిన ఇళ్లు, కార్యాలయాలపై మంగళవారం అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ సోదాల్లో భారీగా నగదు, బంగారం, ఆస్తి పత్రాలు లభించడంతో అధికారులు సైతం విస్తుపోయారు. ఏసీబీ డీఎస్పీ నేతృత్వంలో హైదరాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లోని మొత్తం 8 ప్రాంతాల్లో ఏకకాలంలో ఈ సోదాలు జరిగాయి. ఈ రోజు ఉదయం ప్రారంభమైన ఈ తనిఖీల్లో సుమారు రూ.1.10 కోట్లకు పైగా నగదు, కేజీ బంగారు ఆభరణాలు, 2.5 కిలోల వెండి వస్తువులను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు పలు కీలకమైన ఆస్తి పత్రాలను కూడా సీజ్ చేశారు. హైదరాబాద్ మల్లాపూర్‌లోని కుమార్ నివాసంలో నగదును లెక్కించి, బంగారు ఆభరణాలను సీల్ చేస్తున్న దృశ్యాలు కనిపించాయి. ఏసీబీ ప్రాథమిక అంచనా ప్రకారం కుమార్ ఆస్తుల విలువ మార్కెట్‌లో సుమారు రూ.100 కోట్ల వరకు ఉండవచ్చని అనుమానిస్తున్నారు.

## మరో నాలుగు రోజులు భగభగలు..!



హైదరాబాద్: రాష్ట్రంలో ఎండలు భగ్గుమంటున్నాయి. గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 4 డిగ్రీల మేర అధికంగా నమోదవుతున్నాయి. మరో నాలుగు రోజులు రాష్ట్రంలో ఇదే తరహా వాతావరణం ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ముఖ్యంగా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న ఆదిలాబాద్, జగిత్యాల, ఆసిఫాబాద్, మంచిర్యాల, నల్లగొండ, పెద్దపల్లి, సిరిసిల్ల, నిజామాబాద్ జిల్లాల్లో తీవ్ర చురుగ్గా కొన సాగుతున్నా యని.. సోమవారం ఆగ్నేయ అరేబియా సముద్ర ంలోని కొన్నిప్రాంతాలు, నైరుతి, ఆగ్నేయ బంగాళాఖాతంలోని మరికొన్ని ప్రాంతాలు, అండమాన్ సముద్రంలోని చాలా ప్రాంతాలతోపాటు అండమాన్ నికోబార్ దీవుల్లోకి పూర్తిగా, మధ్య బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాల్లోకి రుతుపవనాలు ప్రవేశించినట్లు వాతావరణ శాఖ తెలిపింది. అలాగే పశ్చిమ మధ్యప్రదేశ్ నుంచి మధ్య మహారాష్ట్ర, మరఠ్వాడ, ఉత్తర అంతర్గత కర్ణాటక మీదుగా దక్షిణ అంతర్గత కర్ణాటక వరకు ఉపరితల ద్రోణి ఏర్పడిందని తెలిపింది. అదేవిధంగా సోమవారం దక్షిణ కోస్తాంధ్ర తీర ప్రాంతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడిందని పేర్కొంది.

## ఉత్తరాఖండ్ మాజీ సీఎం భువన్ చంద్ర ఖండూరి మృతి..

**న్యూఢిల్లీ,మే 19:**ఉత్తరాఖండ్‌మాజీ సీఎం, మేజర్ జనరల్ (రిటైర్డ్).. భువన్ చంద్ర ఖండూరి (91) మంగళవారం కన్నుమూశారు. కొంత కాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన డెహ్రాడూన్‌లోని మ్యాక్స్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. ఆయన మరణంపై ఉత్తరాఖండ్ ప్రజలు, నేతలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రిగా ఆయన చేసిన సేవలను కొనియాడుతున్నారు. భువన్ చంద్ర మృతిపై ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి సంతాపం వ్యక్తం చేశారు. ఆయనలేని లోటు భర్తీ చేయలేదన్నారు. భారత రాజకీయాల్లోనే కాకు ండా..ఇండియన్ ఆర్మీకి కూడా భువన్ చంద్ర ఎనలేని సేవలు అందించారని సీఎం అన్నారు. ప్రజల హృదయాల్లో ఆయన స్థానం చిరస్థాయిగా నిలిచేలా ప్రభుత్వం తరఫున కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఆయన ఆత్మశాంతి కోసం ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. భువన్ చంద్ర బీజేపీలో సుదీర్ఘ కాలం పని చేశారు. ఉత్తారఖండ్‌కు రెండుసార్లు సీఎంగా పని చేశారు. 2007 నుంచి 2009 వరకు, 2011 నుంచి 2012 వరకు సీఎంగా పని చేశారు.



# కూసుమంచిలో విద్య పేరిట దోపిడి..!

## - నవోదయ -- సైనిక్ -- గురుకుల కోచింగ్ సెంటర్ల అరాచకాలు..!
## - చూస్తూ ఊరుకుంటున్న విద్యాశాఖ అధికారులు..!
## - అమాయక తల్లిదండ్రుల ఆశలపై వ్యాపారం
## - కూసుమంచి మండలంలో పెరుగుతున్న ప్రైవేట్ కోచింగ్ మాఫియా

**కూసుమంచి, మే 19 (ప్రజాదర్బార్ )**పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలు మంచి చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రతి తల్లిదండ్రి కలలు కంటుంటారు. ఆ కలలను ఆసరాగా చేసుకుని కూసుమంచి మండలంలో కొందరు ప్రైవేట్ నవోదయ, సైనిక్, గురుకుల కోచింగ్ సెంటర్లు విద్యను వ్యాపారంగా మార్చి అమాయక ప్రజలను దోచుకుంటున్నారనే ఆరోపణలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. "మీ పిల్లలను ఐఐటీ స్థాయికి తీసుకెళ్తాం", "ఖచ్చితంగా నవోదయ సీటు", "100% రిజల్ట్స్", "రాష్ట్ర స్థాయి ర్యాంకులు" అంటూ రంగురంగుల ఫ్లెక్సీలు, ఆకర్షణీయ ప్రకటనలు, సోషల్ మీడియా ప్రచారాలతో తల్లిదండ్రులను ఆకర్షిస్తున్నా... వాస్తవ పరిస్థితులు మాత్రం పూర్తి భిన్నంగా ఉన్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామాల్లోకి వెళ్లి ప్రత్యేకంగా ఏజెంట్లను పెట్టుకుని "ఇప్పుడే అడ్మిషన్ తీసుకోకపోతే సీటు దొరకదు", "రేపటి నుంచి ఫీజు పెరుగుతుంది", "ఇది చివరి అవకాశం" అంటూ మానసిక ఒత్తిడి తెచ్చి వేల రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొంతమంది తల్లిదండ్రులు అప్పులు చేసి, బంగారం తాకట్టు పెట్టి పిల్లల భవిష్యత్తు కోసం ఫీజులు చెల్లిస్తున్నా... పిల్లలకు సరైన బోధన, సౌకర్యాలు అందడం లేదని చెబుతున్నారు.

**పేరుకు మాత్రమే కోచింగ్..!అనుమతులపై అనుమానాలు..!**

మండలంలో నడుస్తున్న పలు కోచింగ్ సెంటర్లకు సరైన అనుమతులు ఉన్నాయా..? అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారా..? ఫైర్ సేఫ్టీ, భవన భద్రత ప్రమాణాలు పాటిస్తున్నారా..? పిల్లలకు తాగునీరు, మరుగుదొడ్లు, విశ్రాంతి గదులు వంటి కనీస వసతులు ఉన్నాయా..? అనే ప్రశ్నలు ఇప్పుడు ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి.కొన్ని కోచింగ్ సెంటర్లు చిన్న చిన్న గదుల్లో వందలాది మంది విద్యార్థులను కుక్కేస్తూ ఉదయం నుంచి రాత్రి వరకు క్లాసులు నిర్వహిస్తున్నాయని ఆరోపణలు ఉన్నాయి. చిన్న పిల్లలపై తీవ్రమైన మానసిక ఒత్తిడి పెంచుతూ "ర్యాంక్ రావాలి", "సీటు రావాలి" అనే పేరుతో భయపెడుతున్నారని తల్లిదండ్రులు చెబుతున్నారు. ఆటపాటలు, విశ్రాంతి, ఆరోగ్యం అన్నీ పక్కనబెట్టి కేవలం మార్కుల కోసమే పిల్లలను యంత్రాల్లా మార్చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఫలితాలపై పెద్ద పెద్ద ప్రకటనలు...

**వాస్తవాలు మాత్రం గోప్యం..!**

కొన్ని కోచింగ్ సెంటర్లు గతంలో ఎక్కడో చదివిన విద్యార్థుల ఫోటోలు పెట్టుకుని తమ సంస్థలో చదివినట్లుగా ప్రచారం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక విద్యార్థి ఎక్కడ సీటు సాధించినా తమ కోచింగ్ వల్లే అని చెప్పుకుంటూ కొత్త అడ్మిషన్ల కోసం ప్రచారం చేసుకుంటున్నారని స్థానికులు చెబుతున్నారు. అయితే నిజంగా ఎంతమంది విద్యార్థులు ఎంపిక అవుతున్నారు..? ఎంతమంది విఫలమవుతున్నారు..? అనే వివరాలు మాత్రం బయట పెట్టడం లేదని అంటున్నారు.

**విద్యాశాఖ అధికారులు ఎందుకు మౌనం..?**

ఇంత పెద్ద ఎత్తున కోచింగ్ సెంటర్లు నడుస్తున్నా సంబంధిత విద్యాశాఖ అధికారులు మాత్రం చూసీ చూడనట్టుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. అనుమతులు లేని సంస్థలపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు..? ఫీజుల నియంత్రణ ఎందుకు చేయడం లేదు..? తల్లిదండ్రుల నుంచి ఫిర్యాదులు వచ్చినా ఎందుకు స్పందించడం లేదు..? అనే ప్రశ్నలు ప్రజల్లో ఉత్కంఠ రేపుతున్నాయి. కొంతమంది నిర్వాహకులు రాజకీయ పలుకుబడులు, స్థానిక ప్రభావశీలుల అండతో ఎలాంటి భయం లేకుండా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. అధికారుల నిర్లక్ష్యమే ఇలాంటి కోచింగ్ మాఫియాలకు బలం చేకూరుస్తోందని విద్యావేత్తలు అభిప్రాయ పడుతున్నారు.

**చిన్నారుల బాల్యం నశిస్తోంది..!**

ఉదయం నుంచి రాత్రి వరకు కోచింగ్, టెస్టులు, హోంవర్క్ పేరుతో చిన్నారులపై అధిక భారం పడుతోంది. ఐదో తరగతి, ఆరో తరగతి చదివే పిల్లలకే పోటీ పరీక్షల భయం చూపిస్తూ మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. సరైన మార్గదర్శకత లేకుండా కేవలం డబ్బు సంపాదనే లక్ష్యంగా విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నారని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు.తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలిఆకర్షణీయ ప్రకటనలు చూసి వెంటనే నమ్మకూడదని, ముందుగా ఆ కోచింగ్ సెంటర్‌కు ప్రభుత్వ అనుమతులు ఉన్నాయా..? అర్హత గల టీచర్లు ఉన్నారా..? గత ఫలితాలు నిజమా కాదా..? సౌకర్యాలు ఎలా ఉన్నాయి..? అన్న విషయాలు తెలుసుకుని మాత్రమే అడ్మిషన్ తీసుకోవాలని విద్యావేత్తలు సూచిస్తున్నారు.వెంటనే తనిఖీలు చేపట్టాలికూసుమంచి మండలంలో నడుస్తున్న నవోదయ, సైనిక్, గురుకుల కోచింగ్ సెంటర్లపై జిల్లా



విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమంగా నడుస్తున్న సంస్థలపై కఠిన చర్యలు తీసుకుని, అమాయక తల్లిదండ్రుల దోపిడీని అరికట్టాలని కోరుతున్నారు."విద్య సేవ కావాలి... వ్యాపారం కాదు" అని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఫుడ్ సేఫ్టీ అధికారుల విస్తృత తనిఖీలు



**నల్లగొండ మే 19 (ప్రజాదర్బార్)** ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల అమలులో భాగంగా నల్లగొండ పట్టణంలో మంగళవారం విస్తృత స్థాయిలో "ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్" తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో నల్లగొండ జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి ఎన్. శివ శంకర్ రెడ్డి, ఎఫ్ఎస్‌డబ్ల్యూ టెక్నీషియన్ ఎం. వెంకటపతి లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్‌పీ రోడ్, డీఈఓ కార్యాలయం పరిసరాలు, డీవీకే రోడ్, సాగర్ రోడ్ ప్రాంతాల్లోని స్ట్రీట్ ఫుడ్ సెంటర్లు, పండ్ల వ్యాపారులు, హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు, స్వీట్ షాపులు, ఫ్రూట్ జ్యూస్ సెంటర్లు, టీ స్టాల్స్, కేఫేలు, మండీలలో తనిఖీలు చేపట్టారు.తనిఖీల్లో పలు ఆందోళనకర అంశాలు వెలుగులోకి వచ్చాయి.కొంతమంది వ్యాపారులు చికెన్, మటన్ వంటి మాంసాహార పదార్థాలను సరైన లేబులింగ్ లేకుండా, "యూజ్ బై డేట్" నమోదు చేయకుండా ఫ్రిజ్‌లలో నిల్వ చేసినట్లు గుర్తించారు. శీతలీకరణ ఉష్ణోగ్రతల నిర్వహణకు సంబంధించిన లాగ్ బుక్స్ కూడా లేకపోవడం గమనించారు. కొన్ని మాంసాహార పదార్థాలు పూర్తిగా పాడైపోయిన స్థితిలో కనిపించాయి.బేకరీలలో గడువు ముగిసిన బిస్కెట్లు, చాక్లెట్లు, సాస్‌లు ఇతర ఆహార పదార్థాలతో కలిపి నిల్వ చేసినట్లు గుర్తించారు. ఆహార భద్రత నిబంధనలకు విరుద్ధంగా నిల్వ చేసిన ఈ పదార్థాలను అక్కడికక్కడే నిర్వీర్యం చేశారు.డీవీకే రోడ్డులోని ఒక కేఫేలో టీ తయారీలో రంగులు వినియోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.అనుమానాస్పదంగా గుర్తించిన టీ పొడి, చక్కెర నమూనాలను ప్రయోగశాల విశ్లేషణ కోసం పంపించారు.హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు, స్వీట్ షాపులలో కలిపి సుమారు 120 కిలోల మేర గడువు ముగిసిన, పాడైపోయిన, నిల్వలో చెడిపోయిన ఆహార పదార్థాలను గుర్తించి స్వాధీనం చేసుకుని నిర్వీర్యం చేశారు. వీటిలో చికెన్, మటన్, మంచూరియా, తయారుచేసిన చికెన్ వంటకాలు, బిస్కెట్లు, చాక్లెట్లు, బియ్యం, నూడుల్స్, సాస్‌లు, ఫుడ్ కలర్స్, టీ పొడి, చక్కెర, నిమ్మ ఫ్లేవర్లు తదితర పదార్థాలు ఉన్నాయి.అనుమానాస్పదంగా గుర్తించిన ఐదు ఆహార నమూనాలను సేకరించి ప్రయోగశాల విశ్లేషణకు పంపించారు. అలాగే నిబంధనలు



ఉల్లంఘించిన రెండు ఆహార వ్యాపార సంస్థలకు మెరుగుదల నోటీసులు జారీ చేయాలని అధికారులు సిఫార్సు చేశారు.ఈ సందర్భంగా ఫుడ్ సేఫ్టీ అధికారులు వ్యాపారులకు, వీధి ఆహార విక్రేతలకు అవగాహన కల్పించారు. ఫుడ్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ తప్పనిసరిగా పొందాలని,వాడే నూనెల ను అనుమతించిన పరిమితిలోనే వినియోగించాలని సూచించారు.టీ పొడిలో రంగులు కలపరాదని హెచ్చరించారు. ఫస్ట్ ఇన్ ఫస్ట్ అవుట్ (ఎఫ్ ఐ ఎఫ్ ఓ) విధానాన్ని పాటిస్తూ పాత స్టాక్‌ను ముందుగా వినియోగించా లని తెలిపారు.ప్రజలు కూడా ఆహారం కొనుగోలు చేసే సమయంలో పరిశుభ్రత, నిల్వ విధానం, గడువు తేదీలు తప్పనిసరిగా పరిశీలించాలని అధికారులు సూచించారు. అనుమానాస్పద ఆహార పదార్థాలు కనిపించినట్లయితే ఫుడ్ సేఫ్టీ శాఖకు ఫిర్యాదు చేయాలని కోరారు.

# పార్టీకి సేవలందించిన నేతకు నివాళి

## -తెర్యాలలో సంజీవ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**మోటకొండూరు,ప్రజాదర్బార్ మే19:**మోటకొండూరు మండలం తెర్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ మాజీ అధ్యక్షుడు గంగుల సంజీవ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మృతి వార్త తెలుసుకున్న ఆయన వెంటనే గ్రామానికి చేరుకొని మృతదేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పార్టీ అభివృద్ధికి సంజీవ రెడ్డి చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



**మిర్యాలగూడ, మే 19 ప్రజా దర్బార్:–** అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఆరు ట్రాక్టర్లను మిర్యాలగూడ పోలీసులు సీజ్ చేశారు. రూరల్ ఎస్సై లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం... .మంగళవారం తెల్లవారుజామున తడకమళ్ళ–కామేపల్లి గూడెం బ్రిడ్జి వద్ద 6 ఇసుక ట్రాక్టర్ లు మూసి నుండి ఇసుక నింపుకొని మిర్యాలగూడకు తరలిస్తున్నట్లు గుర్తించామన్నారు. తనిఖీలో వారి వద్ద ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో కామేపల్లిగూడెం, తడకమల్ల, తక్కెళ్లపహాడ్ గ్రామాలకు చెందిన శ్రీరాముల రాము, నారబోయిన మహేష్, బుచ్చాల సతీష్, కళ్ళెం ఎల్లయ్య, పూసపాటి సతీష్, శ్రీరాముల శ్రీనులపై కేసు నమోదు చేసి ట్రాక్టర్లు సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు. అక్రమ ఇసుక, మట్టి రవాణా నిర్మూలనకై మండల వ్యాప్తంగా నిరంతర పోలీస్ నిఘా కొనసాగుతుందని, అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై లక్ష్మయ్య హెచ్చరించారు.

# కల్లేపల్లి మైసమ్మ గుడి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**మిర్యాలగూడ, 19 ప్రజా దర్బార్:–** భక్తుల కొంగు బంగారం కోరిన కోర్కెలు తీర్చే మహిమగల తల్లి కళ్ళేపల్లి బంగారు మైసమ్మ అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి అన్నారు. మంగళవారం దామరచర్ల మండల పరిధి కల్లేపల్లి గ్రామంలోని ప్రసిద్ధ క్షేత్రం శ్రీ కల్లేపల్లి బంగారు మైసమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే దేవస్థానం నిర్మాణ పనులను ప్రారంభించి మాట్లాడారు. అధికారులు, కాంట్రాక్టర్ లు సమన్వయం తో పనిచేసి నాణ్యత ప్రమాణాలతో గుడి నిర్మాణం సకాలంలో పూర్తి చేయాలన్నారు. కాంగ్రెస్ కండువా కప్పుకున్న ఉపసర్పంచ్బీ ఆర్ ఎస్ తరపున గెలిచి కళ్లేపల్లి



గ్రామ ఉప సర్పంచ్ గా ఎన్నికైన దీరావత్ హుస్సేన్ నాయక్ మంగళవారం ఎమ్మెల్యే బీ ఎల్ ఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్బంగా కాంగ్రెస్ కండువా కప్పిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ళు, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,వడ్డీ లేని రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బైక్ చోరీల ముఠా గుట్టురట్టు

## -వలిగొండ పోలీసుల వలలో అంతర్‌జిల్లా నిందితుడు.. -12 వాహనాలు స్వాధీనం



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్, మే 19**: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పోలీసులకు బైక్ చోరీల కేసుల్లో కీలక విజయం లభించింది.వలిగొండ పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నం.134/2026 కేసును ఛేదించిన పోలీసులు ప్రధాన నిందితుడు రాపెన్ మణికుమార్(26)ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.మరో ఇద్దరు బాల నిందితులు పరారీలో ఉన్నారు.పోలీసుల కథనం ప్రకారం.. నిందితులు రాత్రివేళల్లో గ్రామాల్లో తిరుగుతూ హ్యాండిల్ లాక్స్



పగులగొట్టి,ఇగ్నిషన్ వైర్లు కట్ చేసి మోటార్ సైకిళ్లను అపహరించేవారు. అనంతరం వాటిని హైదరాబాద్ బోయిన్‌పల్లిలోని ఖాళీ స్థలంలో దాచిపెట్టి స్క్రాప్ దుకాణాలకు విక్రయించేందుకు ప్రయత్నించేవారు.ఈ నెల 19న తెల్లవారుజామున తొర్రూర్ ఎక్స్‌రోడ్ వద్ద నిర్వహించిన వాహన తనిఖీల్లో అనుమానాస్పదంగా వెళ్తున్న రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌ను పోలీసులు ఆపి తనిఖీ చేయగా,నిందితుడి వద్ద వైర్ కట్టర్ లభించింది.విచారణలో వలిగొండతో పాటు కొమురవెల్లి,నార్కట్‌పలి ్ల,పరిగి,కామారెడ్డి, జనగాం,సంగారెడ్డి,చిట్యాల ప్రాంతాల్లో నమోదైన మొత్తం 8 వాహన చోరీ కేసుల్లో తన ప్రమేయాన్ని అంగీకరించాడు .నిందితుడి వద్ద నుంచి మొత్తం 12 బైక్‌లు,స్కూటీలు స్వాధీనం చేసుకోగా,అదనంగా నంబర్ ప్లేట్లు లేని నాలుగు వాహనాలను కూడా గుర్తించారు.పరారీలో ఉన్న మరో ఇద్దరు బాల నిందితుల కోసం గాలింపు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

# నీటిని అరికట్టి భవిష్యత్తు తరాలకు అందించాలి



**మిర్యాలగూడ, మే 19. ప్రజా దర్బార్:–** భవిష్యత్ తరాల నీటి అవసరాలను గుర్తించి వర్షపు నీటిని సంరక్షించుకోవడంతోపాటు నేటి ప్రధాని అరికట్టి నీ రు ఉంటేనే భవిష్యత్తు ఉంటుందనే వాస్తవాలను గుర్తించి మసలుకోవాలని మిర్యాలగూడ మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ అన్నారు.

తెలంగాణ వాటర్ మిషన్ – జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 11 నుండి వచ్చే నెల 10 వరకు "వర్షపు నీటిని వడిసి పట్టుదాం" అనే నినాదంతో మంగళవారం పట్టణంలోని బంగారుగడ్డలో జల సంచ య్ – జన భాగి దారి ప్రచార కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ నీ టి వృధా ను అరికట్టి భావితరాలకు భవిష్యత్తు అందించి నీటి సమస్యను రాకుండా చూసుకునేందుకు ప్రజలందరూ అవగాహనతో కృషి చేయాలన్నారు. అంతకుముందు జలశక్తి బృందం కళాకారులు నీటి సంరక్షణ ఆవశ్యకత వివరిస్తూ నిర్వహించిన అవగాహన ర్యాలీలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్ జావిద్, కళాకారులు, ప్రజలు తదితరులున్నారు.

# నాటు సారా తయారుచేసిన విక్రయించిన కఠిన చర్యలు తప్పవు

**మిర్యాలగూడ, మే 19 ప్రజా దర్బార్:–** నిషేధిత నాటు సారా తయారు చేసి విక్రయి స్తున్న మహిళ మంగళవారం మిర్యాలగూడ ఎక్సైజ్ పోలీసులకు పట్టుబడింది. ఎక్సైజ్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.... మిర్యాలగూడ మండల పరిధిలోని గోపసముద్రం తండాకు చెందిన మహిళ నాటు సారా తయారుచేసి విక్రాయిస్తూ పట్టుబడగా, ఆమె పై బైశీడోవర్ కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. పట్టుబడ్డ నిందితురాలిని మిర్యాలగూడ తహసీల్దార్, మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ పి.శ్రీనివాస్ ఎదుట బైండోవర్ చేయగా, భవిష్యత్తులో మళ్లీ నాటుసారా తయారీ, విక్రయాలు చేస్తే జరిమానా చెల్లించడంతో పాటు జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని తహసీల్దార్ హెచ్చరించారు.



ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
Wednesday, May, 20, 2026

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

### -వానాకాలం సాగుపై రైతులకు అవగాహన

**జగదేవపూర్ (ప్రజాదర్బార్) మే 19:**ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో వానాకాలం సాగుకు రైతులను సమాయత్తం చేయడం, మెరుగైన సాగు పద్ధతులపై అవగాహన కల్పించడం లక్ష్యంగా "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమాన్ని మంగళవారం జగదేవపూర్ గ్రామ రైతువేదికలో నిర్వహించారు. తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, సిద్దిపేట మరియు వ్యవసాయ పరిశోధన స్థానం, తోర్నల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ పరిశోధన స్థానం, తోర్నల శాస్త్రవేత్త ఌ హెడ్ డా. జి. సంతోష్ కుమార్ మాట్లాడుతూ రైతులకు ఆరు కీలక అంశాలపై అవగాహన కల్పించారు. యూరియా వినియోగాన్ని తగ్గించడం ద్వారా సాగు ఖర్చులు తగ్గించుకోవచ్చని, రసాయనాలను అవసరానికి మించి వాడకుండా నేల ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. పంట మార్పిడి విధానం పాటిస్తే స్థిర ఆదాయం సాధ్యమవుతుందని తెలిపారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న వరి రకాల సాగు, సాగునీటి ఆదా పద్ధతులు, ప్రత్యామ్నాయ పంటలు, సేంద్రీయ వ్యవసాయం వంటి అంశాలపై రైతులకు వివరించారు. యూనివర్సిటీ అభివృద్ధి చేసిన నాణ్యమైన విత్తనాలను వినియోగిస్తే పురుగు, తెగుళ్ల సమస్యలు తగ్గి అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. పరిశోధన కేంద్రంలో జేజిఎల్ -24423, కేఎన్ఎం -118, కేఎన్ఎం-1638 వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, సిద్దిపేట కోఆర్డినేటర్ ఌ శాస్త్రవేత్త డా. సి. హెచ్. పల్లవి మాట్లాడుతూ నేల సారాన్ని పెంపొందించేందుకు జిలుగు, జనుము, పిల్లి పెసర వంటి పచ్చిరొట్ట ఎరువులను వినియోగించాలని సూచించారు. వానాకాలంలో వివిధ పంటల యాజమాన్య పద్ధతులు, వరి నేరుగా విత్తే విధానం, విత్తనాల కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సాగునీటి ఆదా, ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి వసంతరావు మాట్లాడుతూ రైతులు శాస్త్రీయ పద్ధతులు పాటిస్తూ సాగు ఖర్చులు తగ్గించుకుని అధిక దిగుబడులు సాధించాలని కోరారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తూ సమగ్ర వ్యవసాయం వైపు అడుగులు



వేయాలని సూచించారు. అనంతరం రైతుల సందేహాలకు శాస్త్రవేత్తలు సమాధానాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ అధికారి విజయ్, వ్యవసాయ విస్తరణ అధికారులు ఖలీల్, శ్రావ్య, సమతా, కిరణ్, భానుప్రకాష్, దౌలాపూర్ ఉపసర్పంచ్ రామచంద్రం, కొత్తపేట్ ఉపసర్పంచ్ అమరేందర్ రెడ్డి బింగి నర్సింలు పాల్గొన్నారు. మొత్తం 54 మంది రైతులు హాజరయ్యారు.

## నేటి నుంచి జొన్నల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**మునిపల్లి, మే19 (ప్రజాదర్బార్ )** రాయికోడ్ డివిజన్ పరిధిలోని మునిపల్లి, రాయికోడ్ మండలాల్లో జొన్నల కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి మంగళవారం తెలిపారు. ఈ మేరకు ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు సైతం జారీ చేసినట్లు తెలిపారు. కేంద్రాల్లో రైతుల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని జొన్నల కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం

### -- దౌల్తాబాద్ సర్పంచ్ ముచ్చమర్రి అనురాధ రమేష్
### - దౌల్తాబాద్‌లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ
### - బాధిత కుటుంబాలకు అండగా ప్రభుత్వం

**దౌల్తాబాద్ మే 19 (ప్రజాదర్బార్) :**దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం గ్రామ సర్పంచ్ ముచ్చమర్రి అనురాధ రమేష్, ఉప సర్పంచ్ ఆది బాలకృష్ణ లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. దౌల్తాబాద్ మండల కేంద్రానికి చెందిన జీర్కపల్లి నవనీతకు రూ. 57,500, సిలివేరి రాజుకు రూ. 15,000 సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యమవుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య చికిత్సలు, అత్యవసర పరిస్థితుల్లో ఈ నిధి ఎంతో



ఉపయోగపడుతోందని పేర్కొన్నారు. దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటూ గ్రామ ప్రజలకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కనకరాములు తదితరులు పాల్గొన్నారు.

# గుంపెన సొసైటీ చైర్మన్ పదవి

**అన్నపురెడ్డిపల్లి,మే 19 (ప్రజాదర్బార్ ):-**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలంలోని గుంపెన సొసైటీ చైర్మన్ పదవికి వేముల రమణ కి అవకాశం కల్పించాలని మండల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం నిస్వార్థంగా కష్టపడుతూ, ఎటువంటి పదవిని ఆశించకుండా పార్టీ బలోపేతానికి కృషి చేసిన రమణ గారు, పంచాయతీ ఎన్నికల్లో నాలుగు పంచాయతీల్లో పార్టీ విజయానికి కీలక పాత్ర పోషించారు. కార్యకర్తలను కలుపుకొని



ముందుకు తీసుకెళ్లే నాయకత్వం, గ్రామ స్థాయిలో ప్రజలతో ఉన్న అనుబంధం ఆయనకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చాయి. పార్టీ కష్టకాలంలో కూడా అండగా నిలిచిన నాయకులకు ప్రాధాన్యత ఇస్తే కార్యకర్తల్లో మరింత ఉత్సాహం పెరుగుతుందని స్థానిక నాయకులు అభిప్రాయ పడుతున్నారు. గుంపెన సొసైటీ చైర్మన్ పదవికి వేముల రమణ గారిని ఎంపిక చేస్తే పార్టీకి మరింత బలం చేకూరుతుందని మండల ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# నార్కోటిక్ డాగ్స్ తో అనుమానాస్పద ప్రాంతాల తనిఖీ..!

### - గంజాయి ఇతర మత్తుపదార్థాల నివారణకు చర్యలు
### - చాతరాజు ప్రశాంత్ ఎస్ఐ అక్కన్నపేట



**హుస్నాబాద్, మే 19 (ప్రజాదర్బార్)**అక్కన్న పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌరవెల్లి , గోవర్ధనగిరి గ్రామంలో ఉన్న కిరాణా షాపులు, టీ కొట్టులు, మరియు ఇతర అనుమానాస్పద ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని పక్కనపడే ఎస్సై ప్రశాంత్ తెలిపారు. గంజాయి ఇతర మత్తుపదార్థాల పై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది గంజాయి రహిత జిల్లా గురించి ప్రతి ఒక్కరూ సహకరించాలని, ఈ సందర్భంగా అక్కన్నపేట ఎస్ఐ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్



ఆదేశానుసారం నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అక్కన్న పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌరవెల్లి , గోవర్ధనగిరి గ్రామంలో డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల గురించి నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు మరియు మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్నా లేక అక్రమంగా రవాణా చేసిన పాన్ షాపులలో కానీ ఇతర షాపులలో అమ్మిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయి ఇతర మత్తుపదార్థాలు ఎవరైనా కలిగి ఉంటే, అమ్మిన, విక్రయించిన వెంటనే డయల్ 100 లేదా తెలంగాణ యాంటీ నార్కటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్, 1908 లేదా టూ టౌన్ పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ ప్రశాంత్ సూచించారు.

# యాదగిరిగుట్టలో 23న రాష్ట్ర కేబినెట్ సమావేశం

### -గోశాల ప్రారంభోత్సవం అనంతరం అక్కడే కేబినెట్ నిర్వహణకు సన్నాహాలు
### - కొత్త సంప్రదాయానికి తెరతీసిన సీఎం రేవంత్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ మే19** :యాదగిరిగుట్టలో ఈ నెల 23న రాష్ట్ర కేబినెట్ సమావేశం నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. అదే రోజు యాదగిరి గుట్టలో గోశాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సమాచారం. గోశాల ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం అదే వేదికపై రాష్ట్ర కేబినెట్ సమావేశం నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యోచిస్తున్నారని అధికార వర్గాల సమాచారం. కేబినెట్ సమావేశాలను కేవలం సచివాలయం పరిమితి నుంచి బయటకు తీసుకువచ్చి ప్రజలకు చేరువ చేసేలా కొత్త సంప్రదాయానికి సీఎం శ్రీకారం చుడుతున్నారని భావిస్తున్నారు. గతంలో కూడా తెలంగాణ ప్రభుత్వం సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా మేడారంలో కేబినెట్ సమావేశం నిర్వహించిన విషయం తెలిసిందే. అదే తరహాలో ఇప్పుడు యాదగిరిగుట్టలోని ప్రసిద్ధ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ పరిసరాల్లో కేబినెట్ నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నిర్ణయం ద్వారా పుణ్యక్షేత్రాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు పాలనను ప్రజలకు మరింత దగ్గర చేయాలనే ఉద్దేశం ఉన్నట్లు చెబుతున్నారు. 23వ తేదీ కార్యక్రమంపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

# రెడ్డి సంఘం సమావేశాన్ని విజయవంతం చేయాలి

**వలిగొండ,ప్రజాదర్బార్ మే 19:** ఈ నెల 24న నిర్వహించనున్న రెడ్డి సంఘం మండల సమావేశాన్ని విజయవంతం చేయాలని సంఘం మండల అధ్యక్షుడు గూడూరు జంగారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం వలిగొండ మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాలులో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల భవిష్యత్ కార్యాచరణపై సమావేశంలో చర్చిస్తామని, అన్ని గ్రామాల నుంచి రెడ్డి సోదరులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో జక్క సుధాకర్ రెడ్డి, కొమిరెల్లి సంజీవరెడ్డి, మెట్టు కొండల్ రెడ్డి, పైళ్ళ మల్లారెడ్డి, కొలను రాంరెడ్డి, మన్నెం వెంకట్



రెడ్డి, సోలిపురం సంజీవరెడ్డి, పడమటి దామోదర్ రెడ్డి, యానాల సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాలకు తాగునీటి భరోసా

### -బావుల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి : కుడిమెత విశ్వనాథ్ రావు

**జైనూర్, ప్రజాదర్బార్ న్యూస్ మే 19 :** మారుమూల గిరిజన గ్రామాల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చేపడుతున్న తాగునీటి బావుల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జైనూర్ మార్కెట్ కమిటి చైర్మన్ కుడిమేత విశ్వనాథ్ రావు అధికారులను ఆదేశించారు. మంగళవారం సిర్పూర్ (యు) మండలంలోని పాములవాడ, ఖాతిగూడ గ్రామాలతో పాటు మండల కేంద్రంలో కొనసాగుతున్న బావుల తవ్వకం పనులను ఆయన పరిశీలించారు. పనుల పురోగతిని అడిగి తెలుసుకుని నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ప్రజలకు త్వరితగతిన తాగునీరు అందించేందుకు పక్షం రోజుల్లో పనులు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. వేసవి కాలంలో గిరిజన గ్రామాల్లో తాగునీటి సమస్యలు



అధికంగా ఉంటాయని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం చేపడుతున్న పనులను సమయానికి పూర్తి చేయడం అత్యంత అవసరమని అన్నారు. అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో పనిచేసి పనుల్లో నిర్లక్ష్యం లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆత్రం ఓం ప్రకాష్, ఏఈ ఇందల్, నాయకులు షేక్ అబ్దుల్ ముఖీద్, హైదర్, తదితరులు పాల్గొన్నారు.

# తెగిపోయిన కుంటను పరిశీలించిన అధికారులు

**తుర్కపల్లి, ప్రజాదర్బార్ మే 19:**తుర్కపల్లి మండలం చిన్న లక్ష్మాపురం గ్రామంలో ఇటీవల తెగిపోయిన నింగుల కుంటను మంగళవారం డీఆర్డీఏ, అటవీ శాఖ అధికారులు పరిశీలించారు. గ్రామ సర్పంచ్ కోమటిరెడ్డి సంతోష్ భాస్కర్ రెడ్డి ఫిర్యాదు మేరకు అధికారులు కుంట పరిస్థితిని పరిశీలించి మరమ్మత్తులపై చర్చించారు. ఉపాధి హామీ నిధులతో పనులు చేపట్టే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో లంకల గీతారెడ్డి, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ జావేద్ హుస్సేన్, బీట్ ఆఫీసర్ శ్రీనివాస్, ఏపీవో నారాయణ, పంచాయతీ కార్యదర్శి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



# రైస్ మిల్లులో ధాన్యం దిగుమతుల పరిశీలన

**వలిగొండ,ప్రజాదర్బార్ మే 19:** వలిగొండ మండలం ముద్దాపురం సమీపంలోని న్యూ బాలాజీ రైస్ మిల్లును ఎంపీడీఓ జలంధర్ రెడ్డి మంగళవారం సందర్శించి ధాన్యం దిగుమతుల ప్రక్రియను పరిశీలించారు. మిల్లుకు వచ్చిన లారీల సంఖ్య, అన్‌లోడ్ చేసిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. దిగుమతుల్లో ఆలస్యం లేకుండా వెంట వెంటనే అన్‌లోడింగ్ చేపట్టాలని యాజమాన్యాన్ని ఆదేశించారు. అన్‌లోడింగ్ సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.



# రైతులు యూరియా వాడకం తగ్గించాలి






**కౌడిపల్లి... మే....19(ప్రజాదర్బార్)?** సేంద్రీయ వ్యవసాయం వైపు అడుగులు వేయాలి మన తెలంగాణ కౌడిపల్లిప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "రైతులు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాల, కంది మండలం, సంగారెడ్డి బోధన సిబ్బంది డాక్టర్ నీమా డాక్టర్ బాలచంద్‌లు మంగళవారం కౌడిపల్లి మండలంలోని మొహమ్మద్‌నగర్ గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నీమా మాట్లాడుతూ పంటలలో యూరియా వినియోగాన్ని తగ్గించాలని, రసాయన ఎరువులను అవసరానికి అనుగుణంగా మాత్రమే ఉపయోగించాలని సూచించారు. అలాగే జీవ ఎరువులు, పశువుల పెంట వినియోగం మరియు సేంద్రియ వ్యవసాయ పద్ధతుల వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. డాక్టర్ బాలచంద్ మాట్లాడుతూ పంట మార్పిడి వల్ల కలిగే ప్రయోజనాలు, నీటి ఆదా పద్ధతులు మార్కెట్లో గిరాకీ ఉన్న వరి రకాల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు.
అదేవిధంగా వ్యవసాయ విస్తరణ అధికారి శ్రావంతి మార్కెట్లో లభిస్తున్న పచ్చిరొట్ట మొక్కల రకాలు పామ్ ఆయిల్ పంట సాగు విధానాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రవి యాదవ్ ఉప సర్పంచ్ పోచయ్య, పంచాయతీ కార్యదర్శి, రాజూ సీఈఓ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# సెల్‌ఫోన్ డ్రైవింగ్‌పై అల్వాల్ ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్

**అల్వాల్, మే 19 (ప్రజాదర్బార్):** మల్కాజిగిరి కమిషనర్ ఆఫ్ పోలీస్ సుమతి ఐ పి ఎస్ మరియు ట్రాఫిక్ డీసీపీ రాహుల్ రెడ్డి ఐ పి ఎస్ ఆదేశాల మేరకు అల్వాల్ లో స్థానిక ట్రాఫిక్ పోలీస్ లు సెల్‌ఫోన్ డ్రైవింగ్‌పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమలగిరి డివిజన్ ట్రాఫిక్ ఏసీపీ జి. శంకర్ రాజు, సీఐ పవన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడుపుతున్న 140 మంది వాహనదారులపై చలాన్లు విధించామని వారు తెలిపారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతా నియమాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్సై నవీన్ రెడ్డి, ఎస్సై రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.



# కేశంపేట ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షుడు జర్పుల రాజు నాయక్ అరెస్ట్

రంగారెడ్డి బ్యూరో చీఫ్ 19 మే (ప్రజాదర్బార్):- సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ గారి జ్ఞాన మందిర నిర్మాణానికి రూ. 1000 కోట్ల నిధులు కేటాయించాలని అదేవిధంగా విగ్రహాన్ని హెచ్ఎండిఏ పరిధిలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చూస్తూ సీఎం రేవంత్ రెడ్డి ఇంటి ముట్టడికి వెళుతున్న సందర్భంగా కేశంపేట ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షుడు జేర్పుల రాజు నాయక్ ను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కేశంపేట మండల అధ్యక్షుడు జర్పుల రాజు నాయక్ మాట్లాడుతూ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ గారి జ్ఞాన మందిర నిర్మాణానికి రూ. 1000 కోట్లు నిధులు అదేవిధంగా విగ్రహాన్ని హెచ్ఎండిఏ పరిధిలో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి ముట్టడి కార్యక్రమానికి బయలుదేరుతుండగా పోలీసులు ఈ నిర్బంధానికి పాల్పడడం విరుధం అన్నారు. రాజు నాయక్ తో పాటు ఉపాధ్యక్షులు వీరేందర్ ను కూడా అరెస్ట్ చేశారు. హక్కుల కోసం పోరాడుతున్న నాయకులను ఉదయాన్నే





ఇళ్ల వద్ద అరెస్ట్ చేయడం బంజారా సమాజానికి తీవ్ర అవమానకరమని అరెస్ట్ చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని ఎల్ హెచ్ పి ఎస్ శ్రేణులు డిమాండ్ చేశారు.

# పంట కొనుగోళ్లు నిలిచిపోవడంతో రైతుల ఆగ్రహం

## - ధాన్యం సెంటర్‌లో వరి ధాన్యానికి నిప్పుపెట్టి నిరసన





రామారెడ్డి, 19మే, ( ప్రజాదర్బార్ ): రామారెడ్డి మండలం ఇప్పన్నపల్లి ఐకేపీ వరి కొనుగోలు కేంద్రం వద్ద సోమవారం రాత్రి రైతులు ఘర్షణకు దిగారు. చేతికి వచ్చిన పండిన పంటను అమ్మేందుకు తీసుకొచ్చి అధికారుల వల్ల కొనుగో లు జరుగడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు.

నిల్వ చేయడానికి తీసుకొచ్చిన ధాన్యాన్ని,పొల్లు ను వేరు చేసి కొన్ని రోజులుగా ఎండలో వేడి వాతావరణంలో ఆరబెట్టి అధికారుల యాక్షన్ లేకపోవడంపై రైతులు తీవ్రంగా ఆగ్రహించారు. రైతులు వెల్లడించిన ప్రకారం, అధికారుల లోపంతో సమస్యల కారణంగా సెంటర్ సరిగా పని చేయడం లేదని, తూకం కొరత (హామాలి సిబ్బంది లేక పోవడం) కారణంగా ధాన్యం తూకంలో జాప్యం జరుగుతోందని ఆరోపించారు. అధికారులు అంచనా వేయడం వల్ల 10 రోజులుగా దాన్యం నిల్వలో వేడికి బలై వరి గింజ నాన్యత కోల్పోయిన పరిస్థితి దాపురించంని రైతులు ఆరోపించారు. దీంతో రైతులు కన్నేర చేశారు. ఆగ్రహంతో ఉన్న ధాన్యానికి నిప్పుపెట్టిన సంఘటనగా చోటుచేసు కుంది. ఐకేపీ కేంద్రాంలో సిబ్బంది ఉన్న కొనుగోలు ప్రక్రియ కొనసాగకపోవడంపై బాధిత రైతులలో ఆవేదన వచ్చి, కొందరు రైతులు తమ ధాన్యానికీ నిప్పున పెట్టి ఆందోళన వ్యక్తం చేశారు. వారు తమ ధాన్యం తటస్థంగా ఉన్నప్పుడు బాష్యం కారణంగా తాము నష్టపోతున్నామని, ధాన్యానికి తగిన రేటు లేకుండా తరుగు ఎక్కువై లాభాలు రాక నష్టం జరుగుతుందని రైతులు తమ కన్నీళ్లతో చెప్పారు. సమావేశానికి వచ్చిన డీఎస్వో (రైతు సంబంధిత అధికారులు) వెంకటేశ్వరులు రైతులతో మాట్లాడా రు. రైతుల నిరసనను మరింత ఆందోళన చేపట్టారు. డీఎస్వో ఆగ్రహం వ్యక్తం చేసి కొందరి మీద విరుచుకుపడిన సందర్భాలు కనబడ్డాయి. ఆయన పేర్కొన్న వివరాల ప్రకారం, మంగళవారం నుంచి తూకం చేయడం కోసం అదనపు హామాలీ లు (తూకింపునందు పనిచేసే సిబ్బంది) కేంద్రాలకు పంపబడతారని చెప్పారు. రోజు సారిగా హామాలి సిబ్బంది ఏర్పాటు చేసి మూడు రోజుల్లోనే ధాన్యా న్ని తరలించే ఏర్పాట్లు కల్పిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. రైతులు ప్రతినిధులు, స్థానిక నాయకులు డీఎస్వో మాటలను వినిపించిన తరువాత ఆందోళన తాత్కాలికంగా శాంతించింది గా తెలిపారు. అయినప్పటికీ రైతుల ఆగ్రహానికి ప్రధాన కారణమైన కొనుగోళ్లు లేకపోవడం, నాణ్య త కొలతలు, తూకంలో జాప్యం వంటి సమస్యలపై ప్రభుత్వం, జిల్లా అధికారులు శీఘ్ర చర్యలు తీసు కోవాలని రైతుల డిమాండ్ చేశారు. డీఎస్వో వెంక టేశ్వరులు హామాలీల కొరత కారణంగా తూకంలో జాప్యం జరుగుతోందని వివరించారు. మంగళవా రం నుంచి అదనపు సిబ్బందిని తెప్పించి కొనుగో లు, ధాన్యం తరలించే దిశగా ఏర్పాటు చేస్తామని చెప్పారు. రైతుల ప్రతినిధులు మాట్లాడుతూ, తక్షణమే కొనుగోలు ప్రారంభం కాకుంటే మార్గద ర్శక చర్యలకు రాష్ట్ర అధికారుల దృష్టి తీసు కురావాలని, రైతుల నష్టానికి పరిహారం చెల్లించాల ని కోరారు. గ్రామ స్థాయిలో జరిగే కొనుగోళ్లు పంటలపై తక్షణమే డీఎస్వో చెప్పిన నిర్ణయాలు అమలైనట్లయితే మరింత ఉద్రిక్తత నివారించ వచ్చు అనిపిస్తోంది. ఈ సంఘటనపై జిల్లా అధికారుల అంచనా, పర్యవేక్షణ కొనసాగుతోంది. కొనుగోల్లు ప్రారంభమైన తర్వాత పరిస్థితి ఎలా మారుతుందో వేచిచూడాలి పలువురు అభిప్రాయాలు తెలుపుతున్నారు.

# ఎల్లారం శేఖర్ రెడ్డి ఎంపిక హర్షనీయం...

## - ఏనుగుల మడుగు తండా సర్పంచ్ గోవింద్ నాయక్.- శేఖర్ రెడ్డి కి అభినందనల వెల్లువ-ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు కృతజ్ఞతలు

కొత్తూరు,మే19 (ప్రజా దర్బార్): యువ నాయకుడిగా సిద్దాపూర్ గ్రామాన్ని ఒకవైపు అభివృద్ధి పథంలో నడిపిస్తూనే పార్టీకి అన్ని విధాల సేవలు అందిస్తూ తనదైన ముద్ర వేసిన కొత్తూరు మండల అధ్యక్షుడిగా ఎల్లారం శేఖర్ రెడ్డి ని ఎంపిక చేయడం హర్షనీయమని ఏనుగుల మడుగు తండా సర్పంచ్ గోవింద్ నాయక్ అన్నారు. ఎల్లారం శేఖర్ రెడ్డి ఎంపికపై మంగళవారం సర్పంచ్ గోవింద్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి చురుకుగా పనిచేసే సత్తా ఉన్న యువ నాయకుల అవసరం ఎంతైనా ఉందన్నారు. మండల అధ్యక్షుడిగా శేఖర్ రెడ్డి యువతను ఏకం చేసి పార్టీని విజయవంతంగా ముందుకు నడిపించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. మండల అధ్యక్షుడుగా ఎన్నికైన శేఖర్ రెడ్డి ని ఆయన పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. అదేవిధంగా ఆయన పేరును సిఫార్సు చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఆయనను ఎంపిక చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. నమ్మకానికి విశ్వాసానికి మన్నికగా ఉంటూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అడుగులో అడుగునడుస్తూ పార్టీ అభివృద్ధికి పాటుపడిన శేఖర్ రెడ్డి కి పదవి వివరించడం అభినందనీయమని హర్షించారు. ఎల్లారం శేఖర్ రెడ్డి కి



కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి ఎంపిక కావడంతో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలలో మరింత కొత్త ఊపు వచ్చిందని వచ్చే ఎన్నికలలో మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎంపిటిసిలు, జెడ్పిటిసి లు గెలవడం ఖాయమని అయన తెలిపారు. శేఖర్ రెడ్డి రాబోయే కాలంలో మరిన్ని పదవులు అలంకరించాలని అయన ఆకాంక్షంచారు.

# భవానీ రామలింగేశ్వర స్వామి దక్షిణ మండప నిర్మాణానికి విరాళాల వరద

చింతపల్లి, మే 19 (ప్రజాదర్బార్): చింతపల్లి మండలం తీదేడు గ్రామంలోని వెలసిన శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి దక్షిణ మండపం నిర్మాణానికి గ్రామ ప్రజలు, యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు అందించడం ఎంతో అభినందనీయమని తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి, ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్ అన్నారు. ?ఆలయ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సేవా కార్యక్రమానికి గ్రామస్తుల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం తీదేడు గ్రామానికి చెందిన మద్రు జయసుధ సురేందర్ రావు దంపతులు రూ. 1,00,116/- (ఒక లక్ష నూట పదహారు రూపాయలు) భారీ విరాళాన్ని అందజేశారు. అలాగే తీదేడు బిసి కాలనీ యూత్ ఆధ్వర్యంలో యువతీ యువకులు కలిసి రూ. 20,116/- (ఇరవై వేల నూట పదహారు రూపాయలు) నగదును ఆలయ నిర్మాణ నిమిత్తం సర్పంచ్‌కు అందజేశారు. ?ఈ సందర్భంగా సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి మాట్లాడుతూ. శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు తీదేడు గ్రామ ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నాను. ఆలయ దక్షిణ మండప నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు ఆర్థిక సహకారం అందించి భాగస్వాములు కావాలి. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఆలయ అభివృద్ధికి గ్రామ ప్రజలు, యువత రాజకీయాలకతీతంగా ఐక్యంగా ముందుకు రావడం ఎంతో సంతోషకరం. ?ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధికి తోడ్పాటునందించిన దాతలను గ్రామ పంచాయతీ తరఫున శాలువాలతో ఘనంగా సత్కరించారు. ?పాల్గొన్న ముఖ్య నాయకులు, గ్రామస్తులు: ఈ విరాళాల అందజేత కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్లు ధరణిపతి రమణారావు, ఉలుపాల శేఖర్ రెడ్డి, సోనగంటి గోవర్ధనాచారి.

# ధాన్యం తరలింపు.. అన్ లోడింగ్ లో మరింత వేగం పెంచాలి

# ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు వాహనాలను సరిపడా సమకూర్చాలి

## - ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేయాలి - కొనుగోలు కేంద్రాలు, గోదాముల్లో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో పెట్టాలి - జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ - ధాన్యం కొనుగోలు ప్రక్రియపై అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్

రాజన్న సిరిసిల్ల, మే -19, ప్రజాదర్బార్ ప్రతినిధి : కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం తరలింపు.. రైస్ మిల్లులు, గోదాముల్లో అన్ లోడింగ్ లో మరింత వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం తరలింపు, అన్ లోడింగ్, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ, రైతులు, హమాలీలకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలపై మంగళవారం ఉదయం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి పౌర సరఫరాల, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా ఇతర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తూకం వేయడం, తూకం వేసిన ధాన్యాన్ని నిర్దేశించిన మిల్లులు, గోదాములకు తరలించడంపై అధికారులు దృష్టి సారించి, క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, కొనుగోళ్ళ ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన ధాన్యం బస్తాలను తరలించేందుకు సరిపడా వాహనాలను ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు సమకూర్చాలని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం లోడింగ్ కోసం, మిల్లులు, అపరల్ పార్క్ లో ధాన్యం అన్ లోడింగ్ చేయడం కోసం హమాలీల సంఖ్యను మరింత పెంచాలని సూచించారు. ఎండ తీవ్రత దృష్ట్యా కొనుగోలు కేంద్రాల్లో రైతులు, హమాలీలు అలాగే అన్ లోడింగ్ చేసే మిల్లులు, గోదాముల్లో హమాలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, తాగు నీరు,



ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో పెట్టాలని సూచించారు. ఇంకా జిల్లాలో ఉన్న గోదాములను ధాన్యం అన్ లోడింగ్ చేసేందుకు సిద్ధం చేయాలని ఆదేశించారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి సంబంధించిన ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ జాప్యం చేయవద్దని డీఆర్డీఓ, డీసీఓ, ఏవో మెప్మా, ఇతర అధికారులను ఆదేశించారు. ఆయా మండలాలకు చెందిన సంబంధిత అధికారులు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంబంధిత శాఖల అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు తప్పనిసరిగా తనిఖీలు చేస్తూ సూచనలు చేయాలని సూచించారు.

# మహిళా ఇందిరా భవనం లేక!! ఐకేపీ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యుల కష్టాలు.....!

రామారెడ్డి, 19 మే, ( ప్రజాదర్బార్ ) : రామారెడ్డి మండలం మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం నిర్మించాల్సిన మహిళా ఇందిరా భవనం ఇంకా ఎక్కడా కనిపించడం లేదు? దీంతో ఐకేపీ (డ్వాక్రా పరిపాలన) అద్దే భవనంలోనే మహిళా సంఘాల సభ్యులు, ఐకేపి సిబ్బంది తమ కార్యక్ర మాలు నిర్వహిస్తున్నారు. మౌలిక సదుపాయాలు లేకపోవడం వారు నానా కష్టాలు ఎదుర్కొంటున్నా రు. ఈ సమస్య గ్రామీణ మహిళల అభివృద్ధిని ప్రభావితం చేస్తోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రామారెడ్డి మండలంలోని 20కి పైగా మహిళా సంఘాలు ఉన్నాయి. ఇందులో 500 మందికి పైగా సభ్యులు ఉన్నారు. వీరు ఆదాయం సంపాదించుకోవడానికి, స్వయం ఉపాధి కార్యక్ర మాలు చేపట్టడానికి అద్దె భవనం లోనే సభలు నిర్వహి స్తున్నారు. కానీ, ఆ భవనంలో మహిళలకు ప్రత్యేకంగా రూములు, మార్పు గదులు, శుభ్రమైన నీటి సౌకర్యాలు ఏవీ లేవు. వర్షాలు కురిసినప్పుడు భవనం లీకేజీలతో నీళ్లు కారుతూ, వర్షాలు పడిన ప్పుడు కార్యక్రమాలు ఆగిపోతున్నాయి. మేము మహిళలము..మా సొంత భవనం లేకపోతే ఎలా ముందుకు సాగాలి? ప్రభుత్వం ఇందిరా భవనం ఎప్పుడు నిర్మిస్తుంది? అంటూ మహిళా సంఘాల అధ్యక్షురాలు విమర్శిస్తున్నా రు. ఐకేపి సిబ్బంది ఈ అవస్థలు పడుతున్నారు. మా ఐకేపి భవనం పురుషులు, మహిళల కోసం కలిసి ఉపయోగిస్తున్నాం. కానీ మహిళా ఇందిరా భవనం లేక పోవడంతో సమస్యలు ఎక్కువగా సభలు, శిక్షణ కార్యక్రమాలు చేయడానికి సౌకర్యా లు లేవని చెపుతున్నారు. జిల్లా కలెక్టర్‌కు ఇప్పటికే ప్రతిపాదనాలు ఇచ్చాం త్వరగా నిర్మాణం ప్రారంభించా లని చెప్పారు. మండలంలోని పోసానిపేట్, రామారెడ్డి, తదితర పంచాయతీల్లో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉందంటు న్నారు. ఇక్కడి మహిళ లు దూరం రాక పోకాలకు, రవాణా సమస్య లు ఎదుర్కొంటున్నారు. స్థానిక ప్రజలు, రాజకీయ నాయకులు ఈ అంశంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొందరు నాయకులు మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లాలో ఇతర మండలాల్లో మహిళా ఇందిరా భవనాలు ఉన్నాయి. రామారెడ్డి మండలంలో ఎందుకు వాయిదా?



అని అంటున్నారు. ఈ ఏడాది బడ్జెట్‌లో ఇది చేర్చాలని మహిళల సాధికారతకు ఇది కీలకం అని డిమాండ్ చేశారు. గ్రామసభల్లో ఈ అంశం చర్చకు పలు మార్లు వచ్చిందని అంటు న్నారు. మహిళలు మార్క్ చేసి, మండల అధికారి కార్యాలయం వద్ద డెమో చేశారు. ప్రభుత్వం మహిళా ఇందిరా భవనాల నిర్మాణా నికి 2024 లోనే ప్రణాళిక రూపొందించింది. రాష్ట్ర వ్యాప్తంగా భవనాలు నిర్మించాలని ప్రధానమంత్రి ఆహ్వాన్‌తో ప్రకటించారు. ఇవి మహిళా సంఘాల కు, స్వయం సహాయక బృందాలకు, శిక్షణ కార్య క్రమాలకు ఉపయోగపడతా యి. కానీ, రామారెడ్డి మండలంలో ఇంకా భూమి కేటాయింపు జరగలే దు. జిల్లా కలెక్టర్ లకు విషయా న్ని తెలిసిందో లేదో త్వరలో పరిశీలిస్తా మని స్థానిక అధికారులు చెప్తున్నారు. ఈ సమస్య పరిష్కారం కాకపోతే గ్రామీణ మహిళల అభివృద్ధి మందగిస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నా రు. ఐకేపి కార్యక్రమాలు, దినవారం మార్కెట్లు, హస్తకళల శిక్షణలు అన్నీ ప్రభావితమవుతున్నాయి. స్థానికులు జిల్లా ప్రభుత్వం, ఎమ్మెల్యేల దృష్టి ఆకర్షించాలని కోరు కుంటున్నారు. ఇప్పటి కైనా జిల్లా అధికారులు, నాయకులు సానుకూల చర్యలు తీసుకుంటారని మండల మహిళలు

# పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి :కందుకూరి కోటేష్

హాలియా (ప్రతినిధి) మే 19(ప్రజాదర్బార్):-పేద ప్రజలపై భారాలు మోపే పెట్రోల్ డీజిల్ రేట్లను వెంటనే తగ్గించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు మండల కార్యదర్శి కందుకూరి కోటేశ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నిడమనూరు మండల కేంద్రంలో పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలకు నిరసనగా సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆటో లాగుతూ నిరసన తెలియజేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నింటి ధరలను విపరీతంగా పెంచి పేద ప్రజలపై భారం పెంచిందని, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ వ్యక్తులకు అనుకూలమైనటువంటి నిర్ణయాలు చేస్తున్నారని అన్నారు. గ్యాస్ కొరత ప్రజలను వేధిస్తుంటే, అన్నీ ధరలను పెంచి, ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పి ప్రభుత్వం క్రమంగా పరిపాలనా బాధ్యతలను వదిలేసి, పార్టీని పెంచుకోవడంలోనే దృష్టి పెట్టిందని అన్నారు. పాలన చేతకాక దేశ ప్రజలకు పొదుపు సూక్తులు వల్లిస్తున్నారని అన్నారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించకపోతే దేశ



ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని వారు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కోమాండ్ల గురువయ్య, నల్లబోతు సోమయ్య, ఆకారపు నరేష్, మలికంటి చంద్రశేఖర్, వెంపటి మహేష్, కొంచెం శేఖర్, కోదండ చరణ్ రాజ్, వింజమూరి శివ, బొడ్డు లింగయ్య, గుప్త శ్రీనివాస్ రెడ్డి, నడ్డి నాగరాజు, వెంకటమ్మ, సాంబయ్య, మేరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి విగ్రహానికి అభిషేకాలు

మంగపేట, మే 19 (ప్రజాదర్బార్): మంగపేట మండలంలోని బోర్నర్సాపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ సీతారామ ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం పలు రకాల అర్చనలు అభిషేకాలను ఆలయ ప్రధాన అర్చకుడు కొయ్యడ శివరామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయంలో ఈనెల 21న గురువారం రోజున పునర్వాసు నక్షత్రం సందర్భంగా ఈ పూజ అర్చన అభిషేక ల క్రతువు కడువైభంగా శాస్త్ర ప్రకారం గా జరిగింది. అనంతరం మూల విరాట్ కు నూతన వస్త్రాలు తమలపాకులు పూలమాలలతో సుందరంగా అలంకరించి భక్తులకు దైవదర్శనం గావించారు. ఈ కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దైవదర్శనాలు చేసుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ



కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులు, మహిళలు, యువజన విద్యార్థులు పాల్గొన్నారు.

## అయిజ-జడదొడ్డి రహదారిపై నరకప్రాయం- పట్టించుకోని అధికారులు,



అయిజ మే 19,(ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గశీ అయిజ మున్సిపాలిటీ ఎస్సీ కాలనీ నుండి జడదొడ్డి వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. రోడ్డంతా పెద్ద పెద్ద గుంతలు పడటం, ఇరువైపులా ముళ్లపొదలు గుబురుగా రోడ్డుపైకి విస్తరించడంతో ప్రయాణికులు, పొలాలకు వెళ్లే రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.జడదొడ్డికి వెళ్లేందుకు ఇదే ప్రధాన దారి అయినప్పటికీ, అధికారులు కనీసం పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. ముళ్లపొదల వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక రాత్రి వేళల్లో ప్రమాదాలు జరుగుతున్నాయని, రైతులు తమ వాహనాలతో పొలాలకు వెళ్లలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, తక్షణమే ముళ్లపొదలను తొలగించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని అయిజ, జడదొడ్డి ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా మోటే శ్రీశైలం



ప్రజాదర్బార్, యాచారం, మే19: యాచారం మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా మోటే శ్రీశైలం పేరు పార్టీ అధిష్టానం ప్రకటించడంతో మండలంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎలాంటి కార్యక్రమాలనైన అంకిత భావంతొ పని చేసి పార్టీ నాయకుడు గా గుర్తించి నేడు ఒక సాధారణ బీసీ నాయకుడు కి మండల అధ్యక్ష పదవి రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పీసీసీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం పార్టీ నూతన అధ్యక్షుడిని కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ డైరెక్టర్ తాడిపర్తి గ్రామ శాఖ అధ్యక్షులు నీలం రాము, బైకనీ వినోద్ కుమార్, నీలం పాండు, యాచారం మహేష్, మోతకాని శ్రీకాంత్, కోఫూ శివ తదితరులు పాల్గొన్నారు.

## బి ఎస్ పి బలోపేతానికి కృషి -



నాచారం, 19 మే ( ప్రజాదర్బార్ ) బహుజన సమాజ్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన జిల్లా బి ఎస్ పి నాయకులు అన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నూతన అధ్యక్షుడు మల్లెపోగు విజయరాజు ఆధ్వర్యంలో జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది, ఈ కార్యక్రమానికి గౌ,:రాష్ట్ర కార్యదర్శి శీలం అనిత రెడ్డి , మూడో జోన్ ఇంచార్జ్ బానోత్ రవీంద్ర నాయక్ , మేడ్చల్ పార్లమెంట్ ఇంచార్జ్ కసుకుర్తి శ్రీహరి , అందరూ కలిసి జిల్లా కమిటీని జిల్లా ఉపాధ్యక్షులు కొండా అప్పారావు , జిల్లా ప్రధాన కార్యదర్శిగా సుక్క దయానంద్ , జిల్లా కోశాధికారి కొప్పు రాజయ్య , జిల్లా జు జ మెంబర్, నా ఖ వలి , మరో జు జ మెంబర్ ఏరా గోవర్ధన్ , నియమించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి మల్లేష్ , ఉప్పల్ అసెంబ్లీ అధ్యక్షులు బింద్రాల నర్సింగ్ రావు , ఉప్పల అసెంబ్లీ ఉపాధ్యక్షులు మస్కా రమేష్ , బోట్ల విజయ్ కుమారు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు వెంటనే చేపట్టాలి

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ మే 19:భారతీయ జనతా పార్టీ భువనగిరి పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ముందు మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బీజేపి పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలు చేశారు.రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని,కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుర్వి శ్రీనివాస్,పట్టణ ప్రధాన కార్యదర్శి ఉడుత భాస్కర్,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రత్నపురం శ్రీశైలం,కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షుడు బాలశంకర్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జనగాం కవిత,బెజ్జంకి రామకృష్ణారెడ్డి,తుమ్మల నగేష్ తదితరులు పాల్గొన్నారు.



## పుచ్చలపల్లి సుందరయ్యకు ఘన నివాళి అర్పించిన

# నాగులవంచ సిపిఎం గ్రామ శాఖలు...

### సుందరయ్య ఫోటోకి దండేసి నివాళులర్పించిన మాజీ సర్పంచ్ సామినేని అప్పారావు..

ప్రజా దర్బార్ చింతకాని మే 19... (ప్రతినిధి) పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సందర్భంగా చింతకాని మండలం నాగలవంచ గ్రామ సిపిఎం కార్యాలయంలో ఫోటోకి దండ వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా మునుకుంట్ల సుబ్బారావు మాట్లాడుతూ ఇది కేవలం ఓ మహానేతను స్మరించుకునే రోజు కాదు రాజకీయాల అసలు అర్థాన్ని గుర్తు చేసుకునే రోజు సేవ, త్యాగం, నిబద్ధత, నిజాయితీ అనే విలువలను మళ్లీ మనసులో నిలబెట్టుకునే సందర్భం.నేటి రాజకీయాల్లో ప్రచారం పెరిగింది కానీ ప్రజల పట్ల బాధ్యత తగ్గిపోయింది. పదవులు పెరిగాయి కానీ విలువలు కనుమరుగైపోతున్నాయి. అలాంటి సమయంలో సుందరయ్య జీవితం ఒక వెలుగుదీపంలా కనిపిస్తుంది. భూస్వామ్య కుటుంబంలో పుట్టి పేదల పక్షాన నిలిచిన నాయకుడు. 1913 మే 1న నెల్లూరు జిల్లా విడవలూరు మండలం అలగానిపాడు గ్రామంలో భూస్వామ్య కుటుంబంలో పుట్టిన సుందరయ్య అసలు పేరు పుచ్చలపల్లి సుందరరామిరెడ్డి. తండ్రి వెంకటరామిరెడ్డి, తల్లి శేషమ్మ. చిన్న వయసులోనే సమాజంలోని అసమానతలను గమనించిన ఆయన కులవ్యవస్థను వ్యతిరేకిస్తూ తన పేరులోని రెడ్డి అనే కులసూచికను తొలగించుకున్నారు. ఆరేండ్ల వయసులోనే తండ్రిని కోల్పోయిన ఆయన జీవితం కష్టాల మధ్య సాగింది. వీధిబడిలో ప్రాథమిక విద్య పూర్తిచేసి తిరువళ్లూరు, ఏలూరు, రాజమండ్రి, మద్రాసుల్లో చదువుకున్నారు. విద్యార్థి దశలోనే కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, కొమర్రాజు లక్ష్మణరావు వంటి సంఘ సంస్కర్తల ప్రభావం ఆయనపై పడింది.చదువుతో పాటు ఉద్యమాల వైపు మహాత్మాగాంధీ పిలుపుతో స్వాతంత్ర్యోద్యమం వైపు ఆకర్షితులైన సుందరయ్య, చిన్న వయసులోనే సైమన్ గో బ్యాక్ ఉద్యమంలో పాల్గొన్నారు. లయోలా కళాశాలలో చదువుతున్న రోజుల్లో సోదర సమితి ఏర్పాటు చేసి యువతలో దేశభక్తి, సామాజిక చైతన్యం పెంపొందించే కార్యక్రమాలు చేపట్టారు. ఖద్దరు అమ్మడం, గ్రామాల్లో వ్యవసాయ కార్మికులకు చదువు చెప్పడం, అస్పృశ్యత నిర్మూలన కోసం పనిచేయడం ఆయన జీవితంలో భాగమయ్యాయి. వేమన జయంతి సందర్భంగా దళితులతో కలిసి సహపంక్తి భోజనం ఏర్పాటు చేసి ఛాందసవాదానికి సవాల్ విసిరారు. 1930లో గాంధీజీ పిలుపుతో చదువుకు స్వస్తి చెప్పి స్వాతంత్ర్య





పోరాటంలోకి దిగారు. భీమవరంలోని సత్యాగ్రహ శిబిరంలో చేరి జైలు జీవితం గడిపారు. విడుదలైన తర్వాత గ్రామాల్లో తిరుగుతూ వ్యవసాయ కార్మికులను సంఘటితం చేశారు. బ్రిటిష్ పాలన వెళ్లిపోవడం మాత్రమే స్వాతంత్ర్యం కాదని వర్గ దోపిడీ, పేదరికం, అసమానతలు అంతమయ్యే సమాజమే నిజమైన స్వాతంత్ర్యమని ఆయన గట్టిగా విశ్వసించారు. ఆ ఆలోచనే ఆయనను కమ్యూనిస్టు భావజాలం వైపు నడిపించింది.కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణానికి అజరామర సేవలుకామ్రేడ్ అమీర్ హైదర్ ఖాన్ మార్గదర్శకత్వంలో కమ్యూనిస్టు పార్టీలో చేరిన సుందరయ్య దక్షిణ భారతదేశంలో పార్టీ నిర్మాణానికి జీవితాన్ని అంకితం చేశారు. ఆంధ్ర, తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల్లో కమ్యూనిస్టు ఉద్యమ విస్తరణకు కీలకంగా పనిచేశారు. 1936లో అఖిల భారత కమ్యూనిస్టు కేంద్ర కమిటీ సభ్యుడయ్యారు. అఖిల భారత కిసాన్ సభ స్థాపనలో కీలకపాత్ర పోషించి రైతాంగ ఉద్యమాలకు బలమైన పునాది వేశారు. ఇచ్ఛాపురం నుంచి మద్రాసు వరకు వేల మైళ్ల రైతు రక్షణ యాత్ర చేపట్టి రైతుల్లో చైతన్యం నింపారు. తెలంగాణ సాయుధ పోరాటానికి మార్గదర్శి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం సుందరయ్య జీవితంలో అత్యంత చారిత్రాత్మక అధ్యాయం. నిజాం నిరంకుశ పాలనకు, భూస్వాముల వెట్టిచాకిరీ వ్యవస్థకు వ్యతిరేకంగా దున్నేవాడికే భూమి అనే నినాదంతో రైతాంగాన్ని సమీకరించారు. 1946 నుంచి 1951 వరకు సాగిన పోరాటంలో అజ్ఞాత జీవితం గడిపినా ఆశయాలను విడిచిపెట్టలేదు. రజాకార్ల



అరాచకాలకు ఎదురొడ్డి బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచారు. వేలాది మంది యోధుల త్యాగాలతో సాగిన ఆ పోరాటం నిజాం రాచరికాన్ని కుదిపేసింది. 1943 ఫిబ్రవరి 27నలో లీలమ్మను వివాహం చేసుకున్న సుందరయ్య ప్రజా ఉద్యమాలకే జీవితాన్ని అంకితం చేయాలని నిర్ణయించుకున్నారు. లీలా కూడా పార్టీలో పూర్తి కాలం కార్యకర్తగా మారారు. పిల్లలు పుడితే ప్రజాసేవకు ఆటంకం కలగవచ్చని భావించి కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స చేయించుకోవడం వారి త్యాగనిరతికి నిదర్శనం. ప్రజలే నా కుటుంబం అన్న భావనతో జీవితాంతం ప్రజల మధ్యే జీవించారు. తండ్రి నుంచి వచ్చిన ఆస్తిని పేదలకు పంచిపెట్టి ప్రజా ఉద్యమాల నిర్మాణానికి వెచ్చించారు. 1952 సాధారణ ఎన్నికల తర్వాత సుందరయ్య మద్రాస్ అసెంబ్లీ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యాడు. తర్వాత 1955 నుంచి 1967 వరకు తిరిగి 1978 నుంచి 1983 వరకు ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యుడిగా సేవలందించారు. పార్లమెంట్‌కు, అసెంబ్లీకి సైకిల్ పైనే వెళ్లేవారు. పార్లమెంట్ భవనంలో ఉద్యోగుల సైకిళ్ల మధ్య ఆయన సైకిల్ కనిపించేది. పదవులను అధికార ప్రదర్శనగా కాకుండా ప్రజాసేవకు వేదికగా ఉపయోగించారు. సభల్లో వాస్తవాలు, గణాంకాలతో మాట్లాడి ప్రభుత్వాలను నిలదీశారు. రైతాంగం, కార్మికులు, పేదల సమస్యలపై నిరంతరం పోరాడారు. అని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మధిర డివిజన్ కమిటీ సభ్యులు ఆలస్యం రవి, మండల కమిటీ సభ్యులు తోటకూర వెంకన్నసయ్య, గ్రామ శాఖ కార్యదర్శిలు,కందర బోయిన కొండలరావు, రౌత్ అప్పారావు శాఖ సభ్యులు బైరురామయ్య, అంబటి మధు, గుమ్మడి నవీన్, ఆవుల సతీష్, కంభం శ్రీనివాసరావు, ఆలస్యం కృష్ణమూర్తి, గంధం నాగార్జున, షేక్ హుస్సేన్, ఎస్.కె ఉద్దండు, ఎస్కే మహమ్మద్, పార్టీ సానుభూతిపరులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ముడిగా నరసింహ ఆధ్వర్యంలో విహార యాత్ర -- మురుడేశ్వర దర్శనం





మర్రిగూడ (మే 19) ప్రజాదర్బార్: శివన్నగూడ గ్రామ సర్పంచ్ రాపోల్ యాదగిరి గారి ఆదేశాల మేరకు శివన్నగూడ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు ముడిగా నరసింహ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు, యువత పాల్గొన్న విహార యాత్ర విజయవంతంగా నిర్వహించబడింది. ఆహ్లాదకరమైన వాతావరణంలో సాగిన ఈ యాత్రలో పాల్గొన్న వారంతా ఆనందంగా గడిపారు. సామూహిక ఐక్యత, స్నేహభావాన్ని పెంపొందించేలా నిలిచింది.ఈ యాత్రలో భాగంగా కర్ణాటక రాష్ట్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మురుదేశ్వరా టెంపుల్ ను దర్శించుకొని శ్రీ మురుడేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల చేత ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ పూల సతీష్, రేషన్ డీలర్ ఊరుపక్క మహేందర్‌తో పాటు జిల్లాగోని నరసింహ, వడ్డెరి ఎల్లయ్య, సత్తయ్య, జంగిలి మల్లయ్య, జిట్ట గణేష్, మాదగోని సత్తయ్య, సోమయ్య, యాదయ్య, జగత్ రెడ్డి, బొమ్మగోని మహేష్, శేఖర్ రెడ్డి, సైదులు, వెంకటేష్, పంగ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.అలాగే యాత్ర మార్గంలో మరికొన్ని ప్రముఖ పుణ్యక్షేత్రాలు మరియు పర్యాటక ప్రాంతాలను కూడా దర్శించుకుంటున్నట్టు సమాచారం. భక్తి, ఆధ్యాత్మికతతో పాటు విహారయాత్ర ఆనందంగా కొనసాగిందని పాల్గొన్న వారు తెలిపారు.

## సిరిసిల్ల మున్సిపల్ పరిధి పెద్దబోనాల 22 వ వార్డులో చేయూత పెన్షన్ లబ్ధిదారుల కోసం ఎఫ్ ఆర్ ఎస్ నమోదు ప్రక్రియ వేగవంతం

సిరిసిల్ల టౌన్, మే 19,ప్రజాదర్బార్ : సిరిసిల్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో పట్టణ ప్రజలకు ముఖ్య ప్రకటన విడుదలైంది. సిరిసిల్ల పురపాలక సంఘ పరిధిలో చేయూత పెన్షన్ పొందుతున్న లబ్ధిదారులు తప్పనిసరిగా ఫేసియల్ రికగ్నిషన్ సాఫ్ట్ వేర్ (ఎఫ్ ఆర్ ఎస్ ) ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు. ఈ ప్రక్రియను ఎస్ ఈ ఆర్ పి తెలంగాణ జారీ చేసిన సర్క్యులర్ నెం.1677/SERP/SSP/LA/2026 ప్రకారం అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. లబ్ధిదారులు తమ ఆధార్ కార్డు వివరాలను సంబంధిత వార్డు అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని కోరారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ కార్యక్రమం ఉద్దేశ్యం కేవలం పెన్షన్ పొందుతున్న వ్యక్తి జీవించి ఉన్నారనే విషయాన్ని నిర్ధారించడం మాత్రమేనని, పెన్షన్ తొలగింపుకు కాదని స్పష్టం చేశారు. ప్రజలు ఎటువంటి అపోహలకు లోనుకాకుండా వార్డు అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా, వృద్ధులు, వికలాంగులు, నడవలేని వారు, కంటి చూపు లేని లబ్ధిదారుల



ఇళ్లకు మున్సిపల్ సిబ్బంది స్వయంగా వెళ్లి ఫోటోలు తీసి నమోదు ప్రక్రియ నిర్వహిస్తున్నారు. ఇంటింటికి తిరిగి సిబ్బంది సేవలు అందించడం వల్ల లబ్ధిదారులకు సౌకర్యవంతంగా ఈ కార్యక్రమం కొనసాగుతోంది. ఈ కార్యక్రమం లో తెలంగాణ ఆన్లైన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, డీపీఎం రవీందర్, వార్డ్ ఆఫీసర్ శేఖర్ బాబు, వార్డ్ కౌన్సిలర్ లింగంపల్లి గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వెల్దండ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా వాసతిర్పతయ్య ఎన్నిక

వెల్దండ ,మే 19 (ప్రజాదర్బార్) మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా వాసతిర్పతయ్య ఎన్నికయ్యారు మంగళవారం మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా కన్వీనర్ మల్లిపెద్ది శివకుమార్, జిల్లా అధ్యక్షులు రామకృష్ణ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి మండల పరిధిలోని ఆయా గ్రామాల ఆర్యవైశ్యులు పాల్గొన్నారు ెప్పి సన్మానించారు కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, మాజీ ఎంపీపీ కొండూరు గోవర్ధన్, రమణ బొడ్డు రమణ , నరసింహారావు, రవి, సురేష్, మిర్యాల రాజయ్య, పూరి వెంకటయ్య, పూరి వజ్ర లింగం , జూలూరి బాలస్వామి, జూలూరు కుమార్ స్వామి, అల్లం పెల్లి కృష్ణ, బికుమాండ్ల శ్రీనివాస్, బికుమాండ్ల



రాజు, కాసం అరవింద్, కిరణ్ నవీన్, రాఘవేందర్, సంతు, వాస అరుణ్ లక్ష్మి నారాయణ తో పాటు పలువురు ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షులు వాస తిరుపతయ్య గారిని శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు

## వైద్యం వికటించి 8 నెలల పసికందు మృతి



నర్సాపూర్ మే 19 ( ప్రజా దర్బార్ ): వైద్యం వికటించి ఓ పసికందు మృతి చెందిన సంఘటన నర్సాపూర్ పట్టణంలోని మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు కుటుంబీకుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. నర్సాపూర్ మండల పరిధిలోని జక్కపల్లి గ్రామానికి చెందిన మంజుల ఆంజనేయులు దంపతుల 8 నెలల పసికందు మణిదీప్ కు సోమవారం మూడు గంటల సమయంలో జ్వరం వచ్చిందని నర్సాపూర్ లోని అమ్మ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకువచ్చారు. అనంతరం బాలుడికి పరీక్షలు నిర్వహించిన ఆసుపత్రిలో అడ్మిట్ చేసుకొని చికిత్సలు జరిపారు. అయితే మంగళవారం ఉదయం వైద్యులు పసికందు చిన్నారి మణి దీప్ పరిస్థితి విషమంగా ఉందని సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లాలని వైద్యులు చెప్పారు. వెంటనే కుటుంబీకులు బాలుడిని అంబులెన్స్ లో సంగారెడ్డి ఆసుపత్రికి తీసుకు వెళ్లారు. సంగారెడ్డి ఆసుపత్రిలో వైద్యుత్ పరీక్షించడంతో అప్పటికే బాలు చనిపోయినట్లు చెప్పారు. అమ్మ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యంతోనే బాలుడు మృతి చెందాడని కావాలని పరిస్థితి విషమంగా ఉందని సంగారెడ్డి ఆస్పత్రికి తరలించే విధంగా చేశారని కుటుంబీకులు ఆరోపించారు. పశుకందు బాలుడు మణికంఠ మృతికి కారణమైన వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కుటుంబీకులు డిమాండ్ చేశారు. అమ్మ ఆసుపత్రిలో ఇటువంటి అల్లర్లు జరగకుండా ఎస్సై ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు చేశారు.

## లమండలి అధికారి ఇంట్లో ఏ సి బి సోదాలు - 100 కోట్లకు పైగా ఆస్తులు ఉన్నట్లు అంచనా

- నాచారం, 19 మే ( ప్రజా దర్బార్ ) హైదరాబాద్ నగరంలోని ఉప్పల్ నియోజకవర్గం పరిధిలో లోని మల్లాపూర్ వెంకటరమణ కాలనీ లో నివాసముండే జలమండలి అధికారి ఎస్ ఎల్ కుమార్ ఇంట్లో మంగళవారం ఏ సి బి అధికారులు సోదాలు నిర్వహించారు. జలమండలి అధికారిగా పనిచేస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతూ సంపాదనకు మించి ఆస్తులు కూడా పెట్టారనే ఫిర్యాదుతో ఏసీబీ మాజీద్ అలీఖాన్ ఆధ్వర్యంలో మంగళవారం జరమండలి అధికారి ఎస్ ఎల్ కుమార్ నివాసంలో సోదాలు నిర్వహించారు. ఈ సోదాలలో ఒక కోటి పది లక్షల నగదు, 1.5 కేజీల బంగారు ఆభరణాలు, 2.5 కేజీల వెండి ఆభరణాలు, హైదరాబాద్ నగరంలో ఆరు ప్లాట్లు, గేటెడ్ కమ్యూనిటీలో మూడు ప్లాట్లు, నిజామాబాద్ లో మూడు ఎకరాల స్థలానికి సంబంధించిన ధ్రువపత్రాలు లభించినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఎస్ ఎల్ కుమార్ సంబంధించిన బంధువులు, స్నేహితులు మొత్తం ఎనిమిది చోట్ల ఒకేసారి సోదాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంత ఆస్తులు కూడా పెట్టారు అన్న వివరాలపై సుమారుగా 100 కోట్లకు పైగా ఆస్తులు ఉన్నట్లు అంచనా వేస్తున్నట్లు ఏసి బి అధికారులు తెలిపారు. నిర్వహించే సమయంలో జలమండలి అధికారి ఎస్ ఎల్ కుమార్ మల్లాపూర్ వెంకటరమణ కాలనీలోని తన నివాసంలోనే ఉన్నట్లు అధికారులు తెలిపారు.


## టీయూడబ్ల్యూజే (ఐజేయూ)సభ్యత్వ నమోదు కార్యక్రమం



హాలియా (ప్రతినిధి) మే 19(ప్రజాదర్బార్):-టీయూడబ్ల్యూజే(ఐజేయూ) సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మంగళవారం హాలియా లో నాగార్జున సాగర్ నియోజకవర్గ అధ్యక్షుడు వద్దిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధన, ఇంటి స్థలం, గృహ నిర్మాణం, హెల్త్ కార్డులు వంటి సౌకర్యాల కోసం టీయూడబ్ల్యూజే యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్ తోపాటు యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్టకు నూతన అక్రిడేషన్ల విషయంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) నల్లగొండ జిల్లా శాఖ కోరిక మేరకు ఈ రెండు సెంటర్లలో నూతన అక్రిడేషన్లకు తగు జీవో తెచ్చే విధంగా చర్యలు చేపడతామని తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి స్థానిక పాత్రికేయులకు, జిల్లా శాఖకు హామీ ఇవ్వడం గర్వించదగ్గ విషయమని అన్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు నాతి శ్రీనివాస్, ఎండీ. కరీం, నామా లింగయ్య, ఎండీ. అబ్రార్ మొహినుద్దీన్ పాల్గొన్నారు.

## రామాలయం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని మంత్రికి వినతిపత్రం

దుబ్బాక, మే 19 (ప్రజాదర్బార్)దుబ్బాక మండల పరిధిలోని రామక్కపేట గ్రామంలో వెలిసిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం, అలాగే సిసి (సీసీ ) రోడ్డు పనులకు నిధులు మంజూరు చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు,ఇందిరమ్మ కమిటీ సభ్యుడు కొట్టె స్వామి కోరారు.హైదరాబాద్‌లోని నివాసంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామిని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి పనులకు సంబంధించిన వినతిపత్రాన్ని మంత్రికి అందజేశారు. త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకుడు గడీల జనార్దన్ రెడ్డితో కలిసి కొట్టె స్వామి మంత్రి వివేక్ వెంకటస్వామిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు,స్వామి రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.




## శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయంను

# ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దుతా..!

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.- దేవాలయ అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తా ఎమ్మెల్యే.- దేవాలయ స్వాగత గోపురం,గోశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎంఎస్ఎన్ అధినేత.- స్వాగత గోపురం రూ,80 లక్షలు విరాళంగా అందజేసిన ఎంఎస్ఎన్ అధినేత ఎమ్మే జీవన్ రెడ్డి.- పూర్ణకుంభంతో ఎమ్మెల్యే,ఎంఎస్ఎన్ అధినేత,మాజీ ఏమ్మల్యే కు అపూర్వ స్వాగతం.- దేవాలయ అర్చకులతో ఆశీర్వచనాలు







కొత్తూరు, మే 19 (ప్రజా దర్బార్): రంగారెడ్డి జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయంను మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భరోసా యిచ్చారు.కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో గల శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయంలో గోశాల, దేవాలయ స్వాగత గోపురం ప్రారంభోత్సవ కార్యక్రమానికి శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయ చైర్మన్ బెజవాడ అనిత రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ప్రముఖ పరిశ్రమ ఎంఎస్ఎన్ అధినేత ఎమ్మె జీవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. దేవాలయం వద్దకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎంఎస్ఎన్ అధినేత ఎమ్మె జీవన్ రెడ్డి,చౌలపల్లి ప్రతాప్ రెడ్డి లు చేరుకోగానే దేవాలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి దేవాలయంలో అనంత శ్రీ పద్మనాభ స్వామికి ప్రత్యేక పూజలు జరిపి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం దేవాలయం ముందు స్వాగత గోపుర నిర్మాణానికి రూ,80 లక్షలు విరాళం ఏంఎస్ఎన్ అధినేత ఎమ్మె జీవన్ రెడ్డి అందజేయగా భూమి పూజను నిర్వహించారు. అనంతరం దేవాలయం ప్రాంగణంలో గోపూజ నిర్వహించి గోషాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా పేరు పొందిన కొత్తూరు మండలం పెంజర్ల గ్రామంలో గల శ్రీ అనంతపద్మనాభ స్వామి ఆలయం ఎంతో ప్రాచీనమైనదని, దేవాలయం కమిటీ చైర్మన్ బెజవాడ అనిత రెడ్డి, మాజీ జడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి, పెంజర్ల గ్రామస్తుల సహకారంతో ఎంతో సుందరంగా నిర్మించారని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. కోరిన కోరికలు తీర్చే కొండంత దేవుడిగా శ్రీ అనంతపద్మనాభ స్వామి భక్తుల కోరికలను తీర్చేందుకు దివ్యాలంకార శోభితుడై విరాజిల్లుతున్నారని ఆయన అన్నారు. దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ఎండోమెంట్ ద్వారా ప్రత్యేక నిధులను కేటాయించి మరింత సుందరంగా తీర్చిదిద్ది ఒక మంచి పర్యాటక కేంద్రంగా మార్చేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. శ్రీ అనంత పద్మనాభ స్వామిని దర్శించుకునేందుకు రంగారెడ్డి జిల్లా నుంచి కాకుండా ఇతర జిల్లాల నుంచి కూడా భక్తులు వేల సంఖ్యలో రావడం వారికి కావలసిన మౌలిక సదుపాయాలను దేవాలయ నిర్వాహకులు ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. దేవాలయ పరిసర ప్రాంతాల్లో పచ్చని చెట్లతో ఎంతో ఆహ్లాద భరితంగా ఉందని అయన అన్నారు. హిందూ సనాతన ధర్మంలో గోవును దైవంగా భావించి పూజిస్తారని అందుకుగాను గోశాల ఏర్పాటు చేయడం పూర్వజన్మ సుకృతమని ఆయన పేర్కొన్నారు. శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయ అభివృద్ధి కోసం సహకరించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని ఆయన తెలిపారు.అనంతరం నిర్వాహకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాలమూరు జిల్లా మాజీ గ్రంథాలయం చైర్మన్ ఆగీరు రవికుమార్ గుప్తా,షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం,కొత్తూరు మాజీ ఎంపీపీ మంచన్ పల్లి శివ శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ కొత్తూరు మండల శాఖ అధ్యక్షులు ఎల్లారం శేఖర్ రెడ్డి, నందిగామ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేపల్లి కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ కొత్తూరు మున్సిపాలిటీ అధ్యక్షులు జండగూడెం సుదర్శన్ గౌడ్, ప్రముఖ పారిశ్రామికవేత్త జండగూడెం గోవర్ధన్ గౌడ్, సర్పంచులు ఉప్పల దయానంద్ గుప్తా, ఎర్రోళ్ల జగన్, గోవిందు నాయక్,గబ్బ చౌహాన్,బాసు నాయక్, కొమ్ము కృష్ణ, శ్రీరాములు,మాజీ ఎంపిటిసి చంద్రపాల్ రెడ్డి,మాజీ సర్పంచులు అంబటి ప్రభాకర్, కావలి కృష్ణ,వన్నం బాలరాజ్, రాందాస్ నాయక్, నందిగామ మండలం మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగ నర్సింలు, నాయకులు లింగారం సురేష్ గౌడ్, ఎమ్మె శ్రీశైలం,దామోదర్ రెడ్డి, మోహన్ రెడ్డి, కుమ్మరి రమేష్, దేశాల రమేష్, ప్రవీణ్ రెడ్డి, మామిడి రాజేందర్ రెడ్డి,ఎల్లయ్య, బంట్రుపు జంగయ్య గౌడ్,మార్క రమేష్,ఎమ్మె ప్రవీణ్,చిలకమర్రి నరసింహులు తోపాటు పెంజర్ల గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రండి..కదలిరండి.. హిందూ ఐక్యత చాటండి

- కొత్తూరు మారుతి ఆలయంలో హిందూ సమ్మేళనం సన్నాహక సమావేశం..- మే 25న కొత్తూరు బండారి గ్రౌండ్ లో మెగా హిందూ సమ్మేళన సభకు శ్రీకారం.. హాజరు కానున్న త్రిదండి అహోబిల రామానుజ జీయరు స్వామి..



కొత్తూరు, మే19 (ప్రజా దర్బార్): గడప లోపలే కులం.. గడప దాటితే హిందువులం..లి అనే నినాదంతో వాడవాడల కొనసాగుతున్న హిందూ సమ్మేళనాన్ని కొత్తూరు పట్టణ కేంద్రంలో నిర్వహించేందుకు గ్రామ పెద్దలు నిర్ణయించారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక మారుతి ఆలయంలో సన్నాహక సమావేశం చేపట్టారు. కొత్తూరు ఉప మండలం పరిధిలోని కొత్తూరు, కొత్తూరు తండా, తిమ్మాపూర్, కుమ్మరిగూడ, అక్కివేనిగూడ, తాళ్లగూడ, మల్లాపూర్, మల్లాపూర్ తండా, రంగాపూర్, ఇన్ముల్ నర్వ, పరిధిలోని హిందూ బంధువులందరూ సమ్మేళనానికి సంసిద్ధం కావాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. సమ్మేళనం కొత్తూరు కమిటీ అధ్యక్షుడిగా విష్ణు చారిని నియమించారు. అనంతరం దాతల నుండి విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ప్రజలు స్వచ్ఛందంగా సమ్మేళనానికి హాజరు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జండగూడెం సుదర్శన్ గౌడ్,బాతుక దేవేందర్ యాదవ్,ఎర్రవెల్లి నాగరాజు చారి,నరసింహ గౌడ్,కమ్మరి జనార్దన్ చారి, గోవింద్ రెడ్డి, మల్లేష్ ముదిరాజ్, ఇందూరి శ్రీనివాస్, వీరమోని శ్రీను, మోరె ప్రభాకర్ రెడ్డి, చిలకమర్రి నరసింహ,ఆమడపురం రణధీర్ గౌడ్,తాండ్ర శ్రీనివాస్ రెడ్డి, అరవింద్, క్యాస బాలకృష్ణ, బావుగారి అంజయ్య, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

# కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



కుల్కచర్ల, మే19(ప్రజాదర్బార్) రైతుల ప్రయోజనార్థం చేపట్టిన 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బొలుసాని భీంరెడ్డి, కుల్కచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు తెలిపారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామ పంచాయతీలో సర్పంచ్ మడుగు.శ్రీనయ్య అధ్యక్షతన ప్రో.జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తలు డాక్టర్ స్వర్ణలత,డాక్టర్ సిహెచ్ అనూష,కుల్కచర్ల మండల వ్యవసాయ అధికారి వీరస్వామి ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. రైతులు పంటల సాగులో ఎదురయ్యే సమస్యలను శాస్త్రవేత్తల దృష్టికి తీసుకు వెళ్లి అనుమానాలను నివృతి చేసుకోవాలని సూచించారు. శాస్త్రవేత్తలు తెలిపిన విధంగా వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సేంద్రియ వ్యవసాయం, ఎరువుల యాజమాన్యం, పంట మార్పిడి, సాగునీటి ఆదా వంటి వాటిని పాటించాలని వివరించారు.విత్తనాలు అధీకృత డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేసి రశీదులు తీసుకోవాని,అట్టి కొనుగోలు రశీదులను పంట ముగిసే వరకు భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎంపిడి ఓ రామకృష్ణ నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్,పాంబండ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ మహిపాల్ రెడ్డి,వ్యవసాయ విస్తరణ అధికారి బాబు, పంచాయతీ కార్యదర్శి జహంగీర్,ఉపసర్పంచ్, వార్డు సభ్యులు,వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# గీతం విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి 'ఫ్యూచర్ ఎక్స్5'

పటాన్ చెరు, మే 19, (ప్రజాదర్బార్): పరిశ్రమకు సంబంధించిన జ్ఞానాన్ని, భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే నైపుణ్యాలను విద్యార్థులకు అందించడానికి 'ఫ్యూచర్ ఎక్స్5' పేరిట ఒక చైతన్యవంతమైన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల శ్రేణికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం శ్రీకారం చుట్టింది. గీతంలోని శిక్షణ, మార్గదర్శకత్వం, వృత్తి మార్గదర్శకత్వ డైరెక్టరేట్ (టీఎంసీజీ)లోని శిక్షణ, సామర్థ్య వికాస (టీసీడీ) విభాగం దీనిని ఏర్పాటు చేస్తున్నటు డైరెక్టర్ డాక్టర్ రోజీనా మాథ్యూ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. కృత్రిమ మేధస్సు, సైబర్ సెక్యూరిటీ, ప్రాజెక్టు మేనేజ్ మెంట్, క్వాంటం కంప్యూటింగ్, కార్పొరేట్ రెడీనెస్, ఎథికల్ హ్యాకింగ్ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాల నుంచి అనుభవజ్ఞులైన నిపుణులను తీసుకురావడం ద్వారా విద్య, పరిశ్రమ అంచనాల మధ్య అంతరాన్ని తగ్గించడమే ఈ కార్యక్రమ లక్ష్యంగా డాక్టర్ రోజీనా వివరించారు. మే 23 నుంచి జూన్ 6 వరకు నిర్వహించనున్న ఈ సెషన్లు, ప్రతివారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై ఆచరణాత్మక అవగాహన పొందడం, ప్రముఖ సంస్థల నిపుణులతో సంభాషించడం, ప్రస్తుత మార్కెట్ పోకడలను అర్థం చేసుకోవడం, వారి వృత్తిపరమైన, కెరీర్ సంసిద్ధతను మెరుగుపరచుకోవడం వంటివి చేస్తారని డాక్టర్ రోజీనా తెలిపారు. మే 23న వినియోగదారు సంబంధాల నిర్వహణ (సీఆర్ఎం), ప్రాజెక్టు నిర్వహణలను విల్ కామ్ డెలివరీ మేనేజర్ శశిధర్ కొండూరి పరిచయం చేస్తారన్నారు. మే 30న క్వాంటం కంప్యూటింగ్, భద్రతను ఈవై డైరెక్టర్ మూర్తి పరవశివం



వివరిస్తారని తెలిపారు. మే 31న కార్పొరేట్ సంస్కృతిని అర్థం చేసుకోవడం, ఇంటర్వ్యూ నైపుణ్యాలు, ఉత్పాదకత, స్వీయ బ్రాండింగ్ లపై ఎంఎక్స్4 భాగస్వామి, మేనేజింగ్ డైరెక్టర్ నవీన్ గురుసిద్ధయ్య శిక్షణ ఇస్తారన్నారు. జూన్ 6న నైతిక హ్యాకింగ్ ను లిబరల్ సెక్యూరిటీ వ్యవస్థాపకులు సుజయ్ గంకిడి పరిచయం చేస్తారని డైరెక్టర్ వివరించారు. పరిశ్రమ భవిష్యత్తు పోకడలను అన్వేషించడానికి, వృత్తిపరమైన సామర్థ్యాలను బలోపేతం చేసుకోవడానికి, అభివృద్ధి చెందుతున్న కెరీర్ రంగాలకు తమను తాము సిద్ధం చేసుకోవడానికి ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, ఆయా సెషన్లలో చురుకుగా పాల్గొనాలని డాక్టర్ రోజీనా మాథ్యూ సూచించారు.

# ఉపాధి హామీ కార్మికులు రేపు జరగబోయే కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయాలి

రెబ్బెన మే 19(ప్రజాదర్బార్) రెబ్బెన మండలంలోని రాళ్లపేట్ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పని ప్రదేశాన్ని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల్లో కార్మికులకు కనీస సదుపాయాలు కూడా కల్పించకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎండలు తీవ్రంగా ఉన్నప్పటికీ పని ప్రదేశంలో కనీసం టెంట్ ఏర్పాటు చేయలేదని, మంచినీటి సదుపాయం లేకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అలాగే మెడికల్ కిట్ కూడా అందుబాటులో లేకపోవడం దారుణమన్నారు. రెండు సార్లు ఫోటోలు తీసే విధానం వల్ల కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కార్మికులు తమ సమస్యలను వెల్లడించినట్లు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పుచ్చలపల్లి సుందరయ్య గారి వర్ధంతి సందర్భంగా ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్మికుడిపై ఉందన్నారు. ఉ



పాధి హామీ పథకాన్ని కాపాడుకోవడానికి కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.కావున రేపు జరగబోయే కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బొర్కుట్ రాజేందర్ తో పాటు ఉపాధి హామీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పిడెంపల్లి లింగారెడ్డి పల్లి గ్రామాలకు బీటి రోడ్లు మంజూరు చేయాలి

దామరగిద్ద, మండల్ మే 19 ప్రజా దర్బార్ దామరగిద్ద మండల పరిధిలోని పిడెంపల్లి లింగారెడ్డిపల్లి గ్రామాలతో పాటు వివిధ గ్రామాల్లో ఉన్న మట్టిరోడ్లను బీటి రోడ్లుగా మార్చాలని పెండింగ్ లో ఉన్నా బీటి రోడ్ల పనులు వెంటనే పూర్తి చేయాలనీ ఉల్లిగుండం అన్నాసాగర్ నర్సాపూర్ లోకుర్తి వరకు పాడైన బీటి రోడ్డును బాగుచేయాలనీ మద్దూరు నుండి ఆశన్ పల్లి మాల్ రెడ్డి పల్లి రోడ్డు ను డబుల్ రోడ్డు గా మార్చాలని కోరుతూ ఈ నెల ఇరువై ఐదవ తేదీ నాడు సీపీఎం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు జరుగు బైక్ యాత్ర లో పార్టీలకు అతీతంగా పాల్గొనాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్ పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి డెబ్బై ఐదు సంవత్సరాలు అయినప్పటికీ మండలంలో అనేక గ్రామాలకు ఇప్పటికి బీటి రోడ్లు లేకపోవడం వల్ల గ్రామాలు అభివృద్ధికీ ఆమడ దూరంలో ఉన్నాయని అన్నారు. కనీసం అంబులెన్సు కూడ గ్రామంలోకి రావటానికి సౌకర్యం లేక పిడెంపల్లి లింగా రెడ్డి పల్లి స్టేజీ దగ్గరనే ఆగుతున్నాయని గర్భిణీ స్త్రీ లను కూడ ఆటో లలో ప్రయాణం చేయడం వల్ల నరకయాతన అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కరపత్రాలు విడుదల చేశారు. కార్యక్రమం లో సీపీఎం మండల కార్యదర్శి అంజిలయ్య గౌడ్, జోషి, శివ కుమార్, బాల్ రాజ్, సర్పంచ్ రాములు, ఉప సర్పంచి రఘు, మాజీ సర్పంచులు వీరప్ప కథలప్ప, మహేష్ మహిపాల్, మాధవ రెడ్డి మరియు ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.




## పసిడి రంగులో విషపు మాయ..!
## చూసేందుకు అందం... తింటే అనర్థం!

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ మే19: మామిడి అంటే వేసవి రాజు... తీపి రుచి, మత్తెక్కించే సువాసన, పసిడి రంగుతో ప్రతి ఇంట్లోనూ ఆనందాన్ని పంచే పండు. కానీ ఇప్పుడు అదే మామిడి...కృత్రిమ రసాయనాల కాటుకు గురై ఆరోగ్యానికి ముప్పుగా మారుతోంది. సహజంగా చెట్టు మీద పండాల్సిన పండ్లు... వ్యాపార దాహానికి బలై 'కార్బైడ్ మాయ'లో రంగు తెచ్చుకుని మార్కెట్లలోకి చేరుతున్నాయి.

మామిడి కథలో కొత్త మలుపు... రైతన్నకు మోసం, ప్రజలకు విషం! సీజన్ మొదలైతే చాలు...దళారులు గ్రామాలపై దండెత్తుతున్నారు. రైతులకు అడ్వాన్స్ డబ్బుల ఎర వేసి తక్కువ ధరకే కాయలు కొనుగోలు చేస్తున్నారు. ఇంకా చెట్టుపైనే ఉన్న కాయలను తెంపించి... గోదాముల్లో రసాయనాలతో మాగబెట్టి బంగారు రంగు తెచ్చి మార్కెట్లకు తరలిస్తున్నారు. పండ్లపై పసుపు రంగు మెరుస్తుంది... కానీ లోపల మాత్రం సహజ రుచి ఉండదు. ప్రజలు చూసి కొనుగోలు చేస్తారు...కానీ ఆరోగ్యానికే ప్రమాదాన్ని ఇంటికి తీసుకెళ్తున్నారు. పండ్లు త్వరగా మాగేందుకు కొందరు వ్యాపారులు "కాల్షియం కార్బైడ్" అనే ప్రమాదకర రసాయనాన్ని ఉపయోగిస్తున్నారు. ఇది తేమతో కలిసినప్పుడు "ఎసిటిలీన్" అనే వాయువును విడుదల చేస్తుంది. ఈ వాయువు సహజంగా పండ్లలో ఉత్పత్తయ్యే ఇథిలీన్ హార్మోన్‌లా పనిచేస్తూ పండును త్వరగా పక్వానికి తెస్తుంది. అయితే ఇందులో ఉండే ఆర్సెనిక్, ఫాస్పరస్ వంటి విషపదార్థాలు ఆరోగ్యానికి తీవ్ర హానికరం. పరిశ్రమల్లో అధిక ఉష్ణోగ్రతల కోసం వాడే ఈ రసాయనాన్ని పండ్లకు ఉపయోగించడం అత్యంత ప్రమాదకరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పైకి బంగారు పసుపు రంగు...లోపల

### -కార్బైడ్‌తో మాగిన మామిడి పండ్లు మార్కెట్లో హల్‌చల్





తెల్లటి గుజ్జు, సహజ సువాసన లేకపోవడం, రుచి తక్కువగా ఉండటం లేదా పుల్లగా ఉండటం, పండుపై నల్ల మచ్చలు త్వరగా రావడం, రెండు మూడు రోజుల్లోనే కుళ్లిపోవడం, నీళ్లలో వేస్తే తేలిపోవడం. సమానమైన రంగు, సహజ సువాసన, తియ్యటి రుచి, ఎక్కువ రోజులు నిల్వ, గుజ్జు పసుపు రంగులో ఉండటం. కార్బైడ్‌తో మాగబెట్టిన పండ్లు తినడం వల్ల వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి, తలనొప్పి, చర్మ అలర్జీలు, జీర్ణాశయ సమస్యలు, దీర్ఘకాలంలో కాలేయం దెబ్బతినడం, మూత్రపిండ వ్యాధులు, నాడీ సంబంధ సమస్యలు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం కూడా ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రతి సీజన్‌లో మార్కెట్లపై తనిఖీలు చేయాల్సిన సంబంధిత అధికారులు మాత్రం చూసీ చూడనట్టుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బహిరంగంగా కార్బైడ్‌తో మాగబెట్టిన పండ్లు అమ్ముతున్నా... కఠిన చర్యలు కనిపించడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. -చాలా మెరుస్తున్న రంగు ఉన్న మామిడిని వెంటనే కొనవద్దు. -కొనుగోలు చేసిన తర్వాత ఉప్పునీళ్లలో కడిగి వాడాలి. -సహజ వాసన ఉన్న పండ్లను మాత్రమే ఎంచుకోవాలి. -చిన్నపిల్లలకు ఇలాంటి పండ్లు ఇవ్వడంలో జాగ్రత్త అవసరం. -స్థానిక రైతుల వద్ద నుంచి సహజంగా పండిన పండ్లు కొనడం మంచిది. సహజంగా మాగితే అమృతం... కార్బైడ్‌తో మాగితే ప్రమాదం! వేసవిలో మామిడి తినడం ఆనందమే... కానీ కృత్రిమ రసాయనాల మాయలో పడితే అదే ఆనందం అనారోగ్యానికి దారి తీస్తుంది. రంగు చూసి మోసపోకండి...సహజమైన పండ్లనే ఎంచుకోండి. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటం కోసం అధికారులు కూడా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## పుచ్చలపల్లిసుందరయ్య జీవితం స్ఫూర్తిదాయకం
## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు

ప్రజాదర్బార్, మోతె, మే 19 ఆదర్శనేత ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు జీవితాంతం పీడిత ప్రజల కోసం పోరాడిన ఆదర్శ నేత సమాజ గమనాన్ని నిరంతరం అధ్యయనం చేసి ప్రజలలో పోరాట పటిమను పెంచిన అధ్యయన శీలీ కామ్రేడ్ సుందరయ్య అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పెల్లి సైదులు అన్నారు. మంగళవారం పుచ్చలపల్లి సుందరయ్య 41 వ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ మోతే మండల కమిటీ ఆధ్వర్యంలో మోతే మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రోద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించడమే కాకుండా వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నిజాం నవాబులకు వ్యతిరేకంగా పోరాడి 10 లక్షల ఎకరాల భూములను పేద ప్రజలకు పంపిణీ చేసిన యోధుడు సుందరయ్య అని కొనియాడారు. పీడిత ప్రజల కోసం తన ఆస్తులు భూములను దానం చేసి సమాజం కోసం పిల్లల్ని కూడా వద్దనుకున్న ఆదర్శనేత పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు. చట్టబద్ధ పదవులను అనుభవించినప్పటికీ ఆడంబరాలకు పోకుండా సైకిల్ పైనే పార్లమెంటుకు వెళ్లి పేద ప్రజల సమస్యలను చట్ట సభలలో చర్చించిన మహోన్నత నేత సుందరయ్య అని అన్నారు. చట్ట సభలలో వ్యక్తులపై వ్యక్తిగత విమర్శలు చేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న విధానాల ప్రాతిపదికగా అర్థవంతమైన రీతిలో ప్రజా సమస్యలను చర్చించి పార్లమెంటును ప్రజా సమస్యల చర్చా వేదికగా నిలిపారన్నారు. అగ్రకులంలో పుట్టినప్పటికీ వివక్షకు అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడి దళిత చేత ఆలయ ప్రవేశాలు చేయించి, సహపంక్తి భోజనాలు నిర్వహించిన ఆదర్శ నేత సుందరయ్య అని కొనియాడారు. సమాజంలో



వస్తున్న మార్పులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న చట్టాలను అధ్యయనం చేసి ప్రజలను పోరాటాల్లోకి తీసుకువచ్చి వారిని చైతన్యం చేశారని అన్నారు. నీటి వనరులను వినియోగం, భూమిపై ఉన్న సహజ వనరులు ప్రజలందరివని సంపద వికేంద్రీకరణ జరగాలని దున్నేవాడికే భూమి ఇవ్వాలని ప్రజల కోసం భూ పోరాటాలు చేసిన మహోన్నత నేత సుందరయ్య స్ఫూర్తితో ఆర్థిక, సామాజిక, రాజకీయ అసమానతలు లేని సమాజం కోసం చేసే పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సిపిఎం మండల కమిటీ సభ్యులు కాంపాటి శ్రీను అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కక్కిరేణి సత్యనారాయణ, కిన్నెర పోతయ్య, దోసపాటి శ్రీనివాస్, జంపాల స్వరాజ్యం, సోమ గాని మల్లయ్య, ఎర్ర బోయినమాల్సుర్, చర్లపల్లి మల్లయ్య, గుంట గాని యేసు, మేకల ఉపేందర్, ఎడమ పద్మ, , అండం వెంకటమ్మ, మేకల పుష్ప, రమేష్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## అసైన్డ్ భూముల ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి : జింక శ్రీధర్

రాజన్న సిరిసిల్ల మే 19, ప్రజాదర్బార్ ప్రతినిధి : రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ మరియు భీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో దళిత, గిరిజన నిరుపేద అర్హులకు కేటాయించిన ప్రభుత్వ అసైన్డ్ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో వారి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ అధ్యక్షులు జింక శ్రీధర్ మాట్లాడుతూ సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రాజీవ్ నగర్, ముష్టిపల్లిలోని సర్వే నంబర్ 51లో సుమారుగా రెండు ఎకరాల ప్రభుత్వ అసైన్డ్ భూమి ఆక్రమణకు గురైందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారని, ఆ ఫిర్యాదుపై అధికారులు చేసిన విచారణను ప్రజలకు తెలుపాలని కోరుతూ, మరియు తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామంలోని సిరిసిల్ల-సిద్దిపేట ప్రధాన రహదారి సమీపంలో ఉన్న ప్రభుత్వ అసైన్డ్ భూమి స్థానికేతరులైన సిరిసిల్ల పట్టణానికి చెందిన వ్యక్తిపై రిజిస్ట్రేషన్ అయి ఉండడం 1977 చట్టం నిబంధనలకు వ్యతిరేకమని అన్నారు. అసైన్డ్ భూమి స్థానిక దళిత గిరిజన నిరుపేద అర్హులకు ప్రభుత్వం అందించాలని చట్టాలు సూచిస్తున్నప్పటికీ చట్ట వ్యతిరేకంగా స్థానికేతరులు అసైన్డ్ భూమిని ఆక్రమించడంపై




అధికారులు విచారణ జరిపి దళిత గిరిజన అర్హులైన నిరుపేద ప్రజలకు అందించాలని అధికారులను కోరారు. బహుజన సేన జిల్లా అధ్యక్షులు జింక శ్రీధర్, భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్, బహుజన సేన గౌరవ అధ్యక్షులు గుడిసె మనోజ్ కుమార్, ఉపాధ్యక్షులు బానోత్ శ్రీకాంత్ నాయక్, యంగ్ మ్యాన్ అంబేద్కర్ రిస్ట్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు పెరుమండ్ల శ్రీకాంత్, పడిగె మహేష్, సిరిగిరి రాము, సుంకపాక వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## 13 మంది రైతులకు రూ.1.65 కోట్ల రుణాలు మంజూరు.....

తుర్కయాంజల్, మే 19 (ప్రజా దర్బార్) జిహెచ్ఎంసి ఆదిపట్ల సర్కిల్, తుర్కయంజాల్ డివిజన్లో ది రైతు సేవా సహకార సంఘం లిమిటెడ్ పర్సనల్ ఇన్చార్జి కమిటీ సమావేశం మంగళవారం తుర్కయంజాల్ సంఘ ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సంఘం కమిటీ డిసిసిబి చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో రైతుల సంక్షేమం, సంఘ అభివృద్ధికి సంబంధించిన పలు ముఖ్య నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశంలో నూతన సభ్యులుగా 11 మందిని చేర్చుకోగా, 13 మంది రైతులకు మొత్తం రూ.1.65 కోట్ల రుణాలను మంజూరు చేశారు. అదేవిధంగా సంఘం 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆడిట్ కాని ముగింపు లెక్కలను ఆమోదించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఏప్రిల్ నెల జమా-ఖర్చుల వివరాలను కూడా కమిటీ ఆమోదించింది. రైతు సభ్యుల సంక్షేమం కోసం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు కొత్త రాంరెడ్డి, చెక్క లక్ష్మమ్మ, సామ



సంజీవరెడ్డి, కుతడి నర్సింగ్ రావు, వంగేటి లక్ష్మారెడ్డి, కోంద్రు స్వప్న, చాపల యాదగిరి, శీలం లక్ష్మమ్మ, జక్క కృష్ణారెడ్డి, సామ సత్యనారాయణ రెడ్డి, సంఘం సెక్రెటరీ వై రాందాస్ పాల్గొన్నారు.

## పంకెన గ్రామంలో అంబేద్కర్
## విగ్రహ నిర్మాణ పనులు ప్రారంభం

### - హాజరైన అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ, ప్రజా సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు- వీలైనంత త్వరలో విగ్రహ నిర్మాణాన్ని పూర్తి చేస్తాం. కమిటీ నాయకులు

(పలిమెల మే 19 ప్రజాదర్బార్) జయశంకర్ భూపాలపల్లి జిల్లా, పలిమెల మండలం పంకెన గ్రామంలోని స్కూల్ సమీపంలో మెయిన్ రోడ్డు పక్కన అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులను పంకెన గ్రామ సర్పంచ్ పాగె వైకుంఠం, ఉపసర్పంచ్ మేకల రాజమ్మ, వార్డ్ సభ్యులు, కమిటీ నాయకులు, గ్రామస్తులతో కలిసి కొబ్బరి కాయ కొట్టి పనులను ప్రారంభించారు. మొదటగా అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించిన అనంతరం పనులను ప్రారంభించారు. ఈ సందర్బంగా అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ నాయకులు మాట్లాడుతూ పలిమెల మండలంలోనే మొట్ట మొదటి సారిగా తమ గ్రామంలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటును ప్రజలు ఎంతగానో ప్రశంసిస్తున్నారని అన్నారు. దేశ ప్రజలకు హక్కులను, రిజర్వేషన్లు కల్పించిన, దేశంలోని ప్రజలందరికీ ఆదర్శప్రాయంగా నిలిచిన, నవభారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందని కమిటీ నాయకులు తెలిపారు. ఈ విగ్రహ నిర్మాణాన్ని దాతల సహాయంతో, విరాళాలు సేకరణతో, గ్రామ ప్రజల సహకారంతో పూర్తి చేస్తామని కమిటీ నాయకులు తెలిపారు .రాజకీయాలకు అతీతంగా అన్నిపార్టీల నాయకులను, ప్రజా ప్రతినిధులు సంప్రదించి విరాళాలు సేకరిస్తామని వీలైనంత త్వరలో పూర్తి చేస్తామని, అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాగె వైకుంఠంగారితో పాటు ఉపసర్పంచ్ మేకల రాజమ్మ




,వార్డ్ సభ్యులు ఎండీ దస్తగిరి, పాగె సంతోష్, భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పిన్నింటి మధుసూదన్ రావు, ఫీల్డ్ అసిస్టెంట్ కోడి శ్రీరామ్, కేవీపీస్ జిల్లా ఉపాధ్యక్షులు పాగె పొట్టయ్య, ఎం.ఎస్.ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ గుండ్లపల్లి రాజయ్య, ఎర్ని తిరుపతి, ఎర్ని అంకయ్య, ఎర్ని శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ నాయకులు కల్గురి మల్లయ్య, శేఖర్, అంబేద్కర్ సంఘము సీనియర్ నాయకులు కల్గురి నాగయ్య, నేతకాని యూత్ నాయకులు పాగె సురేష్, బిడెం రమేష్, పాగె రమేష్, సుధీర్, నవదీప్, కేవీపీస్ నాయకులు దుర్గం తిరుపతి, పాగె సమ్మయ్య, చందా బుక్స్ ప్రచురణ కర్త పత్రి రమేష్, కమిటీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## సాతాపూర్ లో ఉపాధి హామీ ఫీడర్ ఛానల్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హేమంతు కేశవ్ పాటిల్



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి మే 19 ( ప్రజా దర్బార్)కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని పెద్దకొత్తపల్లి మండలంలోని సాతాపూర్ గ్రామ పరిధిలో నాపగుంపు నుంచి పెద్దకుంట వరకు కొనసాగుతున్న ఉపాధి హామీ ఫీడర్ ఛానల్ పనులను నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఉదయం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతి, నాణ్యత, కూలీల హాజరు వివరాలను స్వయంగా పరిశీలించిన కలెక్టర్ పనిస్థలంలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలతో ఆత్మీయంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఇల్లు లేని అర్హులైన వారికి గృహాలు మంజూరు చేయాలని, గ్రామీణ పేదల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని, వారికి మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిపై కూడా కలెక్టర్ ఆరా తీశారు. కూలీలకు వేతనాలు సమయానికి చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కొంతమంది కూలీలకు ఐసీఐసీఐ బ్యాంక్, గద్వాల బ్యాంకుల నుంచి చెల్లింపులు రావడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వెంటనే బ్యాంక్ మేనేజర్‌ను పిలిపించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫీడర్ ఛానల్ పనులు పూర్తయితే సాగునీటి వనరులు మెరుగుపడి గ్రామంలోని సుమారు 50 మంది రైతులకుప్రయోజనంకలుగుతుందని, చెరువులు, కుంటలు, కాలువల అభివృద్ధితో భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉందన్నారు. ఉపాధి హామీ పనులు కేవలం ఉపాధి కల్పనకే కాకుండా గ్రామాభివృద్ధికి దోహదపడేలా ఉండాలని, పనిస్థలాల్లో కూలీలకు తాగునీరు, నీడ, ప్రథమ చికిత్స వంటి మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని, వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని కూలీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మహిళా కూలీల సమస్యలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే హాజరు వివరాలు, మస్టర్ రోల్స్‌ను పరిశీలించిన కలెక్టర్ పనులు పారదర్శకంగా నిర్వహించాలని, ప్రభుత్వ నిధులు ప్రజల అభివృద్ధికే వినియోగించబడాలని సూచించారు. అనంతరం అక్కడే చేపట్టున్న జల్ జీవన్ మిషన్ పరిధిలో చేపట్టనున్న ఓహెచ్ఎస్‌బీఆర్ పనులపై కూడా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించడంలో జల్ జీవన్ మిషన్ పనులు కీలకమని పేర్కొంటూ, పనులను నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. అలాగే పనుల అమలులో ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. గ్రామ ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# నైపుణ్యాభివృద్ధితో ఎన్నో అవకాశాలు

**- విద్యార్థులు, యువత వివిధ శిక్షణ సంస్థల కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి- ఉద్యోగాలతోపాటు స్వయం ఉపాధిపై కూడా దృష్టి సారించాలి- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్- ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలిలో భాగంగా యువజన క్రీడా వారోత్సవాల కింద నైపుణ్యాభివృద్ధిపై ఐడీఓసీలో అవగాహన సదస్సు**



రాజన్న సిరిసిల్ల, మే –19, ప్రజాదర్బార్ ప్రతినిధి : నైపుణ్యాభివృద్ధితో ఎన్నో అవకాశాలు వస్తాయని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలి 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 23వ తేదీ వరకు నిర్వహించనున్న యువజన క్రీడా వారోత్సవాల సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం నైపుణ్యాభివృద్ధిపై అవగాహన సదస్సు నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. లిజయ జయహే తెలంగాణలి పాటను వినిపించారు ఈ సందర్భంగా వివిధ శిక్షణ సంస్థలు ఐటీఐ, అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్, ఆర్ సేటీ, జీఎంఆర్, ఐడీటీఆర్, టాస్క్, ఇతర సంస్థల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించి.. ఏ ఏ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు? అర్హత ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన లిప్రజా పాలన –ప్రగతి ప్రణాళికలి కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు 10 శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 23వ తేదీ వరకు నిర్వహించనున్న యువజన క్రీడా వారోత్సవాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. దేశ, రాష్ట్ర అభివృద్ధిలో నేటి యువత, విద్యార్థులు చాలా కీలకమని స్పష్టం చేశారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇటీవల విద్యా శాఖ వారోత్సవాల కింద లిసమ్మర్ క్యాంపులులి నిర్వహించామని, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఎన్నో అంశాల్లో ప్రతిభ చూపారని గుర్తు చేశారు. విద్యతోపాటు ఆటలు ఆడాలని, దీంతో శారీరక, మానసిక సమతుల్యత ఉంటుందని, క్రమ శిక్షణ అలవడుతుందని వివరించారు. ఉన్నత చదువుతోపాటు టెక్నికల్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ నేర్చుకోవాలని సూచించారు. ఇప్పటి పరిశ్రమలకు ఎలాంటి స్కిల్స్ అవసరమో తెలుసుకొని ఆ దిశలో ముందుకు వెళ్లాలని పిలుపు నిచ్చారు. ఐటీఐ, అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్, ఆర్ సేటీ, జీఎంఆర్, ఐడీటీఆర్, టాస్క్ తదితర సంస్థల్లో అందిస్తున్న ఉచిత శిక్షణ కోర్సులను సద్విని యోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. పూర్తి వివరాలకు ఆయా సంస్థల్లో సంప్రదించాలని సూచించారు. అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ లో శిక్షణ పొందిన వారికి పలు సంస్థలు ఉపాధి కల్పిస్తాయని తెలిపారు. పరిశ్రమల శాఖ, ఇతర ప్రభుత్వ శాఖల ఆద్వర్యంలో అందిస్తున్న స్వయం ఉపాధి స్కీములు, సబ్సిడీ సద్వినియోగం చేసుకొని.. స్వయం యువత ఉపాధి పొందాలని ఆకాంక్షించారు. జిల్లాలోని వివిధ శిక్షణ సంస్థలు ఏడాది అంతా యువతకు శిక్షణ అందించేలా ప్రణాళిక రూపొందించి ముందుకు వెళ్లాలని సూచించారు. నర్సింగ్ పూర్తి చేసి.. విదేశాల భాష, నైపుణ్యాల్లో పట్టు ఉన్న వారికి టామ్ కామ్ ఆద్వర్యంలో వివిధ దేశాల్లో ఉపాధి కల్పన అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. జిల్లా నుంచి ఇప్పటిదాకా 45 మందికి విదేశాల్లో కొలువులు వచ్చాయని తెలిపారు. నర్సింగ్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. యువత ఉపాధిని పొంది తమ తల్లితండ్రుల సంరక్షణ బాధ్యతను చూసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, సీపీఓ శ్రీనివాసాచారి, జీఎం ఇండస్ట్రీస్ హనుమంతు, డీవైఎస్ఓ రాందాస్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, ఎల్డీఎం మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు నాణ్యమైన విత్తన ఉత్పత్తులను స్వయంగా చేపట్టాలి



యాదాద్రి(బీబీనగర్) ప్రజాదర్బార్ మే 19 : గ్రామాల్లోని రైతులు నాణ్యమైన విత్తన ఉత్పత్తులను స్వయంగా చేపట్టాలని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ పరిశోధన సంచాలకులు డాక్టర్ బలరాం అన్నారు. మంగళవారం బీబీనగర్ మండల పరిధిలోని మాదాపూర్ గ్రామంలో రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులు స్వయంగా నాణ్యమైన విత్తన ఉత్పత్తి చేపట్టే విధానాలు, అనుసరించాల్సిన యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. మట్టి పరీక్షల ఆధారంగా యూరియా ఎరువుల వినియోగం, నీటి సంరక్షణ, సమర్ధవంతమైన వినియోగం, పంటల మార్పిడి, ప్రాముఖ్యత, సమగ్ర పురుగు మరియు తెగుల నివారణ, ఆధునిక సాగు పద్ధతులు అలాగే దిగుబడి పెంపు కోసం శాస్త్రీయ పద్ధతుల అమలు, సమగ్ర చీడపీడల యాజమాన్యం, పురుగు, తెగుళ్ల మందులు పిచ్చికారి చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బలరాం మాట్లాడుతూ పంట కాలం ముగిసిన అనంతరం పంట అవశేషాలను కాల్చివేయకుండా వాటిని సేంద్రీయ కర్బనంగా మారుస్తూ భూసారని పెంపొందించే బయోచార్ ను తయారు చేసుకోవాలని రైతులకు సూచించారు. అదేవిధంగా యూనివర్సిటీలో అందుబాటులో ఉన్న వివిధ రకాల విత్తన వివరాలను రైతులకు తెలియజేశారు. మార్కెట్లో గిరాకీ ఉన్న రకాలను మాత్రమే పండించాలని విత్తన చట్టం గురించి రైతులకు అవగాహన కల్పించారు. శాస్త్రవేత్తల సూచనలను ఆచరణలో పెట్టి వ్యవసాయంలో ఆధునిక పద్ధతిలో పంటలు పండించి అధిక దిగుబడులతో పాటు రైతులు ఆర్థిక అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మందాడి వెంకట్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ డి శ్రీలత, మండల వ్యవసాయ అధికారిని పద్మ, వ్యవసాయ విస్తరణ అధికారిని ఉమామహేశ్వరి, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు దేశవ్యాప్తంగా మెడికల్ షాపుల బంద్ కు పిలుపు

**-ఆన్‌లైన్ మందుల విక్రయాలు నిలిపివేయాలని కెమిస్టుల డిమాండ్ -బందుకు జైనూర్ మెడికల్ అసోసియేషన్ మద్దతు -జైనూర్ ఎమ్మార్వో,ఎస్సైకి వినతిపత్రం**



జైనూర్, ప్రజాదర్బార్ న్యూస్, మే 19: ఆన్‌లైన్ ద్వారా జరుగుతున్న మందుల విక్రయాలను పూర్తిగా నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న నిర్వహించనున్న దేశవ్యాప్త కెమిస్టుల సమ్మెకు జైనూర్ మెడికల్ అసోసియేషన్ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మంగళవారం జైనూర్ ఎమ్మార్వో బీర్షావ్,ఎస్సై రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ (ఏఐఓసిడి) పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా మెడికల్ షాపులు బంద్ పాటించనున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. ఆన్‌లైన్‌లో భారీ డిస్కౌంట్‌లతో మందుల విక్రయాలు జరగడం వల్ల చిన్న మెడికల్ షాపులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వేలాది కుటుంబాలు మెడికల్ వ్యాపారంపై ఆధారపడి జీవిస్తున్నాయని,ఆన్‌లైన్ విక్రయాల కారణంగా వారి జీవనోపాధి ప్రమాదంలో పడిందన్నారు. అదేవిధంగా నకిలీ మందుల విక్రయాలను అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన జిఎస్ఆర్ 817,జిఎస్ఆర్ 220 నోటిఫికేషన్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా మెడికల్ రంగాన్ని పరిరక్షించడం అత్యవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జైనూర్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్, ఉపాధ్యక్షుడు హుస్సేన్, సంఘం సభ్యులు సాబిల్, ప్రకాష్,నాందేవ్,అశోక్, ముషారఫ్,తదితరులు పాల్గొన్నారు.

# రైతుల విద్యుత్ సమస్యల పరిష్కారానికి వినతిపత్రం అందజేత..



చేవెళ్ల, మే (ప్రజాదర్బార్): రైతులకు విద్యుత్ కొరత లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా అందించేలా చర్యలు చేపట్టాలని కోరుతూ ఆలూర్ గ్రామ సర్పంచ్ కౌలాంపేట్ భాగ్యశేఖర్ గౌడ్ చేవెళ్ల ఏడీఈ సాయినాథ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఆలూర్ గ్రామ రైతులు విద్యుత్ సమస్యల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వ్యవసాయ పనులకు ఆటంకం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని లిఖితపూర్వకంగా విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. వినతిపత్రంపై స్పందించిన ఏడీఈ సాయినాథ్ సమస్యను సానుకూలంగా పరిశీలిస్తామని, స్వయంగా ఆలూర్ గ్రామాన్ని సందర్శించి పరిస్థితులను పరిశీలించి రైతుల సమస్యలను గుర్తించి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. రైతుల సమస్యలపై అధికారులు స్పందించడం పట్ల గ్రామ రైతులు సంతృప్తి వ్యక్తం చేస్తూ త్వరితగతిన పరిష్కారం లభించాలని ఆకాంక్షించారు.

# రైతుల ధాన్యం కొనుగోలు పారదర్శక ఉండాలి సకాలంలో చెల్లింపులు జరగాలి జిల్లా కలెక్టర్



నాగర్ కర్నూల్ ల్ జిల్లా ప్రతినిధి మే 19 (ప్రజా దర్బార్) కొల్లాపూర్ నియోజక వర్గంకోడేరు మండల పరిధిలోని పసుపుల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సందర్శించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కొనుగోలు ప్రక్రియను సమగ్రంగా పరిశీలించారు. రైతులు తీసుకొచ్చిన వరి ధాన్యాన్ని ప్రత్యక్షంగా పరిశీలించిన ఆయన, ధాన్యంలో ఉన్న తేమశాతాన్ని ప్రత్యేకంగా తనిఖీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం ధాన్యం కొనుగోలు జరుగుతున్నదా లేదా అనే అంశంపై అధికారులు, సిబ్బందిని అడిగి జిల్లా కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు న్యాయమైన ధరతో పాటు సకాలంలో చెల్లింపులు అందేలా కొనుగోలుకేంద్రాలుసమర్థవంతంగా పనిచేయాలని అధికారులకు సూచించారు. ధాన్యంలో తేమశాతం ఎక్కువగా ఉంటే కొనుగోలు ఆలస్యం అవుతుందని రైతులకు స్పష్టంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ధాన్యాన్ని విక్రయించగలిగేలా కొనుగోలు కేంద్రాల్లో తగిన సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ధాన్యం నిల్వ, తూకం విధానం, రికార్డు నిర్వహణ, టోకెన్ విధానం వంటి అంశాలను కూడా కలెక్టర్ పరిశీలించారు.
అనంతరం రైతులతో నేరుగా మాట్లాడి కొనుగోలు ప్రక్రియపై వారి అభిప్రాయాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎదురవుతున్న చిన్నపాటి సమస్యలను కూడా వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సిబ్బంది, అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# పంట మార్పిడి,భూసార పరిరక్షణపై రైతులకు అవగాహన

**-సేంద్రియ సాగుతోనే అధిక దిగుబడులు: వ్యవసాయ శాస్త్రవేత్తలు**



జైనూర్, ప్రజాదర్బార్ న్యూస్ మే 19: రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ పద్ధతుల ద్వారా పంటలు సాగు చేయాలని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటి శాస్త్రవేత్తలు డా. గౌరీశంకర్,డా. శివలక్ష్మి రైతులకు సూచించారు. రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా మంగళవారం జైనూర్ మండలంలోని దుబ్బగూడ గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంట మార్పిడి విధానాన్ని పాటించడం ద్వారా భూసారాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. తక్కువ యూరియా వినియోగం ద్వారా సాగు ఖర్చులను తగ్గించవచ్చని, అధికంగా రసాయన ఎరువులు వినియోగించడం వల్ల భూమి సారవంతత తగ్గడంతో పాటు చీడపీడల సమస్యలు పెరిగే అవకాశముందని వివరించారు. సేంద్రియ సాగు పద్ధతులు,పంటల సంరక్షణ, నీటి వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆధునిక సాగు మెళకువలపై రైతులకు అవగాహన కల్పించారు. అలాగే యూరియా వినియోగంలో సమతుల్యత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మడవి కౌసల్యబాయి,టి. వినోద్,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న బస్తాల దిగుమతి వేగవంతం చేయాలి...



కారేపల్లి,ప్రజాదర్బర్ మే 19 ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన మొక్కజొన్న బస్తాల దిగుమతిలో తీవ్ర జాప్యం జరుగుతుందని దానిని నివారించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ లు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని జిన్నింగ్ మిల్లులో మొక్కజొన్న బస్తాల స్టాక్ పాయింట్ ను మంగళవారం రైతు సంఘం నాయకులు పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు తోపాటు దిగుమతి పాయింట్ లో ఉన్న సమస్యలు తెలుసుకున్నారు. రైతులు, వాహనాల డ్రైవర్లతో రైతు సంఘం నేతలు మాట్లాడారు. సోసైటీ అధికారులతో చర్చించారు. రైతుల ఇబ్బందులు కలగకుండా చూడాలని స్థానిక అధికారులను కోరారు. ఈసందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ కారేపల్లి జిన్నింగ్ మిల్లులో ఏర్పాటు చేసిన మొక్కజొన్న బస్తాల స్టాక్ పాయింట్‌లో స్థానిక రైతుల ట్రాక్టర్లు, లారీలు కి కూడా అవకాశం ఇవ్వాలన్నారు. ప్రభుత్వ శాఖల అధికారుల మధ్య సమన్వయం, అవగాహన లేకపోవడంతో మొక్కజొన్న బస్తాలు దిగుమతి కేంద్రాల్లో రైతులు, లారీ, ట్రాక్టర్ల డ్రైవర్లు రోజుల తరబడి తీవ్ర ఇక్కట్లు గురవుతున్నారన్నారు. దిగుమతి పాయింట్ వద్ద కనీసం మంచినీరు కూడా అందుబాటులో లేదన్నారు. ఏక కాలంలో ఎక్కువ పాయింట్ల లో దిగుమతిలు చేయాలని సూచించారు. ఒక్క పాయింట్ పూర్తి గా నిండిన తర్వాత మరో పాయింట్ దిగుమతి కి అవకాశం ఇవ్వడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మొక్కొన్న కొనుగోళ్లపై స్థానిక ఎమ్మెల్యే ప్రతి రోజు సమీక్షించాలని కోరారు. ఈ సందర్భంగా జిన్నింగ్ మిల్లుకు వచ్చిన మార్క్‌ఫెడ్ డీయం కు సమస్యలను వివరించి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం కారేపల్లి మండల అధ్యక్షులు ముండ్ల ఏకాంబరం, కార్యదర్శి వజ్జా రామారావు, సోసైటీ డైరక్టర్ అడ్డగోడ ఐలయ్య, రైతులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలు లేవు: వెంకటరత్నం



అన్నపురెడ్డిపల్లి, మే 19 (ప్రజాదర్బార్):– ఉపాధి చట్టాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం దశలవారీగా అంతం చేయాలని చూస్తుందని అన్నపురెడ్డిపల్లి సిపిఐ(ఎం) మండల కార్యదర్శి జంగిలి వెంకటరత్నం అన్నారు. మంగళవారం మండలంలో పలు గ్రామాల్లో ఉపాధి హామీ పని చేస్తున్న ప్రదేశాలకు వెళ్ళి కూలీలకు కల్పిస్తున్న సౌకర్యాలు పరిశీలించారు. రాజపురం గ్రామంలో ఉపాధి హామీ పని దగ్గరకు వెళ్ళిన ఆయన కూలీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎక్కడ కూడా కూలీల కోసం కనీసం టెంట్ ఏర్పాటు చేయడం లేదని మే నెల కావడంతో ఎండలు మండిపోతున్న కనీసం చల్లటి నీళ్ళు లేవని అదేవిధంగా మెడికల్ కిట్టు ఒక్కటి కూడా పని ప్రదేశంలో కనపడటం లేదని అన్నారు. ఉపాధి కూలీలకు వచ్చిన గడ్డపలుగులు,పారాలు,బుట్టలు లెక్కలు చెప్పకుండా అనేక చోట్ల మాయం చేశారని విమర్శించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి గాంధీ బొమ్మని తొలిగించి విబిజి రామ్ జి అనే కొత్త పేరుతో దశలవారీగా ఉపాధి పనిని అంతం చేయాలని కుట్రలు జరుగుతున్నాయి అని అన్నారు. దానికి భాగంగా ఉదయం,మధ్యాహ్నం ఫోటోలు పెట్టి కూలీలను పని చేయనీయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు అని అన్నారు. మండలంలో ప్రతి పని ప్రదేశంలో టెంట్,మంచి నీళు ౹,ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచి కూలీలకు రక్షణ కల్పించాలని కూలీలకు ఎటువంటి ప్రమాదం జరిగిన సంబధిత అధికారులే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అప్పయ్య,అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే డబ్లింగ్ ఇళ్ల స్థలాలకు గజాల్లో పరిహారం చెల్లించాలి...



కారేపల్లి,ప్రజాదర్బర్ మే 19గతంలో ప్రకటించిన విదంగానే ఇళ్ల స్తలాలు కోల్పుతున్న వారందరికి గజాల చొప్పున పరిహారం చెల్లిస్తేనే తమకు న్యాయం జరుగుతుందని సింగరేణి గ్రామానికి చెందిన భూ నిర్వాసితులు తెలిపారు. ఈ మేరకు కారేపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ మేదరి ప్రతాప్ కు. మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సింగరేణి గ్రామంలో రెండవ వార్డు పరిదిలో రైల్వే డబ్లింగ్ లో భాగంగా ఇళ్ల స్తలాలు కోల్పుతున్నామనీ,ఆ ఇళ్ల స్థలాలకు గజానికి రూ.6300 ప్రకటింవారన్నారు. ఈ యొక్క భూ సేకరణలో కొందరి ఇల్లు మరికొందరి ఇల్లు మినహా ఆ ఇళ్లకు సంబందించిన స్తలాలు మాత్రవే సేకరించారనీ,గత 70 సంవత్సరాలుగా ఇళ్ల స్థలాలు గానే ఉన్నాయనీ,వాటికి గజాల చొప్పున చెల్లిస్తేనే మాకు న్యాయం జరుగుతుందనీ తమకు న్యాయం జరిగేలా చూడాలని సర్పంచ్ ను కోరారు.

## తెలంగాణ సాయుధ పోరాట యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య కు ఘన నివాళులు



యాదాద్రి(బీబీనగర్) ప్రజాదర్బార్ మే 19 : తెలంగాణ సాయుధ పోరాట యోధులు, సిపిఎం పార్టీ ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సందర్భంగా బీబీనగర్ మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బండారు శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఆదర్శవంతమైన విలువలతో రాజకీయాలు చేయడం కమ్యూనిస్టులకే సాధ్యమని, దీనికి సుందరయ్య జీవితమే ఆదర్శమని అన్నారు. భూస్వామ్య కుటుంబంలో పుట్టినప్పటికీ భూస్వామ్య పెత్తందారి విధానాలకు వ్యతిరేకంగా చిన్ననాటి నుండే పోరాటం చేసిన మహానాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య అని, తెలంగాణలో భూస్వామ్య జమీందారీ రజాకార్లకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటం సాగించడంలో కీలకపాత్ర వహించారని, వ్యవసాయ కార్మికులకు కూలీ పెరగాలని, భూమి పంచాలని సంఘం పెట్టి కూలి భూమి పోరాటాలు చేశారని వారు అన్నారు. పీడిత ప్రజల కోసం తన జీవితాంతం పనిచేసిన సుందరయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యురాలు పొట్ట యాదమ్మ, బండారు శ్రీరాములు, గాడి శ్రీనివాసులు, నోముల ఎల్లారెడ్డి, ఎర్రనోళ్ల లక్ష్మయ్య, ఓవల్ దాస్ మనీ, ముసిరి గాని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం క్షేత్రంలో సరస్వతి అంత్య పుష్కరాలు విశిష్టత, చరిత్రను వివరించిన ప్రముఖ పురోహితులు జీవన్ శర్మ





(పలిమెల మే 19 ప్రజాదర్బార్) జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మహాదేవపూర్ మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలోని త్రివేణి సంగమ తీరంలో గోదావరి ఉపనది అయిన సరస్వతి నది అంత్య పుష్కరాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అంత్య పుష్కరాల విశిష్టత, అసలు పుష్కరాలకు ఎందుకు వెళ్లాలి, దీని వెనుక ఉన్న పురాణ చరిత్ర ఏంటి అనే అంశాలపై ప్రముఖ పురోహితులు జీవన్ శర్మ ప్రత్యేకంగా మాట్లాడారు. మానవ జన్మ ధన్యమవడానికి, పితృదేవతల ఆశీస్సుల కోసం పుష్కర స్నానం అత్యంత ఆవశ్యకమని ఆయన పేర్కొన్నారు. లిఅసలు పుష్కరాలు అంటే ఏమిటి? దాని చరిత్ర ఏంటి?పురాణాల ప్రకారం, బ్రహ్మదేవుని కమండలంలో ఉండే 'పుష్కరుడు' అనే పుణ్య పురుషుడు, బృహస్పతి (గురు గ్రహం) ప్రార్థన మేరకు ఆయా రాశుల్లో గురుడు ప్రవేశించినప్పుడు ఆయా నదులలోకి ప్రవేశిస్తాడు. గురు గ్రహం ఏ రాశిలోకి ప్రవేశిస్తే ఆ రాశికి సంబంధించిన నదికి పుష్కరాలు వస్తాయి. అన్నారు. జీవన్ శర్మ మాట్లాడుతూ, పుష్కరుడు నదిలో ప్రవేశించినప్పుడు ముక్కోటి దేవతలు, పితృదేవతలు, మహర్షులు అందరూ ఆ నదీ జలాల్లోనే నివాసం ఉంటారు. గురుడు మేష రాశిలో ప్రవేశించినప్పుడు గంగా నదికి, వృషభ రాశిలో ఉన్నప్పుడు నర్మదకు... ఇలా పన్నెండు రాశుల సంచారాన్ని బట్టి పన్నెండు నదులకు పుష్కరాలు వస్తాయి. గురు గ్రహం ఒక రాశిలోకి ప్రవేశించిన మొదటి 12 రోజులను ఆది పుష్కరాలు అని, ఆ రాశి నుండి బయటకు వెళ్లే చివరి 12 రోజులను అంత్య పుష్కరాలు అని పిలుస్తారు అని వివరించారు. మానవ జీవితంలో తెలిసి గానీ, తెలియక గానీ చేసే కాయక, వాచిక, మానసిక పాపాలను ప్రక్షాళన చేసుకోవడానికి పుష్కర స్నానం ఒక దివ్యౌషధం అని జీవన్ శర్మ తెలిపారు. పుష్కర సమయంలో నదీ జలాలు అమృత తుల్యంగా మారుతాయి. ఈ సమయంలో కేవలం స్నానం చేయడం వల్ల జన్మజన్మల పాపాలు తొలగిపోతాయి. పుష్కరాల సమయంలో నదీ తీరంలో పితృదేవతలకు పిండప్రదానాలు, తర్పణాలు వదలడం వల్ల వారికి ఉత్తమ గతులు లభిస్తాయి. నరక బాధల నుండి విముక్తి కలిగి, తమ వంశాన్ని దీవిస్తారని శాస్త్రాలు చెబుతున్నాయి. ఈ పుష్కర సమయంలో చేసే అన్నదానం, వస్త్రదానం, భూదానం వంటివి అనంతమైన పుణ్యఫలాన్ని ఇస్తాయి. అన్నారు. గోదావరి, ప్రాణహిత నదులతో పాటు అంతర్వాహినిగా ప్రవహించే సరస్వతి నది ఇక్కడ త్రివేణి సంగమంగా భాసిల్లుతోంది. ప్రస్తుతం జరుగుతున్న సరస్వతి నది అంత్య పుష్కరాలు అత్యంత మహిమగల మైనవి. ఆది పుష్కరాల సమయంలో రాలేకపోయిన భక్తులు, ఈ అంత్య పుష్కరాల చివరి 12 రోజులలో నదిలో స్నానం ఆచరిస్తే ఆది పుష్కరాల కంటే రెట్టింపు ఫలితం దక్కుతుంది అని జీవన్ శర్మ పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, జ్ఞానాన్ని ఆశించేవారు ఈ సరస్వతి అంత్య పుష్కరాల్లో



స్నానం ఆచరించి, కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని, శుభప్రదాత అయిన మహా సరస్వతి దేవిని దర్శించుకుంటే విద్యాబుద్ధులు లభిస్తాయని, బుద్ధి వికాసం కలుగుతుందని ఆయన స్పష్టం చేశారు. కాళేశ్వరం త్రివేణి సంగమ తీరానికి తరలివచ్చి, ఈ పవిత్ర సరస్వతి అంత్య పుష్కరాల కాలంలో స్నాన, దాన, జపాలు ఆచరించాలని భక్తులకు జీవన్ శర్మ పిలుపునిచ్చారు. ఈ అరుదైన ఆధ్యాత్మిక అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్వామివారి, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

# సుందరయ్య ఆశయాలు కొనసాగించాలి

## - కా. పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి ఘనంగా నిర్వహణ

మరిపెడ ప్రజాదర్బార్ ఏప్రిల్ 19 :- మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు అమరజీవి, "కమ్యూనిస్టు గాంధీ", తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గారి 41వ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీపీఎం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శిబోడపట్ల రాజశేఖర్ మాట్లాడుతూ, సుందరయ్య గారి జీవితం, పోరాటాన్ని వివరించారు సుందరయ్య 1930లో తన 17వ యేట ఉన్నత పాఠశాల రోజుల్లోనే స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలలోను, ఉప్పు సత్యాగ్రహంలోను, సహాయ నిరాకరణోద్యమంలోను పాల్గొని కారాగార శిక్ష అనుభవించారు. ఆయనను నిజామాబాద్, బోర్స్టల్ స్కూలులో ఉంచారు. ఆ సమయంలో ఆయనకు కమ్యూనిస్టులతో పరిచయం ఏర్పడింది. విడుదల అయినాక తన స్వగ్రామంలో వ్యవసాయ కార్మికులను సంఘటితం చేయడానికి కృషి చేశారు. అమీర్ హైదర్ ఖాన్ స్ఫూర్తితో సుందరయ్య భారతీయ కమ్యూనిస్టు పార్టీలో చేరారు. అప్పటికి ఆ పార్టీ నిషేధంలో ఉంది. 1930 దశకంలో దినకర్ మెహతా, సజ్జద్ జహీర్, ఇ.ఎం.ఎస్.నంబూద్రిపాద్, సోలీ బాట్లివాలా వంటి ప్రముఖ కమ్యూనిస్టు నేతలు కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ జాతీయ కార్యనిర్వాహక వర్గం సభ్యులుగా ఉండేవారు. సుందరయ్య కూడా వీరితో చేరి, క్రమంగా కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ కార్యదర్శి అయ్యారు. అమీర్ హైదర్ ఖాన్ అరెస్టు తరువాత దక్షిణాదిలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించే బాధ్యతను పార్టీ కేంద్ర కమిటీ సుందరయ్యకు అప్పగించింది. ఈ సమయంలోనే కేరళకు చెందిన నంబూద్రిపాద్, కృష్ణ పిళ్ళై వంటి నాయకులు కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ నుండి కమ్యూనిస్టు పార్టీలోకి మారారు. సుందరయ్య ఆంధ్ర ప్రాంతంలో కమ్యూనిస్టు శాఖను ప్రారంభించారు. ఇతర రాష్ట్రాలలో కమ్యూనిస్టు శాఖల ప్రారంభానికి కూడా స్ఫూర్తినిచ్చారు. 1936లో అఖిల భారత కిసాన్ సభ ప్రారంభించిన వారిలో సుందరయ్య ఒకరు.



ఆ సభకు సంయుక్త కార్యదర్శిగా కూడా ఎన్నికయ్యారు. రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో బ్రిటీష్ ప్రభుత్వం కమ్యూనిస్టు పార్టీని నిషేధించినపుడు, 1939 నుండి 1942 వరకు, నాలుగేళ్ళు అజ్ఞాతంలో గడిపారు. 1943లో కమ్యూనిస్టు పార్టీపై నిషేధం ఎత్తివేశారు. బొంబాయిలో మొదటి పార్టీ కాంగ్రెస్ జరిగింది. తరువాత రెండవ పార్టీ కాంగ్రెస్ కలకత్తాలో జరిగింది. రెండుసార్లు కేంద్ర కమిటీ సభ్యునిగా సుందరయ్య ఎన్నికయ్యారు. కలకత్తా సమావేశంలో పార్టీ సాయుధ పోరాటంను సమర్థిస్తూ తీర్మానం చేసింది. దీనిని "కలకత్తా థీసిస్" అంటారు. తత్ఫలితంగా త్రిపుర, తెలంగాణ, తిరువాన్కూరు ప్రాంతాలలో సాయుధ పోరాటాలు జరిగాయి. వీటిలో అత్యంత ప్రముఖమైనది తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం సుందరయ్య గారు సాగించిన పోరాటం నేటి తరానికి ఆదర్శం. ఆయన ఎంపీ అయినప్పుడు సైకిల్‌పైనే పార్లమెంటుకు పోయి అందరినీ ఆశ్చర్యపరిచారు. అలాంటి నిరాడంబరత, నిజాయితీ నేటి రాజకీయ నాయకులకు అవసరం" అని వారు అన్నారు. పార్టీ శాఖ కార్యదర్శులు షేక్ షరీఫ్, బయ్య సురేష్, కందల రమేష్,గంధసిరి మహేష్, మారబోయిన రమేష్,సైకిమెంట్ సాహెబ్ అలీ శ్రీనివాసరెడ్డి, బయ్య నరేష్, తదితరులు పాల్గొని సుందరయ్య గారికి విప్లవ జోహార్లు అర్పించారు.

# రాజకీయ చైతన్యంతోనే ఎస్సీ ఎస్టీ బీసీలకు రాజ్యాధికారం..!!

## - తమ ఓట్లు తమకు వేసుకోవడంలో విఫలమవుతున్న 90%శాతం ఎస్సీ ఎస్టీ బీసీలు..!!- అగ్రకులాల కుట్రలో భాగంగా ఐకమత్యం కోల్పోతున్న ఎస్సీ ఎస్టీ బీసీలు...!!- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, పెరియార్ ఆలోచన విధానంతో ఎస్సీ ఎస్టీ బీసీలు ఐక్యమత్యంతో ఉద్యమించాలి.!!

ప్రజాదర్బార్, మోతె, మే 19 భారతదేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలు జనాభాలో అత్యధిక భాగం ఉన్నప్పటికీ, చారిత్రక, ఆర్థిక సామాజిక కారణాల వల్ల రాజకీయంగా ఇంకా వెనుకబడి ఉన్నారు. నిర్ణయాధికారాలు, ఉన్నత పదవులు చట్టసభలలో వీరికి తగిన ప్రాతినిధ్యం లభించకపోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతంగా మారుతోంది. రాజులు మారారు రాజ్యాలు మారాయి. మానసిక భౌతిక ఆర్థిక పరిస్థితులు మారినప్పటికిని. రాజకీయంగా జ్ఞానవంతులుగా చైతన్యవంతులుగా ఎస్సీ ఎస్టీ బీసీలు మారలేదని విషయాన్ని బల్లగుద్ది చెప్పవచ్చు. రాజుల కాలం నుండి నేటి రాజ్యాంగ కాలం వరకు ఎస్సీ ఎస్టీ బీసీలు రాజకీయ బానిసలుగానే ఉండిపోతున్నారు. ఈ రాజకీయ బానిసత్వం నుంచి రాజకీయ స్వాతంత్రాన్ని పొందుకొని రాజ్యాధికారం దిశగా అడుగులు వేయడంలో ఎస్సీ ఎస్టీ బీసీలు విఫలమవుతూనే ఉన్నారు. "రాజకీయ వెనుకబాటుకు గల ప్రధాన కారణాలు ": ఆర్థిక అసమానతలు: రాజకీయాల్లో పోటీ చేయడానికి ప్రచారం చేయడానికి భారీగా ధనబలం అవసరమవుతోంది. అట్టడుగు వర్గాలకు చెందిన ఆర్థిక అసమర్థత వారిని రాజకీయంగా ఎదగకుండా అడ్డుకుంటుంది. కుల ఆధిపత్య ధోరణులు: చట్టసభలు పార్టీల నాయకత్వ స్థానాల్లో ఇప్పటికీ ఉన్నత సామాజిక వర్గాలదే పైచేయిగా ఉంటోంది. "ఆర్థిక బలంతోనే కాదు ఐకమత్యంతో కూడా రాజ్యాధికారం సాధించవచ్చు" అగ్రవర్గాల రాజకీయ పార్టీలు కూడా తమ మనుగడ కోసం ఎస్సీ ఎస్టీ బీసీ కుల సంఘాల మధ్య చిచ్చుపెట్టి ఎస్సీ ఎస్టీ బీసీ లీడర్ల ద్వారానే ఆ కుల సంఘాలను చీల్చుతున్నాయి. తద్వారా ఐకమత్యంగా ఉండవలసిన ఎస్సీ ఎస్టీ బీసీ కుల సంఘాలు

రాజకీయ పార్టీ అనుబంధ సంస్థలుగా మారిపోయాయి. కుల నాయకుల మధ్య విభేదాలు సృష్టిస్తున్నాయి. ఫలితంగా అగ్రకుల రాజకీయ చదరంగంలో ఎస్సీ ఎస్టీ బీసీలు పావులుగా మారిపోయారు. ఎస్సీ ఎస్టీ బీసీలు ఐక్యమత్యంగా ఉంటే అగ్రవర్ణ రాజకీయ పార్టీలకు మనుగడ ఉండదని అగ్రవర్ణ రాజకీయ నాయకులకు తెలుసు. కానీ నేటికీ ఈ విషయాన్ని




రాజకీయంగా గమనించలేకపోవడం ఎస్సీ ఎస్టీ బీసీల అజ్ఞానానికి చిహ్నంగా నిలిచింది. ఎస్సీ ఎస్టీ బీసీలు ఐక్య పోరాటం చేయనంత కాలం దేశంలో 90 శాతానికి పైబడి ఉన్న ప్రజలుగా ఓటర్లుగా తమ తాము చైతన్య పరుచుకొని తమ ఓట్లను తమ ఎస్సీ ఎస్టీ బీసీ నాయకులకు నాయకులకు పార్టీలకు వేయనంత కాలం వారి పార్టీ విభజించు పాలించానే సిద్ధాంతాలలో బానిసలుగా ఉండక తప్పదు ఈ అగ్రవర్ణ రాజకీయ బానిస సంఖ్యలను తెంపడానికి ఎవరో వస్తారు ఏదో చేస్తారని ఎదురు చూడకుండా ప్రతి ఒక్క ఎస్సీ ఎస్టీ బీసీ నాయకుడు పౌరుడు తనను తాను చైతన్య పరుచుకొని తన చుట్టూ ఉన్నవారిని చైతన్యపరచి అంబేద్కర్ మనకు అందించినటువంటి వజ్రాయుధం లాంటి ఓటు హక్కును ఆయుధంగా చేసుకొని అగ్రవర్ణ రాజ్యాన్ని కూల్చి ఎస్సీ ఎస్టీ బీసీల బహుజన రాజ్యాన్ని నిర్మించుకొని సమ సమాజాన్ని స్థాపించవచ్చునని నా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బిడ్డలకు నా యొక్క మనవి. ఎస్సీ ఎస్టీ బీసీల రాజ్యం రావాలంటే రాజకీయ చైతన్యం తప్పనిసరి మన వర్గాలలో ఉండాలి ఐక్యమత్యంతో రాజ్యాధికారం కోసం రాజకీయాలు ఉద్యమాలు చేయాలి.

**వ్యాస రచయిత: గట్టిగుండ్ల రాము గట్టిగుండ్ల రాము/ జర్నలిస్టు.**

# సరస్వతి అంత్య పుష్కరాలకు విద్యుత్ ఏర్పాట్లు పూర్తి

## --లక్షలాది భక్తులకు నిరంతరాయ విద్యుత్ సరఫరా లక్ష్యం: -- టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి.

జయశంకర్ ప్రజాదర్బర్ ప్రతినిధి మే 19. ఈ నెల 21వ తేదీ నుండి జూన్ 1వ తేదీ వరకు నిర్వహించనున్న సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా అన్ని విద్యుత్ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి తెలిపారు. పుష్కరాల సందర్భంగా లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మొత్తం 330 ఎనిమిది మీటర్ల స్తంభాలు, 152 తొమ్మిది మీటర్ల స్తంభాలు, 8 పదకొండు మీటర్ల స్తంభాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా సుమారు 5 కి.మీ. 11 కేవీ లైన్, 12 కి.మీ. ఎల్‌టీ లైన్ వేయడం పూర్తయినట్లు వెల్లడించారు. మొత్తం 18 ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా నిర్వహణ కోసం 16 కీలక ప్రాంతాలలో 12 రోజుల పాటు ం అసిస్టెంట్ ఇంజినీర్లు, 12 మంది సబ్ ఇంజినీర్లు, 13 మంది లైన్ ఇన్స్పెక్టర్లు, 9 మంది లైన్మెన్లు, 45 మంది అసిస్టెంట్ లైన్మెన్లు తదితర సిబ్బంది కలిపి మొత్తం 150 మంది విధులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు విఫలమైన సందర్భంలో వెంటనే మార్పిడి చేయడానికి అదనపు స్పేర్ ట్రాన్స్‌ఫార్మర్లను కూడా సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. దేవాలయం, టెంట్ సిటీ, వీఐపీ ఘాట్, మెయిన్ ఘాట్, హరిత హోటల్ తదితర కీలక ప్రాంతాలకు డబుల్ ఫీడింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఒక ఫీడర్‌లో అంతరాయం ఏర్పడినప్పటికీ మరో ఫీడర్ ద్వారా వెంటనే విద్యుత్ సరఫరా



అందించే విధంగా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. అలాగే బ్రేక్‌డౌన్ పరిస్థితుల్లో తక్షణ స్పందన కోసం కాళేశ్వరం, మహాదేవపూర్, 132 కేవీ కాటారం సబ్‌స్టేషన్ వద్ద ప్రత్యేక బ్రేక్‌డౌన్ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. పుష్కరాలకు వచ్చే లక్షలాది మంది భక్తులకు విద్యుత్ విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడం మా ప్రధాన లక్ష్యం" అని సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి పేర్కొన్నారు. --భక్తులకు విద్యుత్ భద్రతా సూచనలు. పుష్కర ఘాట్లు, రహదారులు, పూజా మండపాల సమీపంలో ఎర్ర-తెలుపు రంగుల హెచ్చరిక టేపులు మరియు సైన్‌బోర్డులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యుత్ తీగలకు దగ్గరగా వెళ్లకుండా భక్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యుత్ సంబంధిత అత్యవసర పరిస్థితుల్లో టోల్ ఫ్రీ నంబర్ 1912 ను సంప్రదించాలని సీఎండీ విజ్ఞప్తి చేశారు.

# పలిమెల మండల కేంద్రంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్‌ను ఏర్పాటు చేయాలి

## -మంచిర్యాల రీజినల్ మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించిన సర్పంచ్ జవ్వాజి పుష్పలత- తిరుపతి- బ్యాంకింగ్ సేవలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న మారుమూల ప్రాంత ప్రజలు

(పలిమెల మే 19ప్రజాదర్బార్) జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోనే అత్యంత మారుమూల ప్రాంతమైన పలిమెల మండల కేంద్రంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ శాఖను ఏర్పాటు చేసి, ఈ ప్రాంత ప్రజలకు బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి తీసుకురావాలని పలిమెల సర్పంచ్ జవ్వాజి పుష్పలత- తిరుపతి కోరారు. ఈ మేరకు మంచిర్యాల కేంద్రంగా ఉన్న తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజినల్ మేనేజర్ ను మర్యాదపూర్వకంగా కలిసి, మండల ప్రజల సమస్యలను వివరిస్తూ ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా జవ్వాజి తిరుపతి, మాట్లాడుతూ.. పలిమెల మండలం భౌగోళికంగా ఎంతో మారుమూల ప్రాంతంలో ఉందని, ఇక్కడ సరైన బ్యాంకింగ్ సౌకర్యాలు లేకపోవడం వల్ల స్థానిక ప్రజలు, రైతులు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించిన నగదు జమ అయినా, అత్యవసర ఆర్థిక లావాదేవీలు నిర్వహించాలన్నా మైళ్ల దూరం ప్రయాణించాల్సి వస్తోందని పేర్కొన్నారు. మండల కేంద్రంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్‌ను ఏర్పాటు చేస్తే, చిన్న వ్యాపారులకు, రైతులకు స్వయం సహాయక సంఘాల మహిళలకు



ఎంతో ఊరట లభిస్తుందని, అలాగే ఈ ప్రాంత ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందని వివరించారు. మారుమూల ప్రాంత ప్రజలకు సైతం బ్యాంకింగ్ సేవలను చేరువ చేయడమే లక్ష్యంగా పనిచేసే గ్రామీణ బ్యాంక్, పలిమెలపై ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.

# ఎస్ పి ఎఫ్ ఆధ్వర్యంలో ఆసుపత్రిలో పండ్లు పంపిణీ



నాగార్జునసాగర్ మే 19 (ప్రజాదర్బార్): నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్ 99 కార్యక్రమంలో భాగంగా నాగార్జునసాగర్ ఎస్ పి ఎఫ్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ పి ఎఫ్ నాగార్జునసాగర్ విభాగం అసిస్టెంట్ కమాండెంట్ బి రాజు మాట్లాడుతూ ఎస్ పి ఎఫ్ డైరెక్టర్ జనరల్ స్వాతి లక్రా,జోన్ డిఐజి మాధవరావు సూచనల మేరకు నాగార్జునసాగర్ లోని కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, మజ్జిగను పంపిణీ చేశామన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్ 99 కార్యక్రమంలో భాగంగా సాగర్ ఎస్ పి ఎఫ్ విభాగం రక్తదాన శిబిరాలు, స్వచ్ఛభారత్, 10కె రన్ లాంటి పలు కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకతను చాటుకుందాన్నారు. మంగళవారం నిర్వహించిన పండ్లు పంపిణీ కార్యక్రమంలో కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ హరికృష్ణ, జెన్కో ఎస్ పి ఎఫ్ ఆర్ ఐ ప్రతాప్ నాయుడు, నాగార్జునసాగర్ డ్యాం ఎస్ పి ఎఫ్ ఆర్ ఐ శ్రీనివాసరావు, జెన్కో మరియు సాగర్ డ్యాం ఎస్పీఎఫ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రవీంద్ర భారతిలో ప్రతిభా పురస్కారాలు

## మండల టాపర్ బాసని అన్వితకు సత్కారం




శాయంపేట ప్రజాదర్బార్ మే 19: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఐ ఫౌండేషన్ ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలకు చెందిన మండల టాపర్ బాసని అన్వితకు మెమొరాండం, జ్ఞాపిక, శాలువాతో సత్కారం అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పదో తరగతి పరీక్షల్లో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులను సన్మానించడం గర్వకారణమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎం. కోదండరామ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో సహజమైన ప్రతిభ, సమాజంతో కలిసిమెలిసి ఉండే గుణం, స్వయంగా చదువుకునే అలవాటు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి, గిన్నిస్ బుక్ అవార్డు గ్రహీత శాంతికృష్ణ, ఐ ఫౌండేషన్ అధ్యక్షులు రవీందర్, సామల వేణు, గంప వెంకటేశ్వర్లు, ప్రభాకర్, అమర్‌నాథ్, డాక్టర్ గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు హాజరయ్యారు.

# వలస గిరిజనేతరులు ఏజెన్సీ నుండి వెళ్ళిపోవాలి...

- ఆదివాసీల జోలికి వస్తే ఊరుకునేది లేదు...
- ఆదివాసీ పైన దాడి చేసిన వలస గిరిజనేతరుడి పైన క్రిమినల్ కేసులు పెట్టాలి..
- ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షుడు కొర్స నర్సింహా మూర్తి...
- ఎల్ టి ఆర్ చట్టాన్ని అమలు చేయాలి.. జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి





వెంకటాపురం(నూగూరు), మే 19(ప్రజాదర్బార్): తలండి రాంబాబు పైన జరిగిన దాడి యావత్తు ఆదివాసీ జాతి పైన జరిగిన దాడి గా ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహామూర్తి పేర్కొన్నారు. వెంకటాపురం గ్రామానికి చెందిన తలండి రాంబాబు అనే ఆదివాసీ ఇంట్లోకి పట్టపగలే వెళ్లి వలస గిరిజనేతరుడి అనుచరులు రాంబాబు పైన తన కూతుర్ల పైన ఆదివారం దాడి చేసినట్లు బాధితులు చెప్పినట్టు నర్సింహా మూర్తి తెలిపారు. ఆదివారం సెలవు రోజు అని భావించి పక్క పథకం ప్రకారం ఆదివాసీల పైన దౌర్జన్యం చేసి దాడి చేయడం హ్య?యమైన చర్య అన్నారు. ఆదివాసీ కుటుంబం పైన జరిగిన దాడిని ఖండిస్తూ ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో మంగళవారం మూడు వందల మంది తో ప్రధాన రహదారి పై ర్యాలీ నిర్వహించి రహదారి పై బైఠయించి . భారీ రాస్తారోకో నిర్వహించారు. రెండు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిపోయాయి.సీఐ ముత్యం రమేష్,ఎస్సై కొప్పుల తిరుపతిరావు అక్కడికి చేరుకొని నిరసన కారులకు సర్ది చెప్పే ప్రయత్నం చేసిన వినకపోవడం తో ఎమ్మార్వో వేణుగోపాల్, ఎంపీడీఓ జుమ్మి లాల్ వచ్చి సమస్య తెలుసుకొన్నారు. వలస గిరిజనేతరుడు కబ్జా చేసిన ప్రభుత్వ భూమిని రెవిన్యూ డిపార్ట్మెంట్ స్వాధీనం చేసుకోవాలని , ఎల్ టి ఆర్ కేసు నమోదు చేయాలని ఎమ్మార్వో ని కోరినారు. గ్రామపంచాయతీ అనుమతి లేకుండా నిర్వహిస్తున్న బట్టల షాప్ ని తక్షణమే సీజ్ చేయాలని, అనుమతులు లేని అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే మీరు ఏమి చేస్తున్నారని ఎంపీడీఓ జుమ్మి లాల్ ని నిలదీశారు. తలండి రాంబాబు పైన దాడి చేసిన వలస గిరిజనేతరుడి పైన ఎస్సి ఎస్టీ అట్రాసిటీ తో పాటు క్రిమినల్ కేసులు బనాయించాలని పోలీస్ వారిని కోరినారు. గిరిజనుడు అయిన తలండి రాంబాబు ఎటువంటి హాని కలిగించిన మరిన్ని కేసులు పెడతామని, ఇప్పటికే దాడికి పాల్పడ్డ వారి పైన కేసులు పెట్టినట్టు పోలీస్ వారు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వలస గిరిజనేతరుడు అయిన రాజమౌళి ఎటువంటి అనుమతులు లేని అక్రమ వ్యాపారాలను తక్షణమే సీజ్ చేయాలని పెద్ద ఎత్తున ఆదివాసీలు నినాదాలు చేశారు. మైదాన ప్రాంతం నుండి వలస వచ్చిన గిరిజనేతరులు ఈ ప్రాంతంలో అక్రమ వ్యాపారాలు చేసి ఆదివాసీలను దోచుకుంటున్నారని వారు అన్నారు. అక్రమ చొరబాటు దారుల ఆగడాలు రోజు రోజుకు మితి మీరుతున్నాయని అన్నారు. అధికార పార్టీ అండతో మదమెక్కి ఆదివాసీ కుటుంబం పైన దాడికి తెగపడ్డారని మండిపడ్డారు. 1970 తర్వాత ఏజెన్సీ కి వలస వచ్చిన గిరిజనేతరులను గుర్తించి తమ ప్రాంతాలకు ప్రభుత్వం పంపించాలని ప్రభుత్వాన్ని కోరినారు. వలస ఆదివాసీల వల్ల ఐదో షెడ్యూల్ ప్రమాదం లో పడినట్టు ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని జి ఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి ప్రభుత్వాన్ని కోరినారు. వలస గిరిజనేతరులు స్థానిక ఆదివాసీల పైన పెత్తనం చెలయిస్తున్నారని మండిపడ్డారు. వలస వాదులు ఏజెన్సీ వదిలి వెళ్లిపోవాలని అన్నారు. రాజకీయ పార్టీల అండతో వలసవాదులు రెచ్చిపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో ఏ ఎన్ జిల్లా నాయకులు కుంజ మహేష్, జి ఎస్పీ జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్, వాజేడు మండల అధ్యక్షులు మొడెం నాగరాజు, వాసం నారాయణ, ఇర్ప బాబు, శివ, మండల నాయకులు ఉపసర్పంచ్ కంతి శంకర్, పాయం కిరణ్, మహిళా నాయకులు ముర్రం రామలక్ష్మి, పద్మ, రెండు మండలాల ఆదివాసీలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ మరింత వేగవంతం చేయండి..

-కొనుగోలు నుంచి మిల్లులకు తరలింపు వరకు..
- అధికారులు యుద్ధ ప్రాతిపదికన ప్రక్రియ పూర్తి చేయాలి..
- కలెక్టర్ చిత్రా మిశ్రా




ప్రజాదర్బార్, కరీంనగర్ : కరీంనగర్ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు సేకరించి, మిల్లులకు వెంటనే తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తరలించిన ధాన్యం మిల్లుల్లో కూడా సత్వరమే అన్లోడింగ్ జరగాలని స్పష్టం చేశారు. మంగళవారం రాత్రి కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ధాన్యం కొనుగోళ్ల పురోగతిపై పౌరసరఫరాల అధికారులు, తహసీల్దార్లు, మిల్లర్లు, ట్రాన్స్‌పోర్ట్ ఆపరేటర్ల తో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి జాప్యం జరగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఇబ్బందులు ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవాలని, ధాన్యం నిల్వలు పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు మిల్లులకు తరలిం చాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు నుంచి మిల్లుల్లో అన్లోడింగ్ వరకు ప్రతి దశలో వేగం పెంచాలని, యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి ఆర్డిఓకే మహేశ్వర్ జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగా రావు పౌరసరఫరాల డిఎం రజనీకాంత్ సహకార అధికారి రామానుజ చార్యులు డిఆర్డిఓ గీత జిల్లాస్థాయి అధికారులు తహసిల్దార్లు మిల్లర్ల సంఘం నాయకులు ట్రాన్స్పోర్ట్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు..

# ఫౌండేషన్ ప్రతిభ పురస్కారం అందుకున్న లచ్చపేట మోడల్ స్కూల్ విద్యార్థిని 'స్ఫూర్తి'




దుబ్బాక, మే 19(ప్రజా దర్బార్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ (560/600) పైగా మార్కులు కనబరిచిన విద్యార్థులకు (ఐ పౌండేషన్ వ్యవస్థాపకులు రవీందర్ ) ఆధ్వర్యంలో ఐ పౌండేషన్ ప్రతిభ పురస్కారాలు -2026 సందర్భంగా మంగళవారం నాడు హైదరాబాద్ లోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేట మోడల్ స్కూల్లో చదివి ప్రతిభ సాధించిన నస్కాంటి స్ఫూర్తి విద్యార్థినికి, పలువురు విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందజేశారు. అలాగే విద్యార్థులకు దిశ నిర్దేశం చేసిన ప్రధానోపాధ్యాయులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ కోదండరాం,కిరణ్ కుమార్ రెడ్డి, పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు తీసిపోని విధంగా ప్రతిభ చాటడం అభినందనీయమని కొనియాడారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఐ ఫౌండేషన్ చేస్తున్న సేవలను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు,పాఠశాల సిబ్బంది మరియు ఐ ఫౌండేషన్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇండియా కెమిస్ట్స్ బంద్ ప్రభావం..
# నేడు మెడికల్ షాపులు మూసివేతకు అవకాశం



మేడ్చల్ జిల్లా,కలెక్టరేట్, మే19(ప్రజాదర్బార్): ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ (AIOCD) పిలుపునిచ్చిన "ఆల్ ఇండియా కెమిస్ట్స్ బంద్" కారణంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో మే 20న మెడికల్ షాపులు, ఫార్మసీలు మూసివేసే అవకాశం ఉందని ఔషధ నియంత్రణ పరిపాలన విభాగం (Drugs Control Administration - DCA) ప్రకటించింది. ఈ మేరకు మేడ్చల్ ఔషధ నియంత్రణ పరిపాలన విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి. లక్ష్మీ నారాయణ ప్రకటన విడుదల చేశారు.
ఆసుపత్రులలో పనిచేసే మెడికల్ షాపులు యథావిధిగా కొనసాగుతాయని, ఆసుపత్రులు మరియు అత్యవసర వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం ఉండదని అధికారులు స్పష్టం చేశారు. అయితే బయట ఉన్న రిటైల్ మెడికల్ షాపుల్లో మందుల లభ్యతకు అంతరాయం కలగవచ్చని తెలిపారు. ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని, అవసరమైన మందులను ముందుగానే తీసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో సమీప ఆసుపత్రులను సంప్రదించాలని, అలాగే ఔషధ నియంత్రణ పరిపాలన విభాగం టోల్ ఫ్రీ నంబర్ 1800-599-6969 లేదా అసిస్టెంట్ డైరెక్టర్ మేడ్చల్ కార్యాలయ నంబర్ 8333925834ను సంప్రదించాలని పేర్కొన్నారు. ప్రజల సహకారం అధికారులకు ఎంతో అవసరమని,భయాందోళనలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ బి. లక్ష్మీ నారాయణ కోరారు.

# జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మీడియా అక్రిడిటేషన్ కార్డులు అందజేత



కామారెడ్డి మే 19. ( ప్రజా దర్బార్ జిల్లా ప్రతినిధి ): జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు 2026--2028 సంవత్సరానికి సంబం ధించి మంజూరైన తొలి విడత మీడియా అక్రిడిటేషన్ కార్డులను జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ఛైర్మన్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్ విక్టర్ తో కలిసి జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు, జర్నలిస్టు మిత్రులకు కార్డులను అందించి నూతన అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సంబంధాల అధికారిణి, కన్వీనర్ బి.తిరుమల, మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు రజనీకాంత్, ఉక్కల్ కర్ రాజేందర్ నాథ్, సయ్యద్ కౌసర్ అలీ, పాత్రికేయ మిత్రులు హరీష్, శ్రీనివాస్, కలెక్టర్ గారిని శాలువాతో సన్మానించారు.

## జైనూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలి




## -పవర్‌గూడ సర్పంచ్

జైనూర్, ప్రజాదర్బార్ న్యూస్ మే 19: జైనూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని పవర్‌గూడ గ్రామ సర్పంచ్ తోడసం రాజేందర్ కోరారు. మంగళవారం ఆయన ఆసుపత్రిని సందర్శించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులు ఎంతో కీలకమని,ప్రతి రోగికి సమయానికి నాణ్యమైన వైద్యం అందేలా చర్యలు కొనసాగించాలని తెలిపారు.
అదేవిధంగా ఆసుపత్రిలో అందుబాటులో ఉండి ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న వైద్యాధికారి అశోక్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ప్రజల ఆరోగ్యం పై శ్రద్ధ చూపుతున్నందుకు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.


## సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వివోఏ లా నిలవధిక సమ్మె.



దండేపల్లిలో సమ్మె చేస్తున్న ఐకెపి సిబ్బంది.

దండేపల్లి, మే 19(ప్రజా దర్బార్) :
ఐకెపి వివోఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం దండేపల్లి మండల కేంద్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ నెలకు రూ. ఇరవై వేల గౌరవ వేతనం చెల్లించాలని, అర్హులైన వారికి పదోన్నతి కల్పించాలని, జీవో 58 సవరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షుడు కొప్పుల లింగన్న, అధ్యక్షుడు బద్రి సత్తన్న, కార్యదర్శి మంగ, ఉపాధ్యక్షులు ముత్యం శ్రీనివాస్, సలహాదారులు అనంతలక్ష్మి, భూలక్ష్మి పాల్గొన్నారు.

# అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య



బెజ్జంకి,మే 19(ప్రజాదర్బార్): అప్పుల బాధ తాళలేక తీవ్ర మానసిన వేదనకు గురై రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని చీలాపూర్ గ్రామంలో జరిగింది. పోలీసులు, మృతుడి భార్య గోంట్టి అంజవ్వ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చీలాపూర్ గ్రామానికి చెందిన గోంట్టి బాలయ్య (50) వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. మృతుడు బాలయ్యకు కూతురు,కుమారుడు ఉన్నాడు.మృతుడి తల్లి అనారోగ్యంతో చికిత్స పొందుతూ కొన్ని రోజుల క్రితం మరణించింది. చికిత్స కొరకు సుమారు 10 లక్షలు అప్పు అవడం జరిగింది. వేసవి కాలంలో పంట దిగుబడి తగ్గి అప్పులు అధికమవడంతో గత కొన్ని రోజుల నుండి అప్పుల భారంతో తీవ్ర మానసిక వేదనకు గురయ్యేవాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మంగళవారం ఉదయం 6 గంటల సమయంలో పొలం వద్దకు వెళ్తున్నానని తెలిపి తమ వ్యవసాయ పొలం సమీపంలో ఉన్న చెట్టుకు తాడుతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకొని పోలీసులకు సమాచారం అందించారు. మృతుడి భార్య గోంట్టె అంజవ్వ తెలిపిన వివరాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ ఓదయ్య తెలిపారు.

## పిసిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ




జన్నారం, మే 19 (ప్రజాదర్బార్): జన్నారం మండల కేంద్రంలో ప్రతి మంగళవారం నిర్వహించే వారసంతలో పిసిఆర్ (పూర్ణచంద్రరావు) ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న మజ్జిగ పంపిణీ కార్యక్రమం నేటితో ఏడో వారానికి చేరుకుంది. వారసంతకు వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రతి వారం మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ కుమార్ తెలిపారు. వేసవి కాలం ముగిసే వరకు ఈ సేవా కార్యక్రమాన్ని కొనసాగించి, వారసంతకు వచ్చే ప్రజలకు చల్లని మజ్జిగ అందిస్తామని ఆయన అన్నారు .

## ఐ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ప్రతిభా పురస్కారం ప్రధానోత్సవం.



దండేపల్లి, మే 19(ప్రజా దర్బార్) : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారిని ప్రోత్సహించడమే లక్ష్యంగా 'ఐ ఫౌండేషన్' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో పదవ తరగతిలో 560 కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. దండేపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన మండల టాపర్ గా నిలిచిన జస్వీత్, ప్రధానోపాధ్యాయుడు సంగర్స్ రాజేశ్వర్ రావుకు పురస్కారాలను శాసనమండలి సభ్యుడు కోదండరామ,భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి అందజేశారు.

# ఆరిన ప్రాణాలు.. నెరవేరని హామీలు.

**– న్యాయం కోసం రోడ్డెక్కిన 'విద్యుత్ ఘాత' బాధితుల కుటుంబాలు**

**– నాడు చెక్కులిచ్చి.. నేడు ముఖం చాటేసిన పెట్రోల్ బంక్ యాజమాన్యం**

**– నిర్మల్ – లక్సెట్టిపేట రహదారిపై ఉదయం నుండి బైఠాయించిన బంధువులు.**





దండేపల్లి ,మే 19(ప్రజా దర్బార్) : అది రెండు నెలల క్రితం జరిగిన ఒక ఘోర దుర్ఘటన ఉపాధి కోసం వెళ్లిన ఇద్దరు వ్యక్తులను విద్యుత్ రూపంలో మృత్యువు కబళించింది. కండ్లముందే సంపాదించే వ్యక్తులు పోవడంతో ఆ రెండు కుటుంబాలు రోడ్డున పడ్డాయి. నాడు తప్పు ఒప్పుకుని, పరిహారం ఇస్తామని నమ్మబలికిన పెట్రోల్ బంక్ యాజమాన్యం నేడు మాట తప్పడంతో ఆ గుండెలవిసే రోదనలు మళ్లీ రోడ్డెక్కాయి. తమకు జరగాల్సిన న్యాయం కోసం, ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలంటూ బాధిత కుటుంబాలు గ్రామస్థులతో కలిసి మంగళవారం ఉదయం నుండే లక్సెట్టిపేట – నిర్మల్ ప్రధాన రహదారిపై రాస్తారోకోకు దిగాయి.

–ఇదే ఏడాది మార్చి 9వ తేదీన దండేపల్లి మండలం మ్యాదరిపేట గ్రామంలోని స్థానిక పెట్రోల్ బంక్‌లో జరిగిన ఘోర విద్యుత్ ప్రమాదంలో మ్యాదరిపేట గ్రామానికి చెందిన చల్లా లక్ష్మీనారాయణ, వెల్గనూర్ గ్రామానికి చెందిన చందనగిరి నాగరాజులు అక్కడికక్కడే మృతి చెందారు. అప్పట్లో ఈ ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది.

– యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందంటూ నాడు ఆందోళనలు వ్యక్తమవడంతో, బంక్ యాజమాన్యం దిగివచ్చింది. మానవతా దృక్పథంతో ఇరు కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇచ్చింది. అందులో భాగంగా ఒక్కో కుటుంబానికి రూ. 27.5 లక్షల చొప్పున పరిహారం చెల్లిస్తామని ఒప్పందం చేసుకున్నారు.

– ఒప్పందం ప్రకారం నాడు ఒక్కో కుటుంబానికి తక్షణ సాయంగా రూ. 2.5 లక్షలు అందజేసిన యాజమాన్యం, మిగిలిన రూ. 25 లక్షల మొత్తానికి ఒప్పంద పత్రాలతో పాటు చెక్కులను కూడా రాసి ఇచ్చింది. అయితే, ప్రమాదం జరిగి నెలలు గడుస్తున్నా,

సదరు చెక్కులు క్లియర్ కాకపోవడం, యాజమాన్యం నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో మోసపోయామని గ్రహించిన బాధితులు దిక్కుతోచని స్థితిలోకి వెళ్ళిపోయారు. ఇటు ఇంటి పెద్దను కోల్పోయి, అటు చేతిలో పైసా లేక ఆ రెండు కుటుంబాలు పూట గడవడమే కష్టంగా మారి అల్లాడిపోతున్నాయి.

– మానవత్వం లేని హామీలు.. మనుషుల ప్రాణాల కంటే తక్కువా? నాడు శవాల దగ్గర కూర్చోబెట్టి సంతకాలు చేయించుకుని, ఈరోజు డబ్బులు అడిగితే ముఖం చాటేయడం ఎంతవరకు న్యాయం? చట్టం, న్యాయం, మానవత్వం ఏమయ్యాయి? అంటూ బాధిత మహిళలు రోడ్డుపై కూర్చుని కన్నీరుమున్నీరవుతున్న

తీరు అక్కడ ఉన్న ప్రతి ఒక్కరినీ కదిలించింది.?యాజమాన్యం చేస్తున్న తాత్సారానికి నిరసనగా మంగళవారం ఉదయం 10 గంటల నుండి మృతుల కుటుంబ సభ్యులు, బంధువులు, మరియు మ్యాదరిపేట, వెల్గనూర్ గ్రామస్థులు భారీ సంఖ్యలో నిర్మల్ – లక్సెట్టిపేట రహదారిపై బైఠాయించారు. దీంతో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయి రాకపోకలు పూర్తిగా స్తంభించాయి.

– బాధిత కుటుంబాలకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగే వరకు, బంక్ యాజమాన్యం వచ్చి సమాధానం చెప్పే వరకు కదిలేది లేదని భీష్మించుకు కూర్చున్నారు. సమాచారం అందుకున్న దండేపల్లి ఎస్సై తహసీనోద్దిన్ పోలీస్ సిబ్బంది తో సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపు చేసే ప్రయత్నం చేసినప్పటికీ వారు ససేమిరా అనడంతో మంచిర్యాల ఎసిపి ప్రకాశ్ కు సమాచారం ఇచ్చారు. ఎసిపి బాధిత కుటుంబాలతో మాట్లాడి నచ్చజెప్పి

ప్రయత్నం చేసిన వారు ససేమిరా అంటూ తమకు న్యాయం జరిగే వరకు ఆందోళన విరమించబోమని స్పష్టం చేశారు.ఎసిపి నచ్చజెప్పడంతో రోడ్డు పై నుండి లెచిన ఆందోళన కారులు బంక్ వద్ద ఆందోళన కొనసాగిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జన్నారం, లక్సెట్టిపేట ఎస్సైలు ఉదయ్ కిరణ్, గోపతి సురేష్ లు బందోబస్తు చేపట్టారు.

# డిజిటల్ విద్యా దిశగా ప్రభుత్వ పాఠశాలలు



**– జిల్లా కలెక్టర్ కె.హరిత**

ఆసిఫాబాద్ :(ప్రజాదర్బార్)మే 19, 2026: ప్రభుత్వం విద్యారంగ బలోపేతం దిశగా ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ విద్యా బోధనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ తో కలిసి డిజిటల్ బోధనపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు డిజిటల్ తరగతుల ద్వారా నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విద్య ప్లస్ ప్రాజెక్టు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను పట్టిచటలైజ చేసి ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా విద్యా బోధన అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ విధానం ద్వారా స్మార్ట్ మూల్యాంకనాలు, ఉపాధ్యాయులకు సహాయక వ్యవస్థలు, తరగతి గదులపై పర్యవేక్షణ, డిజిటల్ లెర్నింగ్ వర్క్ ఫ్లో అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. అనంతరం సమగ్ర ప్రాజెక్టుపై సమీక్షించారు.

# పాత పద్ధతిలోనే అర్హులైన జర్నలిస్టులందరికీ

**– అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి**

**– పత్రికలకు జిల్లాకు 4 అక్రిడేషన్ కార్డులు ఇస్తామంటే తిరస్కరించిన కమిటీ....**

**– ఎం ప్యానల్ లో ఉండి దరఖాస్తు చేసుకున్న ప్రతి జర్నలిస్టు కు కార్డులు ఇవ్వాలని అక్రిడేషన్ కమిటీ తీర్మానం...**



భద్రాద్రి కొత్తగూడెం మే 19 ప్రజా దర్బార్: ప్రభుత్వ కొత్త జీవో 252 నిబంధనలు పాత్రికేయులకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయని భద్రాద్రి జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు కలెక్టర్ ముందు అభ్యంతరం వ్యక్తం చేశారు.మంగళ వారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కమిటీ సభ్యుల సమావేశం మంగళవారం నిర్వహించారు. పెద్ద పత్రికల విషయంలో నిబంధన ప్రకారం అక్రిడేషన్ కమిటీ సభ్యులతో పాటు నాలుగు కార్డులు అందిస్తా మని డి పి ఆర్ ఓ ప్రస్తావన తీసుకురాగా జిల్లా కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా తిరస్కరించారు.

కమిటీ సభ్యులకు ప్రస్తుతం అక్రిడేషన్ కార్డులు అవసరం లేదని జిల్లాలోని అన్ని మండలాల వారీగా వివిధ పత్రికలలో దరఖాస్తు చేసుకున్న మండలాల రిపోర్టర్లకు అక్రిడేషన్ కార్డులు ఇచ్చినప్పుడు మా కమిటీ సభ్యులను కూడా తీసుకుంటామని కమిటీ సభ్యులు కలెక్టర్ ముందు స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రభుత్వం నిబంధన ప్రకారం పెద్ద పత్రికలు తొలుత నాలుగు కార్డులను మంజూరు చేస్తున్నామని తెలిపారు. తమ జిల్లా వ్యాప్తంగా మండలాలలో చిన్నప్పుడే ఆ నాలుగు కార్డులు కూడా తీసుకోవడం జరుగుతుందని కమిటీ సభ్యులు కలెక్టర్ ముందు స్పష్టం చేశారు.ఎం ప్యానల్ ఉన్న ప్రతి పత్రికకు ఎలక్ట్రానిక్,కేబుల్ ఛానెల్ లకు సైతం కార్డులు ఇవ్వాలని కమిటీ సభ్యులు పట్టుబట్టారు.కమిటీ సభ్యుల నిర్ణయాలకు స్పందించిన కలెక్టర్ జిల్లాలో ఏ రిపోర్టర్ కు అన్యాయం జరగకుండా చూస్తామని మీకు సంబంధించిన డిమాండ్లు ఏమైనా ఉంటే దరఖాస్తు సమర్పించాలని సూచించారు. పెద్దపత్రికలకు జిల్లా కేంద్రంలో కార్పొరేషన్, భద్రాచలం టెంపుల్ ఏరియా, నియోజకవర్గాల తోపాటు ఎలక్ట్రానిక్ మీడియా కు జిల్లాలో 9 కార్డులు,కేబుల్ చానళ్లకు కూడా జిల్లా అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేసి కలెక్టర్ కు అందించారు. తీర్మానం చేసిన కాపీని కలెక్టర్ తీసుకుని ఐ ఎండ్ పి ఆర్ కమిషనర్ తో మాట్లాడి జిల్లాలోని జర్నలిస్టులు అందరికీ న్యాయం చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో డిపిఆర్ఓ అజ్గర్ హుస్సేన్, కమిటీ సభ్యులు కల్లోజీ శ్రీనివాస్, బి వి. రమణారెడ్డి, వట్టి కొండ రవి, ఎం ఏ. వాహెద్, జి. వెంకటేశ్వర్లు, మొబగాపు ఆనంద్, మాటేటి మధు, ఎండి. యాకుబ్ పాషా, నాగ చంద్ర, ప్రశాంత్, ఆర్టీసీ అధికారి వైఎన్ రావు, పిల్లి రాజేష్, ఫణికుమార్, మోక్షిత్, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధికి అన్ని విధాలా కృషిని అందించాలి

**– జిల్లా కలెక్టర్ కె.హరిత**




ఆసిఫాబాద్ (ప్రజాదర్బార్) మే 19, 2026: జిల్లా అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ తో కలిసి ప్రభుత్వ శాఖల ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 12వ తేదీన విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో అన్ని యాజమాన్యాల పరిధిలోని పాఠశాలలు, ఆశ్రమ, గురుకుల పాఠశాలలలో మౌలిక వసతుల కల్పన పూర్తి చేయాలని తెలిపారు. త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, బాలికలకు ప్రత్యేక మూత్రశాలల నిర్మాణ పనులు పూర్తిచేయాలని, పాఠశాలలు ప్రారంభం రోజునే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాలు ప్రారంభం అయ్యేలోపు ఇంజనీరింగ్ శాఖల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, భవనాల నిర్మాణాలు, వంతెనల పనులు, ఇతర మరమ్మత్తులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రతి మారుమూల గ్రామాలకు త్రాగునీరు అందించాలని, పైప్ లైన్ల మరమ్మత్తులు పూర్తిచేసి ప్రతిరోజు నీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ పనులు, సమస్యలపై వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించి దరఖాస్తుదారులకు భరోసా కల్పించాలని తెలిపారు. ప్రస్తుతం యాసంగి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని, అధికారులు ప్రతిరోజూ తమ పరిధిలోని కొనుగోలు కేంద్రాలను సందర్శించి ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా పర్యవేక్షించాలని తెలిపారు. శాఖల వారీగా అభివృద్ధి పనుల పురోగతి, ఇతర కార్యక్రమాల వివరాల నివేదికను అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పారదర్శకంగానే ఖాళీల భర్తీ

**– జిల్లా కలెక్టర్ కె. హరిత**



ఆసిఫాబాద్ : (ప్రజాదర్బార్)మే 19, 2026: జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సఖి కేంద్రంలో ఖాళీలను పొరుగు సేవల ప్రాతిపదికన భర్తీ చేసేందుకు ఇంటర్వ్యూలు పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో నిర్వహించిన ఇంటర్వ్యూ లకు కమిటీ సభ్యులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని సఖి కేంద్రంలో పొరుగు సేవల ప్రాతిపరికణ పని చేసేందుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూ నిర్వహించి ప్రతిభ ఆధారంగా భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు. 1 సెంటర్ అడ్మినిస్ట్రేటర్ పోస్టుకు 8 దరఖాస్తులు రాగా 8 మంది, 1 న్యాయ సలహాదారు పోస్టుకు 4 దరఖాస్తులు రాగా 4 మంది, 1 కేస్ వర్కర్ పోస్టుకు 6 దరఖాస్తులు రాగా 6 మంది, 1 ఐ.టి. అసిస్టెంట్– అకౌంటెంట్ పోస్ట్ కు 6 దరఖాస్తులు రాగా 6 మంది, 1 మల్టీపర్పస్ వర్కర్ పోస్టుకు 47 దరఖాస్తులు రాగా 32 మంది హాజరయ్యారని తెలిపారు. అభ్యర్థులలో అర్హత గల వారిని ప్రతిభ ఆధారంగా ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి స్వరూపారాణి, కమిటీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాలకు తాగునీటి భరోసా

**–బావుల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి : కుడిమెత విశ్వనాథ్ రావు**



జైనూర్, ప్రజాదర్బార్ న్యూస్ మే 19 : మారుమూల గిరిజన గ్రామాల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చేపడుతున్న తాగునీటి బావుల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జైనూర్ మార్కెట్ కమిటి చైర్మన్ కుడిమేత విశ్వనాథ్ రావు అధికారులను ఆదేశించారు. మంగళవారం సిర్పూర్ (యు) మండలంలోని పాముల వాడ,ఖాతిగూడ గ్రామాలతో పాటు మండల కేంద్రంలో కొనసాగుతున్న బావుల తవ్వకం పనులను ఆయన పరిశీలించారు. పనుల పురోగతిని అడిగి తెలుసుకుని నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ప్రజలకు త్వరితగతిన తాగునీరు అందించేందుకు పక్షం రోజుల్లో పనులు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.వేసవి కాలంలో గిరిజన గ్రామాల్లో తాగునీటి సమస్యలు అధికంగా ఉంటాయని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం చేపడుతున్న పనులను సమయానికి పూర్తి చేయడం అత్యంత అవసరమని అన్నారు. అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో పనిచేసి పనుల్లో నిర్లక్ష్యం లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆత్రం ఓం ప్రకాష్, ఏఈ ఇందల్, నాయకులు షేక్ అబ్దుల్ ముఖీద్,హైదర్, తదితరులు పాల్గొన్నారు.

# పంట వ్యర్థాలు తగలబెట్టద్దు

**– రైతులు అవగాహన పెంచుకోవాలి**

**– ప్రమాదాలకు కారణమవుతున్న వారి పై కఠిన చర్యలు**

**– ఎస్ ఐ తాజుద్దీన్.**



గోవిందరావుపేట, మే19( ప్రజాదర్బార్): పంట పొలాల్లో వరి కోత పూర్తయిన అనంతరం మిగిలిపోయిన వరి గడ్డిని తగలబెట్టడం తో అనేక నష్టాలు సంభవిస్తాయినీ పస్రా ఎస్సై తాజుద్దీన్ ఉన్నారు. మండలశీలో మంగళవారం పలువురి రైతుల పంట పొలాలను సందర్శించారు. రైతుల తో మాట్లాడుతూ పంట పొలంలో వరి గడ్డి తగల పెట్టడం తో జరిగే ప్రమాదాలు రైతుల కు వివరించి.అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల గ్రామీణ ప్రాంతాల్లో అధికంగా కనిపిస్తున్నది. అన్నారు.అయితే ఈ చర్య వల్ల పర్యావరణానికి, భూమి సారానికి, ప్రజల ఆరోగ్యానికి తీవ్ర నష్టం జరుగుతోందని వ్యవసాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు. అని తెలిపారు.వరి గడ్డిని కాల్చివేయడం వల్ల భూమిలో ఉండే సహజ సేంద్రియ పదార్థాలు, సూక్ష్మజీవులు నశించి నేల సారం తగ్గిపోతుంది. దీంతో తదుపరి పంటల దిగుబడిపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు. అదేవిధంగా పొలాల్లో ఉండే పురుగులకు మేలు చేసే జీవులు కూడా అగ్నికి ఆహుతి అవుతాయి. గడ్డి తగలబెట్టడం వల్ల భారీగా పొగ వ్యాపించి వాయు కాలుష్యం పెరుగుతుంది. ఈ పొగ కారణంగా శ్వాసకోశ సమస్యలు, కంటి మండుట, అలర్జీ వంటి ఆరోగ్య సమస్యలు ప్రజల్లో పెరుగుతున్నాయని వైద్యులు పేర్కొంటు న్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. అలాగే అగ్ని అదుపు తప్పి సమీపంలోని ఇతర పంట పొలాలు, చెట్లు, విద్యుత్ తీగలు దగ్ధమయ్యే ప్రమాదం కూడా ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. కొన్నిసార్లు రోడ్లపై పొగ కమ్ముకోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశమూ ఉంటుంది.వరి గడ్డిని కాల్చివేయకుండా పశువుల మేతగా, సేంద్రియ ఎరువుల తయారీలో, బయో కంపోస్ట్ కోసం వినియోగించుకోవాలని వ్యవసాయ శాఖ సూచిస్తోంది. అని ప్రతి రైతు అధికారుల సూచనలు సలహాలు తీసుకుని పాటించాలి అన్నారు. రైతులు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు.

ప్రమాదాలకు కారణమవుతున్న వారి పై కఠిన చర్యలు:

ప్రమాదాలకు కారణమవుతున్న వారి పై చర్యలు తీసుకోవడం జరుగు తుందినీహెచ్చరించారు.ప్రమాదాలనివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయా లనితెలిపారు. ఈ కార్యక్రమంలోపోలీస్ సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ జోగు రాములు మరణం తీరని లోటు

**–ఐజేయు రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్**



వనపర్తి మే 19 ( ప్రజా దర్బార్ ): వనపర్తి జిల్లాలోని గోపాల్ పేట మండలంలో వెలుగు దినపత్రిక జర్నలిస్టుగా ప్రజా సమస్యల కోసం నిరంతరం పరితపిస్తూ పనిచేస్తున్న జోగు రాములు అకాల మరణం జర్నలిస్ట్ లోకానికి తీరని లోటని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ టియుడబ్ల్యూజే ,(ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వెలుగు దినపత్రిక జర్నలిస్ట్ మరణంతెలిసిన వెంటనే రాష్ట్ర కార్యదర్శి వెంట తెలంగాణ టియుడబ్ల్యూజే (ఐజేయు) నాయకులు వనపర్తి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాధవ రావు, రాజు,రాష్ట్ర హౌసింగ్ సైట్స్ మెంబర్ శ్రీనివాసరావు ఈశ్వర్, తదితరులు మరణించిన జర్నలిస్టు జోగు రాములు కుటుంబాన్ని పరామర్శించి జర్నలిస్టు సంఘం తరఫున రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ తో చర్చించితగిన న్యాయం చేసి ఆర్థికంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని వనపర్తి, నాగర్ కర్నూల్, గద్వాల, నారాయణపేట, మహబూబ్ నగర్ జిల్లాలో జర్నలిస్టులు వృత్తిపరంగా అనేక ఒత్తిళ్లకు గురవుతూ ఉండే పోటు మరణాలు, డయాబెటిస్, రోడ్డు ప్రమాదాలతో మరణిస్తున్న సంఘటనలు జీర్ణించుకోలేక పోతున్నామని వెంటనే వృత్తిలో కొనసాగుతూ కారణాలతో మరణిస్తున్న జర్నలిస్టులను తెలంగాణలో అతిపెద్ద జర్నలి (ఐజేయు )జర్నలిస్టు సంఘం ఆదుకుంటుందని రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ తెలిపారు. ఇప్పటికే అనేక జర్నలిస్టు కుటుంబాలను తెలంగాణ టియుడబ్ల్యూజే (ఐజేయు)యూనియన్ తరఫున అన్ని విధాలసహాయ సహకారాలు అందిస్తూ ఆదుకున్న సంగతి గుర్తు చేశారు. జర్నలిస్టులు ఆత్మ ధైర్యం కోల్పోకుండా వృత్తి ధర్మాన్ని ఆత్మస్థైర్యంతో ముందుకు నడపాలనిఎవరు కూడా భయపడ వద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. అనేక సమస్యలు ఉన్నప్పటికీ ఆరోగ్యప రంగా విద్యాపరంగా వైద్య పరంగా అన్ని రంగాల్లో (ఐజేయు )జర్నలిస్టు సంఘం ఆదుకుంటుందని ఆ విషయం ప్రతి ఒక్క జర్నలిస్టు గుర్తు పెట్టుకోవాలని సూచించారు.మృతి చెందిన జోగు రాములు కుటుంబాన్ని పరామర్శించారు.

# నంది అవార్డు గ్రహీతకు సన్మానం.

దండేపల్లి, మే 19(ప్రజా దర్బార్) : దండేపల్లి మండలం లక్ష్మీకాంతపూర్ గ్రామానికి చెందిన రాగిశెట్టి భీమయ్య ఇటీవల సాహితీ కళా రంగంలో జాతీయ స్థాయిలో నంది అవార్డు స్వీకరించిన సందర్భంగా మంగళవారం గ్రామస్తులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 30 ఏళ్లుగా పిల్లలకు సాహితీ రంగంలో సేవలు అందిస్తూ బుర్రకథ, ఒగ్గు కథ, లెజిమ్స్, ఏకపాత్రాభినయం, పిల్లలు,యువతకు శిక్షణ ఇస్తూ ప్రజల్లో కళా చైతన్యాన్ని ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు. ప్రాచీన కళలు చిరుతల రామాయణం, యక్షగానం, హరికథకు జీవం పోస్తున్నారని వివరించారు. అనంతరం శాలువాలు జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మానస, నాయకులు బాదినేని నారాయణ, చక్రపాణి, కాశెట్టి శంకరయ్య,జాబు తిరుపతి, గాజుల లవన్, లక్ష్మణ్ పాల్గొన్నారు.



# సుందరయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి

### ---సిపిఎం నాయకులు

జన్నారం, మే 19 (ప్రజాదర్బార్): కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతిని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో జన్నారం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి కొండగుర్ల లింగన్న మాట్లాడుతూ సుందరయ్య నిరాడంబర జీవితం, త్యాగం, నిస్వార్థ సేవలకు ప్రతీకగా నిలిచారని కొనియాడారు. దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమ విస్తరణకు ఆయన విశేష కృషి చేశారని తెలిపారు. నేటి రాజకీయ పరిస్థితుల్లో సుందరయ్యలాంటి నాయకుల అవసరం మరింత పెరిగిందన్నారు. యువత సమాజ సమస్యలపై ప్రశ్నించే ధైర్యం కలిగి, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని అన్నారు . పార్టీ నాయకుడు పోతు విజయశంకర్ మాట్లాడుతూ సుందరయ్య భూస్వామ్య కుటుంబంలో జన్మించినప్పటికీ సామాజిక చైతన్యంతో



కమ్యూనిస్టు ఉద్యమానికి జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కూకటి కారు బుచ్చయ్య, అంబటి లక్ష్మణ్, మగ్గిడి జయ, గుడ్ల రాజన్న, ఎస్కే అబ్దుల్లా, వి చంద్రమౌళి, కోరుట్ల శంకర్, డి దుర్గయ్య, సువర్ణ, లచ్చవ్వ, అన్నారపు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# పంట మార్పిడి,భూసార పరిరక్షణపై రైతులకు అవగాహన

### –సేంద్రియ సాగుతోనే అధిక దిగుబడులు: వ్యవసాయ శాస్త్రవేత్తలు

జైనూర్, ప్రజాదర్బార్ న్యూస్ మే 19: రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ పద్ధతుల ద్వారా పంటలు సాగు చేయాలని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటి శాస్త్రవేత్తలు డా.గౌరీశంకర్,డా.శివలక్ష్మి రైతులకు సూచించారు. రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా మంగళవారం జైనూర్ మండలంలోని దుబ్బగూడ గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంట మార్పిడి విధానాన్ని పాటించడం ద్వారా భూసారాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. తక్కువ యూరియా వినియోగం ద్వారా సాగు ఖర్చులను తగ్గించవచ్చని, అధికంగా రసాయన ఎరువులు వినియోగించడం వల్ల భూమి సారవంతత తగ్గడంతో పాటు చీడపీడల



సమస్యలు పెరిగే అవకాశముందని వివరించారు. సేంద్రియ సాగు పద్ధతులు,పంటల సంరక్షణ, నీటి వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆధునిక సాగు మెళకువలపై రైతులకు అవగాహన కల్పించారు. అలాగే యూరియా వినియోగంలో సమతుల్యత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మడవి కౌసల్యబాయి,టి. వినోద్,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# నేడు దేశవ్యాప్తంగా మెడికల్ షాపుల బంద్ కు పిలుపు

### –ఆన్‌లైన్ మందుల విక్రయాలు నిలిపివేయాలని కెమిస్టుల డిమాండ్
### –బందుకు జైనూర్ మెడికల్ అసోసియేషన్ మద్దతు
### –జైనూర్ ఎమ్మార్వో,ఎస్పైకి వినతిపత్రం

జైనూర్, ప్రజాదర్బార్ న్యూస్, మే 19: ఆన్‌లైన్ ద్వారా జరుగుతున్న మందుల విక్రయాలను పూర్తిగా నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న నిర్వహించనున్న దేశవ్యాప్త కెమిస్టుల సమ్మెకు జైనూర్ మెడికల్ అసోసియేషన్ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మంగళవారం జైనూర్ ఎమ్మార్వో బీర్షావ్,ఎస్పై రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ (ఏఐఓసిడి) పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా మెడికల్ షాపులు బంద్ పాటించనున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. ఆన్‌లైన్‌లో భారీ డిస్కౌంట్‌లతో మందుల విక్రయాలు జరగడం వల్ల చిన్న మెడికల్ షాపులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వేలాది కుటుంబాలు మెడికల్ వ్యాపారంపై ఆధారపడి జీవిస్తున్నాయని,ఆన్‌లైన్ విక్రయాల కారణంగా వారి జీవనోపాధి ప్రమాదంలో పడిందన్నారు. అదేవిధంగా నకిలీ మందుల విక్రయాలను అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన జిఎస్ఆర్ 817,జిఎస్ఆర్ 220 నోటిఫికేషన్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా మెడికల్ రంగాన్ని పరిరక్షించడం అత్యవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జైనూర్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్, ఉపాధ్యక్షుడు హుస్సేన్, సంఘం సభ్యులు సాబిల్, ప్రకాష్,నాందేవ్,అశోక్, ముషారఫ్,తదితరులు పాల్గొన్నారు.





# పెట్రో ధర పెరిగితే నిరసన మందు ధర పెరిగితే మౌనం...?

### - ఎందుకో ఈ తారతమ్యం...
### - మందుబాబుల అంతరంగంలో అనేక ప్రశ్నలు...

నెక్కొండ ప్రజాదర్బార్ మే19 : పెట్రోల్ ధరలు పెరిగితే రోడ్లెక్కి నిరసనలు, ధర్నాలు, బైక్ ర్యాలీలు చేసే సంఘాలు మద్యం ధరలు పెరిగితే మాత్రం ఎందుకో నోరు మెదపడం లేదన్న చర్చ సామాన్య ప్రజలతో పాటు మందుబాబుల అంతరాత్మలో వినిపిస్తోంది. పెట్రోల్ ధరల పెంపుతో మధ్యతరగతి, పేదలపై భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేసే నాయకులు..... అదే పేద, మధ్యతరగతి ప్రజలే అధికంగా వినియోగించే మద్యం ధరలు పెరిగినప్పుడు మాత్రం మౌనం పాటించడం హాస్యాస్పదంగా మారిందని పలువురు వ్యంగ్యంగా వ్యాఖ్యానిస్తున్నారు. “తెలంగాణ ప్రజలు సుక్క, ముక్క లేకుండా ఉండలేరు” అని ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలోనే వ్యాఖ్యానించిన సంగతి అందరికీ తెలిసిందే. అలాంటి “చుక్క” ధరలు రోజురోజుకీ పెరుగుతున్నా... ఆందోళన కారులకు మాత్రం అది కనిపించడం లేదని మందుబాబులు సెటైర్లు వేస్తున్నారు. ఒకవైపు పెట్రోల్ ధరలపై ప్రభుత్వాలను ప్రశ్నించే సంఘాలు... మరోవైపు బార్ షాపుల ముందు నిశ్శబ్ద దీక్షలో ఉన్నారా..? అనే చమత్కార వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. “పెట్రోల్ ధర




పెరిగితే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుంది... కానీ క్వార్టర్ రేటు పెరిగితే అది వ్యక్తిగత సమస్యా.నా?” అంటూ నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. ఇక మందుబాబుల ఆవేదన కూడా తక్కువేమీ కాదు. “పెట్రోల్ కొట్టించేది బైక్‌కి... కానీ మందు కొట్టించేది మనసుకి” అంటూ తమదైన శైలిలో చురకలు అంటిస్తున్నారు. ధరలు పెరిగినా ఆందోళనలు లేకపోవడం వెనుక అసలు కారణం ఏమిటో చెప్పాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# వెంకటేశ్వర్ రెడ్డి ని ఘనంగా సన్మానించిన నాయకులు



వనపర్తి జిల్లా ప్రతినిధి మే19 ( ప్రజా దర్బర్): వనపర్తి జిల్లాలో నూతన వ్యవసాయ మార్కెట్ యార్డులు ఖిల్లా ఘణపురం, పెద్దమందడి గోపాల్పేట ఉమ్మడి మండల అన్నదాతల వ్యవసాయ మార్కెట్ యార్డుల సమస్యలు తొలగించేందుకు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి కీ ప్రత్యేక కృషి సారించిన నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి కి వారు కృతజ్ఞతలు తెలుపుతూ నూతనంగా ఘణపూర్, పెద్దమందడి పాలకవర్గంలో ఉపాధ్యక్షులుగా పదవి బాధ్యతలను చేపట్టిన కొత్త కాపు వెంకటేశ్వర్ రెడ్డికి వనపర్తి వ్యవసాయ మార్కెట్ ఉపాధ్యక్షులు కే రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, మోజెర్ల గ్రామ సర్పంచ్ కే చంద్రశేఖర్ వెంకటేశ్వర రెడ్డి గారికి హార్దిక శుభాకాంక్షలు తెలుపుతూ వారిని పూలమాలలు శాలువతో సత్కరించారు. వ్యవసాయం పనిపై మక్కువ ఉండే వ్యక్తి అవకాశం లభించినందుకు రైతన్నల తరఫున ధన్యవాదాలు తెలిపారు

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

### – జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

దండేపల్లి,మే 19 (ప్రజా దర్బార్) : వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. దండేపల్లి మండలం కన్నేపల్లిలో గల రైస్ మిల్లును తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ లతో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు, నిల్వ, తరలింపు ప్రక్రియలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు, తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు అందుబాటులో ఉంచాలని నిర్వాహకులకు సూచించారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని, కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని తెలిపారు. రైస్ మిల్లుల నిర్వాహకులు కొనుగోలు కేంద్రాలనుండి వచ్చిన ధాన్యాన్ని వేగంగా దిగుమతి చేసుకోవాలని, ఇందుకు అవసరమైన హమాలీల సంఖ్యను



పెంపొందించుకోవాలని తెలిపారు. రైస్ మిల్లర్లు తమకు కేటాయించిన నిర్దేశిత లక్ష్యాలను పూర్తిస్థాయిలో త్వరగా సాధించే విధంగా అధికారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. లారీల యజమానులు ధాన్యం తరలింపులో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. గోదాములకు తరలించిన ధాన్యాన్ని నిబంధనల ప్రకారం నిల్వ చేయాలని,తదుపరి ఆదేశాల ప్రకారం తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

# తెలంగాణ రక్షణ సేన పార్టీలోకి చేరికలు..

సదాశివనగర్, మే 19 (ప్రజాదర్బార్ ప్రతినిధి): సదాశివనగర్ మండలంలోని కుప్రియాల్ గ్రామంలో మంగళవారం తెలంగాణ రక్షణ సేన పార్టీ పార్టీ మండల అధ్యక్షుడు కలాలి సాయగౌడ్ ఆధ్వర్యంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు చెందిన పలువురు నాయకులు పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరినట్లు తెలిపారు. పార్టీ లో చేరినవారు కుప్రియాల్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చాకలి లింగంతో పాటు జంగం గారి సాయిలు, లక్ష్మణ్, మోతే బాలయ్య, పిట్ల గణేష్, చేవ్వ గంగయ్య, సన్నే శివకుమార్, వడ్డే ఎల్లయ్య, జంగం గారి నరసింహులు, చేవ్వ సంజీవులు, కమిలి రాములు తదితరులకు పార్టీ కండువాలు కప్పి ఘనంగా స్వాగతం పలికారు. రానున్న రోజుల్లో తెలంగాణ రక్షణ సేన పార్టీని గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేయాలని అన్నారు.



# లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం..

### - నిబంధనలు ఉల్లంఘించే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు
### - జిల్లా కలెక్టర్ చైర్మన్ చిత్రా మిశ్రా..
### - పీసీపీఎన్‌డీటీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి
### - జిల్లా ప్రధాన న్యాయమూర్తి శివకుమార్.

ప్రజాదర్బార్, కరీంనగర్ : గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని, నిబంధనలు ఉల్లంఘించే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ సమావేశం చైర్మన్, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. గర్భస్థ పూర్వ లింగ నిర్ధారణ నిషేధ చట్టం (పీసీపీఎన్‌డీటీ) అమలుపై సమీక్ష చేపట్టారు. ఈ సమావేశానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శివకుమార్, డీసీపీ వెంకటరమణ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ, వైద్యాధికారులు, ఎన్జీవో ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్లపై కఠినంగా వ్యవహరించాలని సూచించా రు. నిబంధనలు ఉల్లంఘించే కేంద్రాలు, ఆస్పత్రులపై అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వైద్య బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ, అవసరమైతే పోలీసు శాఖ సహకారంతో పర్యవేక్షణ మరింత బలోపేతం చేయాలని సూచించారు. పీసీపీఎన్‌డీటీ చట్టం ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరమనీ,, జిల్లాలో చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజలందరికీ



ఈ చట్టంపై అవగాహన కల్పించాలని సూచించారు. అధికారులు సంయుక్తంగా స్కానింగ్ సెంటర్లలో తరచూ తనిఖీలు నిర్వహించాలని నిబంధనలు పాటించని కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వైద్య ఆరోగ్యశాఖ, పోలీస్ శాఖ, మహిళా సంక్షేమ శాఖ, స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో లింగ నిర్ధారణ పరీక్షలు ఎక్కడా జరగకుండా పర్యవేక్షణ, తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి శివకుమార్ మాట్లాడుతూ భ్రూణ హత్యలను పూర్తిగా నివారించడంతో పాటు ఆడపిల్లల పట్ల వివక్షను తగ్గించి, మహిళల హక్కులను పరిరక్షించే దిశగా సమాజంలో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. పీసీపీఎన్‌డీటీ చట్టాన్ని సమర్థవంతంగా అధికారులు అమలు చేయాలని సూచించారు. ఈ చట్టాన్ని ఉల్లంఘించిన వారికి మూడు నుంచి ఐదు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ. 10 వేల నుంచి రూ. 50 వేల వరకు జరిమానా విధించే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీ వెంకటరమణ, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, పీసీపీఎన్‌డీటీ ప్రోగ్రాం ఆఫీసర్ సనా, ప్రకృతి, ప్రశాంతి, భువన, ఎన్జీవో ప్రతినిధులు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై మండల సమాఖ్యకు శిక్షణ.

సదాశివనగర్, మే 19 (ప్రజాదర్బార్ ప్రతినిధి):సదాశివనగర్ మండల సమాఖ్య ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మంగళవారం రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ డీఆర్‌డీఓ విజయలక్ష్మి, డీపీఎం ఐబి శ్రీనివాస్ హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలు విధానంపై సభ్యులకు అవగాహన కల్పించారు. ఈనెల 25వ తేదీ నుండి 30వ తేదీ వరకు గ్రామ సంఘాల స్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై అధికారులు దిశానిర్దేశం చేశారు. 25వ తేదీన గ్రామ సంఘాల సర్వసభ్య సమావేశాలు నిర్వహించి, ప్రతిరోజు ఒక్కో కార్యక్రమాన్ని అమలు చేస్తూ రుణాల మంజూరు, ఎంటర్‌ప్రైజ్ అభివృద్ధి, గ్రౌండింగ్ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. మోడల్ మండల సమాఖ్య, మోడల్ గ్రామ సమాఖ్యల విజన్ బిల్డింగ్ కార్యక్రమంపై



ఏపీఎం ప్రసాద్ వివరించారు. గ్రామ స్థాయిలో సంఘాలను బలోపేతం చేసి మహిళా సంఘాల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు బాలం బాయి, ఏపీఎం ప్రసాద్, సీసీలు అంజగౌడ్, ప్రతాప్, రాజు, భూమయ్య, నరేందర్ రెడ్డి, సీఆర్పీలు ప్రవంతి, వనిత, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

Publisher,Printer,Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad- 39 Medchal Malkajgiri District, Telangana State., RNINo. 52925/94, EDITOR :GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax :040-27201814, Cell: 9440391525, E-mail :prajadarbar94@gmail.com